# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

01.11.2025 శనివారం Saturday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 130 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789


## నిర్లక్ష్యం వీడండి

### అధికారుల్లో సమన్వయ లోపం

**వరంగల్ వరదల్లో స్పష్టంగా కనిపించింది**

**ఇలాగే వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు**

**మొంథా తుఫాన్‌తో 12జిల్లాల్లో ప్రభావం**



**హనుమకొండ :** 'మొంథా' తుపాను ప్రభావంతో తెలంగాణలోని 12 జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలని, ప్రజాప్రతినిధుల వద్దకు వచ్చిన నివేదికలను కలెక్టర్లకు పంపాలన్నారు. అన్ని నివేదికలు సమీకరించి నిర్ణీత విధానంలో కేంద్రానికి నివేదించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో వరదలపై సీఎం రేవంత్‌రెడ్డి హనుమకొండ కలెక్టరేట్‌లో

మిగతా 2 లో


### ఓట్లడగానికి వస్తే కర్రుకాల్చి వాత పెట్టండి

- పదేళ్లుగా బిఆర్ఎస్, బిజెపి ఏం చేశాయో నిలదీయండి
- ఎందుకు అభివృద్ధి చేయలేదో గట్టిగా అడగండి
- జూబ్లీహిల్స్ ప్రచారంలో సిఎం రేవంత్‌రెడ్డి

.. వివరాలు 2లో



## చరిత్ర సృష్టిద్దాం రండి



### పటేల్ భారత్ చరిత్ర సృష్టించారు

### జయంతి వేడుకల్లో ప్రధాని మోడీ

చరిత్ర రాయడంలో సమయం వృథా చేయకూడదని, దానిని సృష్టించాలని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విశ్వసించారని, అందుకే ఆయన దేశాన్ని ఏకం చేశారని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. దానికి తగ్గట్టే భారతదేశాన్ని ఏకంచేసి ఆయన చరిత్ర సృష్టించారని మోడీ కొనియాడారు. గుజరాత్‌లో ఐక్యతా విగ్రహం వద్ద పటేల్ 150వ జయంతి వేడుకల్లో ప్రధాని మోడీ పాల్గొని ప్రసంగించారు.

4

### రక్షణ, అంతరిక్ష,రంగాల్లో మహిళల దూకుడు

**అంతర్జాతీయ ఆర్య మహా సమ్మేళన్‌లో ప్రధాని మోడీ**

2

## మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం

**రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్**

**సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు తదితరుల హాజరు**



3

### ఏ శాఖ ఇచ్చినా సంతోషమే

- మంత్రి పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు
- తనపై ఆరోపణలు ఏవీ రుజువు కాలేదు
- కిషన్ రెడ్డికి నా గురించి సరిగా తెలియదు
- మీడియాతో మంత్రి అజారుద్దీన్



### సలహాదారులుగా సుదర్శన్‌రెడ్డి

**సివిల్ సప్లై కార్పొరేషన్ ఛైర్మన్‌గాప్రేమ్‌సాగర్‌రావు**

ఇద్దరికీ క్యాబినెట్ హోదాతో నియామకాలు కేబినెట్ మీటింగ్‌కు హాజరయ్యేలా సుదర్శన్‌కు వెసలుబాటు

.. వివరాలు 2లో

## ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

**రూ.1.031 కోట్ల పెండింగ్ బిల్లుల విడుదల**

**నిధుల విడుదల చేస్తూ డిప్యూటీ సీఎం భట్టి ఆదేశం**



**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగులకు తీపి కబురు అందించింది. ఉద్యోగుల బకాయిలతోపాటు పంచాయతీ రాజ్, ఆర్‌అండ్‌బీ శాఖకు సంబంధించిన అక్టోబర్ నెల పెండింగ్ బిల్లులు

మిగతా 2 లో



## రెండేళ్లలోనే రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్


- నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి రాక
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

3

### జూబ్లీహిల్స్‌లో స్పీడ్ పెంచిన బీఆర్ఎస్

**రోడ్‌షోలో పాల్గొన్న కేటీఆర్**

## అమెరికా- భారత్ మధ్య కీలక రక్షణ ఒప్పందం



- ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం
- పదేళ్ల పాటు ఉండే ఒప్పందంపై సంతకం చేసిన ఇరుదేశాలు
- రాజ్‌నాథ్‌తో భేటీ కావడం సంతోషంగా ఉందన్న అమెరికా రక్షణ మంత్రి

.. వివరాలు 4లో



### తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్

ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు పరీక్షలు

.. వివరాలు 2లో

## తెలంగాణలో సోలార్ విద్యుత్‌కు నైవేలీ పెట్టుబడులు

**10వేల కోట్లతో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అంగీకారం**



3

- భూములు కేటాయించి సహకరించాలని ప్రభుత్వానికి సూచన
- డిస్కమ్‌లను నష్టాల ఊబిలోకి నెడుతున్న తెలంగాణ ప్రభుత్వం
- కెసిఆర్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తోందని కిషన్‌రెడ్డి విమర్శలు

## డీప్‌ఫేక్‌తో జాగ్రత్తగా ఉండాల్సిందే

**టెక్నాలజీ ఎంత అవసరమో.. అంత డేంజర్**

**యూనిటీఫర్ రన్‌లో పాల్గొన్న నటుడు చిరంజీవి**

డీప్‌ఫేక్‌పై మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. డీప్‌ఫేక్ అనేది పెద్ద గొడ్డలి పెట్టు లాంటిదన్నారు. ఇప్పటికే ఈ అంశాన్ని పోలీసుల దృష్టికి తీసుకువెళ్లానని.. డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ సీపీ సజ్జనార్‌లు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారని తెలిపారు.



## చంద్రబాబును చూసి నేర్చుకో

- తుఫాన్ సమయంలో ఇలాగేన వ్యవహరించేది
- గతంలో ఇస్తామన్న సాయం ఎందుకు ఇవ్వలేదు
- మైనార్టీ ఓట్లకోసమే అజార్‌కు పదవి
- అజారుద్దీన్‌పై ఫిక్సింగ్ ఆరోపణలు నిజం కాదా
- బిజెఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి విమర్శలు

2



# నిర్లక్ష్యం వీడండి

మొదటి పేజీ తరువాయి

సమీక్ష నిర్వహించారు. తుపాను నష్టాలపై కేంద్ర నిధులు రాబట్టుకోవాల్సి ఉందని, ఈ విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని అధికారులకు సూచించారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. ధనిక రాష్ట్రమని కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వదులుకునే ప్రసక్తే లేదన్నారు. ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలకు అందించాల్సిన ఆర్థిక సాయంపై గతంలో ఇచ్చిన జీవో ప్రకారం.. తాజా వరదల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇళ్లు మునిగిన వారికి రూ.15వేల చొప్పున నష్టపరిహారం చెల్లించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. గుడిసెలు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎకరా పంట నష్టానికి రూ.10వేలు చొప్పున, ఆవులు, గేదెలు మృత్యువాత పడితే రూ.50వేలు, మేకలు, గొర్రెలకు రూ.5వేలు చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వరంగల్ వరద ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించిన సీఎం రేవంత్ సమ్మయ్య నగర్, పోతన నగర్, రంగంపేటలో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ.. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా అందించనున్నట్లు ప్రకటించారు. వరద బాధితులకు తక్షణ సాయం కింద రూ. 15 వేలు అందించనున్నట్లు ప్రకటించారు. పంట నష్టం అంచనా వేయాలని.. పంట నష్టం అంచనాలో ప్రజా ప్రతినిధులను తీసుకెళ్లాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణకు కేంద్రం మొండిచేయి చూపితే ఊరుకోమని అన్నారు. పేరుకుపోయిన చెత్తనంతా క్లియర్ చేయాలని.. ఓరుగల్లును త్వరగా పునరుద్దరించాలని సీఎం రేవంత్ అన్నారు. నాలాలపై అక్రమ నిర్మాణాలు గుర్తించి వెంటనే తొలగించాలని ఆదేశించారు. అన్ని శాఖలతో సమన్వయంగా ముందుకెళ్లాలని.. కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలని అన్నారు. బాగా దెబ్బతిన్న ఇందిరమ్మ ఇండ్లకు స్పెషల్ కోటా కింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. వరంగల్ నగరంలో చెరువులు నాళాల కబ్జాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కబ్జాదారులు ఎంతటి వారైనా వదలొద్దని హెచ్చరించారు. ఫ్లడ్ వాటర్ మేనేజ్‌మెంట్‌పై ఇరిగేషన్ శాఖ సంసిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు ఇరిగేషన్ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం లేక సమస్యలు పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. చెరువుల ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లోపై లెక్కలు పక్కాగా ఉండాలని ఆదేశించారు.

నాళాల కబ్జాపై ఉక్కు పాదం మోపాలని వార్నింగ్ ఇచ్చారు. ఒక్కరితో వందల మంది ఆగం కావద్దని సూచించారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక ప్రణాళిక ఉండాలని ఆజ్ఞాపించారు. ఇసుక మేటలు వేసిన పొలాల్లో ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద పనులు చేయాలని సూచించారు. ఇండ్లు కోల్పోయిన వాళ్ల లిస్ట్ సిద్ధం చేసి ఇండ్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్, ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయ లోపంతోనే ముంపు తీవ్రత పెరిగిందని చెప్పుకొచ్చారు. మరోసారి ఇలాంటి ఘటన జరగకుండా చూసుకోవాలని, వరద ప్రభావంపై పూర్తి నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు విజిట్ చేయాలని హుకుం జారీ చేశారు. మొంథా తుఫానుపై ఆస్తి, పంట నష్టం అంచనాలు చేసే సమయంలో ప్రజాప్రతినిధులను తీసుకెళ్లాలని సూచించారు. ఇన్‌చార్జ్ మంత్రులు, కలెక్టర్లతో నివేదికలు తయారుచేయాలని ఆదేశించారు. ప్రాణ నష్టం, పశు సంపద నష్టంపై నివేదికలు తెప్పించాలని ఆజ్ఞాపించారు. తుఫానుకి దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలని ఆదేశించారు. క్లౌడ్ బరస్ట్‌లు భవిష్యత్‌లోనూ వస్తాయని తెలిపారు. వర్ష ప్రభావిత సమస్యలను అధిగమించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని దిశానిర్దేశర చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు కేంద్ర నిధులు కూడా తెచ్చుకుందామని తెలిపారు. గతంలో కేంద్ర నిధులు వాడుకోలేదని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతి రూపాయి వచ్చేలా రాష్ట్ర అధికారులు నివేదికలు తయారు చేయాలని సూచించారు. అన్ని



శాఖల అధికారులు, కలెక్టర్ల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు వెంటనే చేపట్టాలని ఆజ్ఞాపించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం ఇస్తున్నామని ప్రకటించారు. పొలాల్లో ఇసుక మేటలు తొలగించేందుకు ఎకరాకు రూ.లక్ష అయినా ఇస్తామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ భవనాలు, రోడ్లు, ఇండ్లు, పంటలు, పశువుల నష్టంపై పూర్తి నివేదిక కావాలని ఆదేశించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేయాలని ఆజ్ఞాపించారు. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించి కలెక్టర్లకు రిపోర్ట్ ఇవ్వాలని సూచించారు. ప్రతి ఎకరానికి రూ.10 వేల చొప్పున పరిహారం అందజేస్తామని పేర్కొన్నారు. దెబ్బతిన్న ప్రతి ఇంటికీ రూ.15 వేల చొప్పున ఆర్థికసాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇండ్లు మునిగిన వారికి ప్రతీ ఇంటికి రూ.15 వేలు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇండ్లు కోల్పోయి నిరాశ్రయులైన వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సిఎం వెంట మంత్రి పొంగులేటి, మేయర్ గుండుసుధారాణి తదితరులు ఉన్నారు.

# సలహాదారులుగా సుదర్శన్‌రెడ్డి

## సివిల్ సప్లై కార్పొరేషన్ ఛైర్మన్‌గా ప్రేమ్‌సాగర్‌రావు





**నేటి సాక్షి, హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది. సీనియర్ నేత, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆయనకు ఆరు గ్యారంటీల అమలు బాధ్యతలు అప్పగించింది. కేబినెట్ విస్తరణలో చోటు దక్కకపోవడంతో నిరాశ చెందిన సుదర్శన్ రెడ్డికి ఇప్పుడు కీలకమైన బాధ్యత లభించడం, పార్టీ అంతర్గత రాజకీయాల్లో సమతుల్యత సాధించే ప్రయత్నంగా విశ్లేషకులు భావిస్తున్నారు. మంత్రి పదవి ఆశించిన మరో సీనియర్ నేత, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును సివిల్ సప్లై కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమిస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. మొత్తానికి, బుజ్జగింపు చర్యలు సఫలీ కృతమైనట్లు కాంగ్రెస్ భావిస్తోంది. నిజామాబాద్ జిల్లా బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అభి వృద్ధి కార్యక్రమాల అమలు సలహాదారుడిగా నియమిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. సుదర్శన్ రెడ్డి కేబినెట్ సమావేశాలకు కూడా ప్రత్యేక ఆహ్వానితులుగా ఉంటారు. మంత్రుల నివాస ప్రాంగణంలో ఆయన క్వార్టర్ కేటాయించాలని కూడా ఆదేశాలు జారీ అయ్యాయి. అదే విధంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కొరాల ప్రేమ్ సాగర్ రావుకు పౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్ పదవిని ప్రభుత్వం అప్పగించింది. ఆయనకు కూడా కేబినెట్ హోదా కల్పిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది.

# తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

**ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ఇంటర్ ప్రాక్టికల్స్**

**ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు పరీక్షలు**



**నేటి సాక్షి, హైదరాబాద్:** తెలంగాణలో 2026 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ పరీక్షల తేదీలను ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఈ పరీక్షలు జరగనున్నట్లు తెలిపింది. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమై ఫిబ్రవరి 21వ తేదీ నాటికి పూర్తవుతాయని పేర్కొంది. ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఇప్పటివరకు కేవలం సెకండ్ ఇయర్ విద్యార్థులకు మాత్రమే ప్రాక్టికల్ పరీక్షలు జరిగేవి. ఈసారి వీరితో పాటు ఫస్ట్ ఇయర్ విద్యార్థులకూ ల్యాబ్ ప్రాక్టికల్స్ నిర్వహించాలని బోర్డు నిర్ణయించింది. ఈ నిర్ణయంతో జనవరి 21వ తేదీన ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్ష, జనవరి 23వ తేదీన ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్, జనవరి 24వ తేదీన ఎన్విరాన్ మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష నిర్వహించనున్నారు.

# చంద్రబాబును చూసి నేర్చుకో

## బిజెఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శలు



**నేటి సాక్షి, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రమంతా మొంథా తుఫాన్‌లో అల్లకల్లోలం అవుతోందని.. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ఏం చర్యలు చేపట్టారని బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. మొంథా తుఫాన్ చర్యలపై ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడిని చూసి రేవంత్‌రెడ్డి నేర్చుకోవాలని ఎద్దేవా చేశారు. తెలంగాణలో ఏప్రిల్, మేలో కూడా అకాల వర్షాలు కురిశాయని.. ఆ సమయంలో పంట నష్టం జరిగితే సీఎం రేవంత్‌రెడ్డి రూ. 10 వేలు పరిహారం ఇస్తామని చెప్పారని.. ఇంకా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. కేవలం పేపర్ స్టేట్‌మెంట్ మాత్రమే ఇస్తున్నారని.. ఆచరణలోకి ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో మహేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తుఫాను, వర్షం తదితర విపత్కర పరిస్థితులపై అధికారులతో లెక్కలు తెప్పించుకోవడం.. తర్వాత గాలికి వదిలేయడం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని విమర్శించారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక.. ఎన్ని ఎకరాలకు పరిహారం ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలని, రైతులని ఆదుకోవాలనే ఆలోచన రేవంత్‌రెడ్డికి లేదన్ని ÷ర్ అయ్యారు. తడిసిన ధాన్యంతో కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంత దుర్మార్గమైన పాలన జరుగుతుందో ఇంత కంటే నిదర్శనం ఏం కావాలని ప్రశ్నించారు. మొసలి కన్నీళ్లు కార్చి.. గాలి మోటార్లలో సీఎం రేవంత్‌రెడ్డి తిరుగుతున్నారని ఆక్షేపించారు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మైనార్టీ ఓట్ల కోసం సీఎం రేవంత్‌రెడ్డి ఆడుతున్న ఆటని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెప్పుకొచ్చారు. అజారుద్దీన్ క్రికెటర్‌గా మ్యాచ్ ఫిక్సింగ్‌కి పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయని.. ఆయనతో మంత్రిగా ఎలా ప్రమాణ స్వీకారం చేయించారని ప్రశ్నల వర్షం కురిపించారు. గో సంరక్షకులను తుపాకీతో కాలిస్తే ఇంకా చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. సీఎం వెనుక మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఉన్నారని ఆరోపించారు. అసదుద్దీన్ డి ఫాక్టో సీఎంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్, మజ్లిస్ ఆడుతున్న నాటకాలని ప్రజలు గమనిస్తున్నారని చెప్పుకొచ్చారు. మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు రాజ్యాంగాన్ని ఇద్దరే చదివినట్లున్నారని విమర్శించారు. ఒక వర్గం మెప్పు కోసం కాంగ్రెస్ చేసే ప్రయత్నం చట్ట వ్యతిరేకమని ఆక్షేపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నవీన్ యాదవ్‌కి మజ్లిస్ మద్దతు ఇచ్చిందని గుర్తుచేశారు. ఈ ఎన్నికలో ఎంఐఎం అభ్యర్థిని ఎందుకు నిలబెట్టలేదని నిలదీశారు. అజారుద్దీన్‌కి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే కాకముందే మంత్రి పదవిని అసదుద్దీన్ ఇప్పించుకున్నారని విమర్శించారు. హిందువులను విస్మరించిన సీఎం రేవంత్‌రెడ్డి మైనార్టీ నేతలకి పట్టం కడుతున్నారన్ని ÷ర్ అయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో హిందువులే కాంగ్రెస్‌కి దిమ్మ తిరిగే తీర్పు ఇవ్వబోతున్నారని ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి హెచ్చరించారు.

# ఓట్లడగడానికి వస్తే కర్రుకాల్చి వాతపెట్టండి

**పదేళ్లుగా బీఆర్ఎస్, బీజేపీ ఏం చేశాయో నిలదీయండి**

**ఎందుకు అభివృద్ధి చేయలేదో గట్టిగా అడగండి**

**నవీన్ యాదవ్ గెలిస్తే..అజారుద్దీన్ కూడా మీ వెంట ఉంటాడు**

**జూబ్లీహిల్స్ ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి**



**నేటి సాక్షి, హైదరాబాద్:** జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం ఊపందుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తరఫున సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెహమత్ నగర్‌లోని పీజేఆర్ విగ్రహం వద్ద నుంచి సీఎం రోడ్‌షోలో పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. రాజకీయల్లో ఒడిదొడుకులు, ఎత్తుపల్లాలు ఉంటాయి. అవకాశం అందరికీ అన్నిసార్లు రాకపోవచ్చు. అవకాశం వస్తే మన కోసం కష్టపడే వ్యక్తిని నెగ్గించుకోవాలి. అలా చేయకపోతే చారిత్రక తప్పిదమే అవుతుందన్నారు. కాబట్టి సెంటిమెంట్‌కు తావులేదని, జూబ్లీహిల్స్ అభివృద్ధిని కాంక్షించే వ్యక్తిని గెలిపించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక్కడ నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే ఇద్దరు మంత్రులుగా నవీన్‌కు తోడుగా అజారుద్దీన్ కూడా మీ వెంట నడుస్తారని అన్నారు. మీకు ఏ సమస్య ఉన్నా చెప్పడానికి, పరిష్కరించడానికి వీరు పనిచేస్తారని అన్నారు. జూబ్లీహిల్ అభివృద్ధిని గత పదేళ్లుగా ఎందుకు పట్టించుకోలేదో బిఆర్ఎస్ చెప్పాలన్నారు. ప్రపంచమంతా జూబ్లీహిల్స గురించి తెలుసు..కానీ ఇక్కడ సమస్యలపై గతంలో మంత్రిగా ఉన్న కెటిఆర్ ఎందుకు పట్టించుకోలేదో అడగాలన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు బిజెపి నుంచి ఉననా బుడ్డ పైస కూడా తీసుకుని రాలేదన్నారు. వారు ఓట్లకోసం వస్తే సరాతం కాల్చి వాతలు పెట్టాలన్నారు. సెంటిమెంట్ పేరుతో ఆశీర్వదించాలని భారత రాష్ట్రసమితి ముందుకొచ్చింది. పీజేఆర్ అకాల మరణం చెందితే ఆనాడు ఎన్నిక ఏకగ్రీవం చేశారు. ఆనాడు పీజేఆర్ గౌరవార్థం రాజకీయ వైరుధ్యాన్ని చంద్రబాబు పక్కనపెట్టారు. ఆనాడు ఎన్నిక ఏకగ్రీవం చేయడానికి చంద్రబాబు సహకరించారు. కానీ, పీజేఆర్ కుటుంబంపై పోటీకి భారత రాష్ట్రసమితి అభ్యర్థిని నిలబెట్టింది. దుష్ట సంప్రదాయాన్ని తీసుకొచ్చింది భారత రాష్ట్రసమితి నేతలు కాదా..? అని రేవంత్ మండిపడ్డారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సచ్చిపోయి బీజేపీని గెలిపించిందని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలు బీజేపీకి ఓటేసి తెలంగాణలో 8 మంది ఎంపీలను గెలిపించారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒక్కటేనని.. ఆ రెండు పార్టీలది ఫెవికాల్ బంధమన్నారు. బీఆర్ఎస్‌తో కలిసి జూబ్లీహిల్స్ అభివృద్ధికి బీజేపీ అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్నది కేంద్ర మంత్రి కిషన్ రెడ్డేనని ఆరోపించారు. తెలంగాణ నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న బండి సంజయ్, కిషన్ రెడ్డి తెలంగాణకు ఒక్క పైసా అయినా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. తెలంగాణ, జూబ్లీహిల్స్‌కు ఏం చేశారని బీజేపీ నేతలు ఇక్కడికి వచ్చి ఓట్లు అడుగుతారని నిలదీశారు. వెంగళరావు నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా సీఎం రేవంత్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామనే నమ్మకం ఉందన్నారు. రాజకీయాల్లో ఒడిదొడుకులు, ఎత్తుపల్లాలు ఉంటాయని.. అవకాశం అందరికీ అన్నిసార్లు రాకపోవచ్చన్నారు. అవకాశం వస్తే మన కోసం కష్టపడే వ్యక్తిని నెగ్గించుకోవాలని.. మనకోసం కష్టపడే వ్యక్తిని నెగ్గించుకోకపోతే చారిత్రక తప్పిదమే అవుతుందని అన్నారు. పీజేఆర్ కుటుంబపైనే అభ్యర్థిని నిలబెట్టిన బీఆర్ఎస్ కు ఇప్పుడు సానుభూతి ఓట్లు అడిగే హక్కు ఉందా..? అని రేవంత్ ప్రశ్నించారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కూడా బీఆర్ఎస్ సానుభూతి ముసుగులో గెలవాలని చూసిందని.. కానీ శ్రీగణేష్ తోనే కంటోన్మెంట్ అభివృద్ధి సాధ్యమని ప్రజలు అతడికి పట్టం కట్టారని అన్నారు. నాకు కుడి భుజంగా నవీన్ గెలుపును ఇవ్వండి.. అభివృద్ధి నేను చూపిస్తానన్నారు. రాబోయే 40 ఏళ్లు మీకు నవీన్ అండగా ఉంటాడని.. అతడిని భారీ మెజారిటీతో గెలిపియ్యండని విజ్ఞప్తి చేశారు. ఓట్ల కోసం బీఆర్ఎస్ నేతలు వస్తే కర్రుకాల్చి వాత పెట్టండని అన్నారు. సిఎం వెంట మంత్రి అజారుద్దీన్, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ఉన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

మొదటి పేజీ తరువాయి



సుమారు రూ.1,031 కోట్లను విడుదల చేసింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ అధికారులు ఏకకాలంలో నిధులను విడుదల చేశారు. హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో శుక్రవారం ఆర్థిక శాఖ అధికారులతో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందుకు సంబంధించి పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. గత ప్రభుత్వ కాలం నుంచి పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల బకాయిలను కాంగ్రెస్ సర్కార్ దశలవారీగా క్లియర్ చేస్తూ వస్తోంది. అందులో భాగంగా అక్టోబర్ నెలకు సంబంధించి ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలు రూ.712 కోట్లను విడుదల చేశారు. రూ.10లక్షల లోపు పెండింగ్ బిల్లులను సైతం క్లియర్ చేయాలన్న సర్కార్ నిర్ణయంలో భాగంగా పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ శాఖకు సంబంధించి 46,956 బిల్లుల తాలూకు రూ.320 కోట్లను డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు అధికారులు రిలీజ్ చేశారు. రోడ్లు, భవనాల శాఖకు చెందిన రూ.10లక్షల లోపు విలువగల 3,610 బిల్లుల మొత్తం సుమారు రూ.95కోట్లను ఆర్థిక శాఖ అధికారులు విడుదల చేశారు. అదేవిధంగా పంచాయతీరాజ్, గ్రామీణ స్థానిక సంస్థలకు సంబంధించిన 43,364 బిల్లుల మొత్తం రూ.225 కోట్లనూ అధికారులు రిలీజ్ చేశారు.

# తెలంగాణలో పలువురు ఐఎఎస్‌ల బదిలీ

**నేటి సాక్షి, హైదరాబాద్ :** తెలంగాణలో పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఎనిమిది మంది ఐఏఎస్ అధికారుల్ని బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. అభివృద్ధి సంక్షేమ పనుల అమలు విభాగం ప్రత్యేక కార్యదర్శిగా సైదులుకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది. ఫ్లాగ్‌షిప్ అభివృద్ధి, సంక్షేమ పనుల అమలు విభాగం ప్రత్యేక సీఎస్‌గా సవ్యసాచి ఘోష్ నియమితులయ్యారు. అలాగే, సంక్షేమశాఖ ప్రత్యేక సీఎస్‌గానూ ఆయన కొనసాగనున్నారు. గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి, కమిషనర్‌గా అనితా రామచంద్రన్‌కు అదనపు బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. రవాణాశాఖ కమిషనర్‌గా కె.ఇలంబర్తిని నియమించిన ప్రభుత్వం.. పశుసంవర్ధక శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలను ఆయనకు అప్పగించింది. మెట్రోపాలిటన్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్యదర్శి బాధ్యతలు సీఎస్ వద్దే ఉంచింది. జీఏడీ కార్యదర్శిగా ఇ.శ్రీధర్‌కు అదనపు బాధ్యతలు ఇచ్చింది. టీజీ ఆయిల్‌ఫెడ్ ఎండీగా యాస్మిన్ బాషాకు అదనపు బాధ్యతలు అప్పగించిన సర్కార్.. ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్‌గా జి.జితేందర్‌రెడ్డిని నియమించింది. అలాగే, ఎస్సీ సహకార సంస్థ ఎండీగా ఆయనకు అదనపు బాధ్యతలను అప్పగించింది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం 1 నవంబర్ 2025 కరీంనగర్


# తెలంగాణలో సోలార్ విద్యుత్‌కు నైవేలీ పెట్టుబడులు

**10వేల కోట్లతో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి అంగీకారం**

**భూములు కేటాయించి సహకరించాలని ప్రభుత్వానికి సూచన**

**డిస్కమ్‌లను నష్టాల ఊబిలోకి నెడుతున్న తెలంగాణ ప్రభుత్వం**

**కెసిఆర్ బాటలోనే కాంగ్రెస్ నడుస్తోందని కిషన్ రెడ్డి విమర్శలు**



**నేటి సాక్షి, హైదరాబాద్ :** నైవేలీ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ తెలంగాణలో రూ.10,000 కోట్ల పెట్టుబడులతో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూములు కేటాయించి, ఈ పెట్టుబడులకు సహకరించాలని కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్యుత్ డిమాండ్ సంవత్సరానికి సగటున 9.8 శాతం పెరుగుతోంది. 2030 నాటికి రాష్ట్రానికి 33,773 మెగావాట్ల విద్యుత్ అవసరం ఉంటుందని చెప్పారు. అయితే, రాష్ట్రంలోని డిస్కంలు (విద్యుత్ పంపిణీ సంస్థలు), పవర్ ప్రొడక్షన్ యూనిట్లు తీవ్ర నష్టాల్లో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం విద్యుత్ సంస్థలను అప్పుల ఊబిలోకి నెట్టిందని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో కొనసాగుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిస్కంలకు రూ.30,000 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కంపెనీకి రూ.42,000 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని, ఈ బకాయిలు చెల్లించకపోవడం వల్లే కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సింగరేణి కార్మికులకు న్యాయం చేయాలంటే ప్రభుత్వం వెంటనే చెల్లింపులు ప్రారంభించాలని కోరారు. రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఆమన మాట్లాడుతూ.. దేశంలో ప్రస్తుతం రికార్డు స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి జరుగుతోందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా 500 గిగావాట్ల ఉత్పత్తిలో 74 శాతం థర్మల్ పవర్ స్టేషన్ల ద్వారా ఉత్పత్తి అవుతోందని చెప్పారు. ప్రస్తుతం విద్యుత్ కేంద్రాల వద్ద 22 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు ఉన్నాయని వివరించారు. కేంద్ర ప్రభుత్వం పీఎం

కుసుమ్ పథకం ద్వారా రైతులు తమ పొలాల్లోనే సోలార్ పంప్ సెట్లతో విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చని తెలిపారు. అలాగే, గృహ అవసరాల కోసం లక్షలాది కుటుంబాలు పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని, ఉత్పత్తి అయిన విద్యుత్‌ను గ్రిడ్ కు అనుసంధానం చేసుకుని, విక్రయించుకునే వీలు కలుగుతుందన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో కనీస మద్దతు ధరను భారీగా పెంచామని, యూరియా వంటి ఎరువుల ధరలు పెరిగినా కూడా సబ్సిడీ ధరకే రైతులకు అందిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి 450 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లకు అనుమతి ఇచ్చామని, అలాగే 40 వేల సోలార్ రూఫ్‌టాప్ యూనిట్లు కేటాయిస్తున్నట్టు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారని.. ఇందులో 20,000 యూనిట్లు మొదటి విడతలో ఇన్‌స్టాల్ చేస్తామని వివరించారు. రామగుండం ఎన్టీపీసీలో 4,000 మెగావాట్ల థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌ను దశలవారీగా నిర్మిస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో రూ.12,000 కోట్లతో నిర్మించిన ప్రాజెక్టును ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2023లో ప్రారంభించారని, రెండో విడతలో 3800 మెగావాట్ల ప్రాజెక్టు పనులు కొనసాగు తున్నాయని చెప్పారు. ఇందులో ఉత్పత్తి చేసే విద్యుత్‌లో 80 శాతం తెలంగాణకే కేటాయింపులు ఉన్నాయని తెలిపారు. అయితే తెలంగాణ ప్రభుత్వం మొత్తం విద్యుత్ కొనుగోలు చేయకుండా మూడో వంతు మాత్రమే తీసుకుంటోందని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీపీసీ ఉత్పత్తి చేసిన మొత్తం విద్యుత్‌ను కొనుగోలు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. ఎన్టీపీసీ ఆధ్వర్యంలో 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లు పూర్తయ్యాయని, మరో 56 మెగావాట్ల సోలార్ ఎ÷-లాంట్లు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. రామగుండంలో 121 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. రెండేళ్లుగా మైనారిటీలకు అన్యాయం చేసి, ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల దృష్ట్యా ఓట్ల కోసం ఆ వర్గానికి చెందిన వ్యక్తికి మంత్రి పదవి ఇస్తున్నారని అన్నారు. అజారుద్దీన్‌పై, మైనారిటీలపై ప్రేమ ఉంటే రెండు సంవత్సరాల క్రితం ఎందుకు మంత్రి పదవి ఇవ్వలేదు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికార దుర్వినియోగంతో ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు.

## ఏడాదిపాటు పటేల్ జయంతి ఉత్సవాలు

**యూనిటీ రన్‌లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**నేటి సాక్షి, హైదరాబాద్:** ఏడాది పాటుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉత్సవాలు జరుపుతామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. పటేల్ రాజకీయ నేత కాదు రైతాంగ ఉద్యమ నేత అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించిన యూనిటీ రన్‌లో వెంకయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు. సర్దార్ పటేల్ అంటే కాంగ్రెస్ పార్టీకి నొప్పి అని.. పీవీ నరసింహారావు అంటే కాంగ్రెస్‌కు నచ్చదంటూ వ్యాఖ్యలు చేశారు. కేవలం నెహ్రూ కుటుంబమే కాంగ్రెస్‌కు నచ్చుతుందన్నారు. కాంగ్రెస్‌కు దేశమంటే నెహ్రూ, నెహ్రూ అంటే దేశమని.. నెహ్రూ తప్ప కాంగ్రెస్‌కు ఎవ్వరూ అవసరం లేదని విమర్శలు గుప్పించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ద్రోహం చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది అంటూ విరుచుకుపడ్డారు. పటేల్‌ను వెన్నుపోటు పొడిచిన చరిత్ర కాంగ్రెస్ ది అంటూ ఆరోపించారు. పటేల్‌ను తెలంగాణ బిడ్డలు ఎవరూ మర్చిపోరని.. సర్దార్ చేసిన త్యాగమే తెలంగాణ అని చెప్పుకొచ్చారు. పటేల్ చొరవతోనే తెలంగాణలో మూడు రంగుల జెండా ఎగిరిందని కేంద్రమంత్రి తెలిపారు. నిజాం నిరంకుశత్వంపై ఉక్కు పాదం మోపిన ఘనుడు పటేల్ అని పేర్కొన్నారు. నిజాం మెడలు వంచి తెలంగాణ గడ్డ మీద మూడు రంగుల జెండా ఎగరవేశారన్నారు. ఈ ఏడాది అంతా పటేల్ 150 జయంతి ఉత్సవాలను తెలంగాణలో ప్రతి ఇంట్లో ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఆయన స్ఫూర్తిని గుర్తు చేసుకోవాలన్నారు. ప్రతి పౌరుడు పటేల్ చరిత్ర తెలుసుకోవాలని సూచించారు. సర్దార్ స్ఫూర్తితో ప్రధాని మోడీ అడుగులు వేస్తున్నారని.. వికసిత భారత్ లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఉక్కు సంకల్పంతో నిజాం మెడలు వంచిన ఘనుడు పటేల్ అని రాజ్యసభ సభ్యు లక్ష్మణ్ అన్నారు. దేశ ఐక్యత కోసం కృషి చేసిన ఉక్కు నేత పటేల్ అని కొనియాడారు. సర్దార్‌ను గౌరవించడానికి కూడా కొన్ని పార్టీలు ఇష్టపడటం లేదని విమర్శించారు. యువతకు స్ఫూర్తిగా అతిపెద్ద పటేల్ విగ్రహాన్ని నిర్మించిన ఘనత మోడీది అని చెప్పుకొచ్చారు. దేశానికి పటేల్ స్ఫూర్తిగా కావాలని లక్ష్మణ్ ఆకాంక్షించారు. పటేల్ చరిత్రను కనుమరుగు చేశారని బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. దేశ సమగ్రత కోసం పాటు పడిన వ్యక్తి పటేల్ అని అన్నారు. ఇవాళ స్వేచ్ఛా వాయువులు పిలుస్తున్నామంటే పటేల్ త్యాగఫలితమే అని తెలిపారు. నగరంలో అతిపెద్ద పటేల్ విగ్రహాన్ని నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని ఏలేటి మహేశ్వర్ రెడ్డి వెల్లడించారు.

## మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం



**రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్**

**సీఎం రేవంత్‌రెడ్డి,మంత్రులు తదితరుల హాజరు**

**నేటి సాక్షి, హైదరాబాద్:** తెలంగాణ మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పాల్గొన్నారు. హైదరాబాద్ రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అజారుద్దీన్‌తో ప్రమాణం చేశారు. అల్లా సాక్షిగా ఇంగ్లీషులో ఆయన ప్రమాణం చేశారు. అంతరం గవర్న్, సిఎంలు పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలియచేశారు. మధ్యాహ్నం 12.15గంటల ప్రాంతంలో ప్రమాణ స్వీకారం చేయించారు. కేబినెట్ విస్తరణలో భాగంగా ఆయన ఒక్కరే మంత్రిగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. నూతన మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకీ ఏ శాఖను కేటాయిస్తారు అనే అంశంపై క్లారిటీ లేదు. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరిగింది. రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఇటీవల ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది. అయితే, ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు.కాగా.. అజాహరుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక పక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపింది. 1963 ఫిబ్రవరి 8న హైదరాబాద్‌లో అజారుద్దీన్ జన్మించారు. అబిడ్స్‌లోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించారు. నిజాం కాలేజీలో బీకాం చదివారు. మేనమామ జైనులాబుద్దీన్ స్ఫూర్తితో క్రికెట్ వైపు అడుగులు వేశారు. 1984లో అంతర్జాతీయ క్రికెట్‌లో రంగప్రవేశం చేశారు. అజారుద్దీన్ క్రికెటర్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తొలి మూడు టెస్టుల్లోనూ సెంచరీలతో సంచలనం సృష్టించారు. 1989లో భారత క్రికెట్ జట్టు కెప్టెన్‌గా భాధ్యతలు చేపట్టారు. 16 ఏళ్ల క్రికెట్ కెరీర్‌లో 99 టెస్టులు, 334 వన్డేలు ఆడారు. రిటైర్మెంట్ తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. 2009 ఫిబ్రవరి 19న కాంగ్రెస్‌పార్టీలో చేరారు. అదే సంవత్సరం యూపీలోని మొరాదాబాద్ స్థానం నుంచి ఎంపీగా గెలుపొందారు. 2018లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అజారుద్దీన్‌ను నియమించారు.

### ఏ శాఖ ఇచ్చినా సంతోషమే

**మంత్రి పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు**

**తనపై ఆరోపణలు ఏవీ రుఝువు కాలేదు**

**కిషన్ రెడ్డికి నా గురించి సరిగా తెలియదు**

**మీడియాతో మంత్రి అజారుద్దీన్**

**నేటి సాక్షి, హైదరాబాద్ :** మంత్రిగా తనకు అవకాశం దక్కినందుకు చాలా సంతోషంగా ఉందని అజారుద్దీన్ అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ అధిష్ఠానానికి, సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం మీడియాతో అజారుద్దీన్ మాట్లాడారు. భాజపా, భారత రాష్ట్ర సమితి నేతలు తనపై చేస్తున్న విమర్శలపై స్పందించారు. నాపై వచ్చినవన్నీ ఆరోపణలు మాత్రమే. భాజపా, భారత రాష్ట్ర సమితి నేతల విమర్శలు సరైనవి కావు. నా గురించి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి పూర్తిస్థాయి అవగాహన లేదు. నాపై ఉన్న ఒక్క కేసులోనూ నేరం రుజువు కాలేదు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది. మంత్రిగా నాకు అవకాశం కల్పించారు.. నాకు ఏ శాఖ ఇచ్చినా ఇబ్బంది లేదని అజారుద్దీన్ అన్నారు.



## రెండేళ్లలోనే రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్

**నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి రాక**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు**

**నేటి సాక్షి, హైదరాబాద్ :** రెండేళ్లలోనే రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్ లో పలువురు ఎంఐఎం నాయకులకు కండువా కప్పి గులాబీ పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. నోటికొచ్చిన హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తాం.. యువతులకు స్కూటీలు ఇస్తాం.. వృద్ధులకు నాలుగు వేల పెన్షన్ ఇస్తామంటూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్, ఒక్క హామీని కూడా అమలు చేయలేదని దుయ్యబట్టారు. ఇలాంటి సమయంలోనే ప్రజలు తెలివిగా ఆలోచించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఎలా దారి తప్పించిందో గుర్తుచేసుకోవాలని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డబ్బులు ఇచ్చి ప్రలోభ పెట్టేందుకు కూడా కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని.. ఆ డబ్బులు తీసుకొని మిగితా బాకీ డబ్బులు ఎప్పుడిస్తారో నిలదీయా లన్నారు. ఇవి కారుకు, బుల్డోజర్‌కు మధ్య జరుగుతున్న ఎన్నికలని అభివర్ణించారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టిన ఈ బుల్డోజర్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. కొందరు కాంగ్రెస్ నేతలు ప్రజలపై బెదిరింపులకు దిగుతున్నారని.. వారికి ఎవ్వరూ భయపడాల్సిన పనిలేదని ధైర్యం చెప్పారు. ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ హఠాన్మరణంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక వచ్చిన విషయం తెలిసిందే.

## జూబ్లీహిల్స్‌లో స్పీడ్ పెంచిన బీఆర్ఎస్

**రోడ్‌షోలో పాల్గొన్న బీఆర్ఎస్ నేత కేటీఆర్**

**నేటి సాక్షి, హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం ఊపందుకుంది. భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి సునీత తరఫున ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రచారం నిర్వహించారు. షేక్‌పేట డివిజన్‌లో నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొన్నారు. ఓయూ కాలనీ మీదుగా వినోభానగర్ వరకు రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి మాగంటి సునీత మాట్లాడుతూ.. తనకు అవకాశం ఇచ్చిన కేసీఆర్, భారత రాష్ట్ర సమితి పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. జూబ్లీహిల్స్ ఓ కుటుంబం అని గోపీనాథ్ చెప్పేవారని.. మహిళలకు అండగా ఉంటూ సమస్యలు పరిష్కరించేవారని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి సహజత్వం అదే చాయ్ కొట్టు, కిల్లీ కొట్టోళ్లను భయపెట్టే వాళ్లని నాయకులంటారా ప్రజలు ఇప్పుడు ఆలోచిస్తున్నారు అటువంటి నాయకులు నిజంగా అవసరమా అని, ఈ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని ఆయన వ్యాఖ్యానించారు.

## రైతులను ఆదుకోవాలి

**ఎకరాకు 50వేల పరిహారం ఇవ్వాలి.. కల్వల మత్తడిని పరిశీలించిన కవిత**



**నేటి సాక్షి, కరీంనగర్:** తెలంగాణలో భారీ వర్షాలకు పంటనష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ. 10 వేలు కాకుండా.. ఎకరాకు రూ. 50 వేలు పరిహారం ఇవ్వాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో కొట్టుకుపోయిన కల్వల మత్తడిని శుక్రవారం ఆమె పరిశీలించి మాట్లాడారు. కల్వల మత్తడి కొట్టుకుపోయి 3 ఏళ్ళ అవుతోందని.. దీని రిపేర్ కోసం గత ప్రభుత్వమే రూ. 70 కోట్లు విడుదల చేస్తూ జీవో ఇచ్చిందని, కానీ తర్వాత ప్రభుత్వం మారటంతో పనులు జరగటం లేదన్నారు. ఈ మత్తడిని రిపేర్ చేయించాలని హుజూరాబాద్, మానకొండూరు నియోజకవర్గ ఇద్దరు ఎమ్మెల్యేలను కోరుతున్నట్లు తెలిపారు. 6 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చే ఈ ప్రాజెక్ట్‌పై వందలాది రైతు కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలన్నారు. గతంలో ఇచ్చిన రూ. 70 కోట్ల జీవో ను పాస్ చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు సంబంధం లేకుండా రైతుల బాగు కోసం మత్తడి పనులను తొందరగా పూర్తి చేయాలన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదు అనే మాటను నిజం చేయాలంటే రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. గతంలో కట్ట తెగినప్పుడు అప్పటి ప్రజాప్రతినిధులు స్పందించి తొందరగా దీన్ని పూర్తి చేశారని.. అదే స్ఫూర్తితో ఇప్పుడు కూడా మత్తడిని పునరుద్ధరించాలని కోరారు. మొంథా తుపాను కారణంగా తెలంగాణ మొత్తం రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్, ఖమ్మం రైతులకు మాత్రమే ఎకరాకు రూ. 10 వేలు ఇస్తామన్నట్లుగా విన్నామని చెప్పారు. శంకరపట్నంలో కూడా వరి రైతులు నష్టపోయారని.. వారికి కూడా పరిహారం ఇవ్వాలన్నారు. ఎకరాకు రూ. 10 వేలు కాకుండా ఎకరాకు రూ. 50 వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దాదాపు చేతికొచ్చిన పంటను రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇప్పుడు పంట కోసిన కూడా 25 శాతం వచ్చే పరిస్థితి లేదన్నారు. అందుకే ప్రభుత్వం రైతుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ చొరవ చూపి అధికారులను ఫీల్డ్ కు పంపించి పంట నష్టం లెక్కలు తీయాలన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా కేంద్రం తరఫున రైతులకు పంట నష్టం పరిహారం ఇప్పించాలని కోరారు. కల్వల మత్తడి రిపేర్ కోసం ముఖ్యమంత్రితో ఎంపీ మాట్లాడాలన్నారు. అటు ఈ ప్రాజెక్ట్ మీదనే దాదాపు 180 ముదిరాజ్ కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని.. వారికి ఇదే జీవనాధారమని చెప్పారు. వెంటనే మత్తడి బాగు చేయించి వారిని ఆదుకోవాలని


# నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# అమితాబ్‌కు బెదిరింపులు

**భారీగా భద్రత పెంచిన కేంద్రం**



**ముంబై:** బాలీవుడ్ బిగ్ బీ అమితా బచ్చన్ కు కేంద్ర భారీగా భద్రత పెంచనుంది. ఇటీవల పంజాబీ సింగర్, నటుడు దిల్జిత్ దోసాంజ్ ' కౌన్ బనేగా కోరోడ్ పతి' ఎపిసోడ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన బిగ్ బీ కాళ్లకు మొక్కి ఆశీర్వాదం తీసుకున్నా డు. ఇది వివాదానికి దారి తీసింది. ఈ క్రమంలో అమితాబ్ కు బెదిరింపులు వచ్చాయి. బిగ్ బీ కాళ్లకు మొక్కి ఆశీర్వాదం తీసుకోవడాన్ని ఖలిస్తానీ సంస్థ 'సిఖ్స్ ఫర్ జస్టిస్' (ఎస్ఎఫ్‌జే) తీవ్రంగా వ్యతిరేకించింది. ఆ సంస్థ అధిపతి గురుపత్వంత్ సింగ్ పన్నూ, అమితాబ్‌ను గౌరవించడం అనేది 1984 సిక్కు వ్యతిరేక హింసలో చనిపోయిన వారిని అవమానించడమేనని ఆరోపించారు. అంతేకాకుండా, 1984 అల్లర్లను రెచ్చగొట్టడంలో అమితాబ్ కీలకపాత్ర పోషించారని, ఆయన అప్పుడు 'ఖూన్ కా బద్లా ఖూన్' అనే నినాదాన్ని ఇచ్చారని ఎస్ఎఫ్‌జే ఆరోపిస్తోంది. అయితే, బిగ్ బీ గతంలోనే ఈ ఆరోపణలను ఖండించారు. ఈ పరిణామాల నేపథ్యంలో,ఖలిస్తాన్ చీఫ్ పన్నూ, నవంబర్ 1న ఆస్ట్రేలియాలో జరగనున్న దిల్జిత్ దోసాంజ్ మ్యూజిక్ కచేరీని అడ్డుకుంటామని బహిరంగంగా హెచ్చరికలు జారీ చేశాడు. ఈ బెదిరింపులు దిల్జిత్ అభిమానుల్లో, అలాగే చిత్ర పరిశ్రమలో ఆందోళన కలిగించాయి. ఉగ్రవాద సంస్థ నుంచి వచ్చిన ఈ బెదిరింపులను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ఈ వివాదాస్పద ఆరోపణలు, బెదిరింపుల నేపథ్యంలో అమితాబ్ బచ్చన్ భద్రతను కట్టుదిట్టం చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. ప్రస్తుతం అమితాబ్‌కు ఏ స్థాయిలో భద్రత ఉంది, దాన్ని ఏ స్థాయికి పెంచబోతున్నారు అనే వివరాలు తెలియాల్సి ఉంది. దేశంలో సీనియర్ నటుడిగా, అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన వ్యక్తిగా బిగ్ బీ భద్రతను కట్టుదిట్టం చేయనుంది.

# అమెరికా-భారత్ మధ్య కీలక రక్షణ ఒప్పందం

**ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం**

**పదేళ్ల పాటు ఉండే ఒప్పందంపై సంతకం చేసిన ఇరుదేశాలు**

**రాజ్‌నాథ్‌తో భేటీ కావడం సంతోషంగా ఉందన్న అమెరికా రక్షణ మంత్రి**



**న్యూఢిల్లీ:** అమెరికా, భారత దేశాల మధ్య కీలక రక్షణ ఒప్పందం కుదిరింది. మలేషియాలో ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్‌లు సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక, భద్రత సహకారాన్ని పెంపొందించేందుకు ఉద్దేశించిన ఈ ఒప్పందం పదేళ్ల పాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా హెగ్సెత్ సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా స్పందిస్తూ, పదేళ్ల రక్షణ ఒప్పందంపై సంతకం చేయడానికి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశం కావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఇది ఇరు దేశాల రక్షణ భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకువెళుతుందని ఆయన అన్నారు. సమన్వయం, సమాచారంతో పాటు సహకారాన్ని మరింతగా పెంచుకుంటామని, తమ రక్షణ సంబంధాలు మరింత బలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

# భూదాన్ భూముల వ్యవహారం

**ఐఏఎస్, ఐపీఎస్‌లకు హైకోర్టులో ఊరట**

**నేటి సాక్షి, హైదరాబాద్:** భూదాన్ భూముల వ్యవహారంలో ఐఏఎస్, ఐపీఎస్‌లకు హైకోర్టులో ఊరట లభించింది. అక్టోబర్ 17వ తేదీన సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును హైకోర్టు డివిజన్ బెంచ్ శుక్రవారం సస్పెండ్ చేసింది. నాగారం సర్వే నంబర్ 194, 195ల్లోని బ్యూరోక్రాట్స్ భూములను నిషేధిత జాబితాలో ఉంచాలంటూ గతంలో సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చింది. ఈ తీర్పుపై డివిజన్ బెంచ్‌లో బ్యూరోక్రాట్స్ ఆపిల్ చేశారు. ఈ నేపథ్యంలో ఆధారాలను పరిశీలించిన తర్వాత డివిజన్ బెంచ్ తీర్పు వెల్లడించింది. అవి భూదాన్ భూములు కానప్పుడు నిషేధిత జాబితాలో ఎందుకు ఉండాలని హైకోర్టు వ్యాఖ్యానించింది. అయితే ఐఏఎస్, ఐపీఎస్‌లకు సర్వే నంబర్ 194,195 భూమి పట్టా భూములేనని జిల్లా కలెక్టర్ రిపోర్ట్ ఇచ్చారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం నాగారం గ్రామంలోని సర్వే నంబర్లు 181,182, 194, 195లలో గల భూదాన్ భూములను ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ఇతరులు అక్రమంగా పొందారంటూ ఆరోపణలు ఉన్నాయి. ఈ అక్రమాలపై విచారణ జరపాలంటూ బిర్ల మల్లేశ్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో ఈ వ్యవహారం గత కొద్ది కాలంగా హైకోర్టులో విచారణ జరుగుతోంది.

# యువతి మృతదేహం లభ్యం

**నేటి సాక్షి, జనగామ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మొంథా తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురిశాయి. కుండపోత వర్షాలతో రాష్ట్రం తడిసి ముద్దయింది. భారీ వరదలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. కుంటలు, చెరువులు నిండిపోయి ఉధృతంగా ప్రవహించాయి. ఈ క్రమంలోనే జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తిమ్మంపేట శివారులో వరదల్లో గురువారం ప్రేమ జంట గల్లంతయ్యింది. బోళ్లమత్తడి వద్ద ప్రేమికులు బరిగెల శివకుమార్, బక్క శ్రావ్య బైక్‌తో సహా నీటిలో కొట్టుకుపోయారు. ప్రవాహంలో కొట్టుకుపోతున్న శివకుమార్ చెట్టు కొమ్మను పట్టుకుని బయటపడగా.. శ్రావ్య గల్లంతయ్యింది. వరదల్లో గల్లంతైన యువతి మృతదేహం శుక్రవారం లభ్యమయింది. జిల్లాలోని శంకర్ తండా సమీపంలోని కుంటలో శ్రావ్య మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. అక్కడికి చేరుకున్న పోలీసు అధికారులు.. మృతదేహాన్ని స్వగ్రామం దమన్నపేటకు తరలించారు. దీంతో ఆ గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. ప్రియురాలి మృతితో ప్రియుడి రోదించిన తీరు అందరినీ కంటతడి పెట్టించింది. యువతి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు

# చరిత్ర సృష్టిద్దాం రండి

**పటేల్ భారత్ చరిత్ర సృష్టించారు**

**జయంతి వేడుకల్లో ప్రధాని మోడీ**



**గాంధీనగర్ :** చరిత్ర రాయడంలో సమయం వృథా చేయకూడదని, దానిని సృష్టించాలని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విశ్వసించారని, అందుకే ఆయన దేశాన్ని ఏకం చేశారని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. దానికి తగ్గట్టే భారతదేశాన్ని ఏకంచేసి ఆయన చరిత్ర సృష్టించారని మోడీ కొనియాడారు. గుజరాత్‌లో ఐక్యతా విగ్రహం వద్ద పటేల్ 150వ జయంతి వేడుకల్లో ప్రధాని మోడీ పాల్గొని ప్రసంగించారు.స్వాతంత్య్రం తర్వాత 550 సంస్థానాలను ఏకం చేసి అసాధ్యమైన పనిని సుసాధ్యం చేశారు. ఆయనకు ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ దార్శనికత అత్యంత ముఖ్యమైంది. దానిని మేం సమర్థిస్తాం అని అన్నారు. స్వాతంత్య్ర, గణతంత్ర దినోత్సవాల మాదిరిగానే ఏక్తా దివస్‌ను జరుపుకొంటున్నాం. భారతీయులంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉంది. విభజన శక్తులకు దూరంగా ఉండాలి. దేశ సమగ్రతకు నక్సలిజం ముప్పుగా పరిణమించింది. నక్సల్స్ ఏరివేత కోసం ఎన్నో ఆపరేషన్స్ చేశాం. నక్సలిజం మూలాలను సమూలంగా పెకిలిస్తాం. కశ్మీర్ మొత్తాన్ని భారత్‌లో కలపాలని పటేల్ ఆకాంక్షించారు. దానిని నెహ్రూ గౌరవించలేదు. పటేల్, అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించింది. ఆయన దూరదృష్టిని మరిచిపోయిందని అన్నారు. కాంగ్రెస్ చేసిన తప్పు వల్లే కశ్మీర్‌లో కొంత భాగాన్ని పాకిస్థాన్ ఆక్రమించింది. దానివల్ల కశ్మీర్, దేశంలో అశాంతి నెలకొంది. ఉగ్రవాదాన్ని దాయాది దేశం పెంచి పోషించింది. ఇంత జరిగినా ఉగ్రవాదుల ముందు కాంగ్రెస్ తలవంచింది. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ బలాన్ని ప్రపంచం మొత్తం చూసింది. మన దేశం నిజమైన బలం ఏంటో ఆ ఉగ్రవాదులకు తెలిసింది. దేశ ఐక్యతను బలోపేతం చేసే చర్యలను ప్రోత్సహించాం. ఆయన ఆకాంక్షలను మేం గౌరవించాం. అక్రమ వలసదారులపై చర్యలు తీసుకుంటుంటే కొందరికి బాధగా ఉంటుంది. దేశం నుంచి చొరబాటుదారులను తరిమికొట్టాలని ప్రతిజ్ఞ చేద్దాం అని మోదీ పిలుపునిచ్చారు. పటేల్ జయంతి సందర్భంగా ప్రత్యేక నాణెం, స్టాంపు విడుదల చేశామని వెల్లడించారు. పటేల్ జయంతి సందర్భంగా ఏక్తా దివస్‌ను పురస్కరించుకొని ప్రత్యేక పరేడ్ ఏర్పాటుచేశారు. ఇందులో సైనిక దళాల కవాతు ఆకట్టుకుంది.

# రక్షణ, అంతరిక్ష, రంగాల్లో మహిళల దూకుడు

**అంతర్జాతీయ ఆర్య మహాసమ్మేళన్‌లో ప్రధాని**



**న్యూఢిల్లీ :** దేశంలో రక్షణ, అంతరిక్ష, వ్యవసాయ రంగాలతోపాటు అన్ని రంగాల్లోనూ మహిళల భాగస్వామ్యం విస్తరిస్తుండటం గర్వకారణమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీప్రశంసించారు. శుక్రవారం నాడు న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ ఆర్య మహాసమ్మేళన్-2025 ను ఉద్దేశించి ప్రధాని మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్‌లో రాఫెల్ యుద్ధ విమానాన్ని నడిపిన స్క్వాడ్రన్ లీడర్ శివాంగి సింగ్ పేరును ప్రత్యేకించి ప్రస్తావించారు. 'ఇవాళ మన ఆడకూతుళ్లు యుద్ధ విమానాలు నడుపుతున్నారు' అని హర్షం వ్యక్తం చేశారు. మహర్షి దయానంద్ సరస్వతి 200వ జయంతి, 150 ఏళ్లుగా ఆర్యసమాజ్ సేవలకు గుర్తింపుగా జరుగుతున్న జ్ఞాన జ్యోతి ఫెస్టివల్‌లో భాగంగా అంతర్జాతీయ ఆర్య మహాసమ్మేళన్-2025ను నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండ్రోజుల క్రితం భారత తొలి మహిళా రాఫెల్ పైలట్లలో ఒకరైన స్క్వాడ్రన్ లీడర్ శివాంగి సింగ్‌తో కలిసి రాఫెల్ యుద్ధ విమానంలో ప్రయాణించారు. ఇవాళ మన మహిళలు యుద్ధ విమానాలు నడుపుతున్నారు. డ్రోన్ దీదీలుగా మారి అధునాతన వ్యవసాయాన్నీ ప్రోత్సహిస్తున్నారు. ప్రపంచంలోనే అత్యధిక మహిళా స్టెమ్ గ్రాడ్యుయేట్లు భారతదేశంలోనే ఉండటం మనకు గర్వంగా చెప్పుకోవచ్చు. సైన్స్, టెక్నాలజీ రంగాల్లోనూ న్యాయకత్వ పాత్రను మహిళలు పోషిస్తున్నారు' అని ప్రధాని అన్నారు. దేశంలో గత రెండేళ్లుగా నిరంతర మేథో యజ్ఞం జరుగుతోందని ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గతేడాది దయానంద్ సరస్వతి జన్మస్థలమైన గుజరాత్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించామని, దానికి ముందు మహర్షి దయానంద్ సరస్వతి 200వ జయంతి ఉత్సవాలను ఢిల్లీలోను తాను ప్రారంభించానని చెప్పుకొచ్చారు. అదే ఈవెంట్‌లో రెండేళ్ల పాటు ఈ మహా యజ్ఞాన్ని కొనసాగించాలని నిర్ణయించామని చెప్పారు. సమాజానికి ఆర్యసమాజ్, స్వామి దయానంద సరస్వతి చేసిన సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. దేశ వైదిక గుర్తింపు, పునరుత్తేజ స్ఫూర్తిని ఈ వేడుకలు ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు.

# నిరాడంబరంగా నటుడు అల్లు శిరీష్ నిశ్చితార్థం

**నేటి సాక్షి, హైదరాబాద్:** నటుడు అల్లు శిరీష్ త్వరలో వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నారు. నయనికతో కలిసి ఏడడుగులు వేయనున్నారు. ఈ క్రమంలో వీరి నిశ్చితార్థం శుక్రవారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. ఇరు కుటుంబాలతోపాటు కొద్దిమంది బంధువులు, సన్నిహితుల సమక్షంలో శిరీష్- నయనిక ఉంగరాలు మార్చుకున్నారు. చిరంజీవి, నాగబాబు, రామ్‌చరణ్, వరుణ్ తేజ్ తదితరులు తమ కుటుంబ సభ్యులతో విచ్చేసి సందడి చేశారు. ఈ నిశ్చితార్థ వేడుకకు సంబంధించిన ఫొటోలు సామాజికమాధ్యమాల్లో వైరల్ అయ్యాయి.





# కొట్టుకుపోయిన మొత్తం ధాన్యం ఆదుకోవాలంటున్న రైతాంగం

**నేటి సాక్షి, కరీంనగర్ :** సైదాపూర్ లో కురిసిన భారీ వాన రైతులకు కన్నీరు మిగిల్చింది. పట్టణంలోని ఎల్లమ్మ గుడి సమీపంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు వడ్లు పోశారు. అయితే బుధవారం అర్ధరాత్రి వరకు భారీ వర్షం కురిసింది. దీంతో వెంకేపల్లి తుమ్మల చెరువు మత్తడి ఎక్కువ కావడంతో కట్టు కాలువలో ప్రవాహం పెరిగింది. వరద ఉధృతికి కట్టు కాలువ రెండు చోట్ల తెగిపోయింది. ఒక్కసారిగా వరద నీరు రావడంతో సైదాపూర్ కొనుగోలు కేంద్రం వద్ద పోసిన సుమారు 200 ట్రిప్పుల వడ్లు నీట మునిగాయి. ప్రవాహం ఎక్కువ కావడంతో పెద్ద మొత్తంలో వడ్లు కొట్టుకు పోయాయి. పలువురు రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రతి ఏడు కొనుగోలు కేంద్రం వద్దనే వడ్లు పోస్తామని, ఈసారి కట్టు కాలువ తెగడంతో మా కష్టం అంత నీటి పలైందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా కట్టు కాలువ తెగడంతో వెంకేపల్లి, సైదాపూర్, జాగిరిపల్లి గ్రామాలలో వందలాది ఎకరాల్లో వరి పంట నీట మునిగింది. కట్టు కాలువ మమ్ముల్ని నట్టేట ముంచిందని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. పట్టణంలో 202 మిల్లి మీటర్ల వర్షం నమోదుకావడంతో కల్వర్టుల వద్ద వరద నీటికి సైదాపూర్-హుజురాబాద్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.

# డీప్‌ఫేక్‌తో జాగ్రత్తగా ఉండాల్సిందే

**టెక్నాలజీ ఎంత అవసరమో.. అంత డేంజర్**

**యూనిటీఫర్ రన్‌లో పాల్గొన్న నటుడు చిరంజీవి**




**నేటి సాక్షి, హైదరాబాద్ :** డీప్‌ఫేక్‌పై మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. డీప్‌ఫేక్ అనేది పెద్ద గొడ్డలి పెట్టు లాంటిదన్నారు. ఇప్పటికే ఈ అంశాన్ని పోలీసుల దృష్టికి తీసుకువెళ్ళానని.. డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ సీపీ సజ్జనార్‌లు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారని తెలిపారు. ఈ కేసును సీపీ సజ్జనార్ స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. పోలీసు వ్యవస్థ చాలా బలంగా ఉందని.. ప్రజలకు పోలీసులు అండగా ఉన్నారని తెలిపారు. ఎవరూ డీప్‌ఫేక్, సైబర్ నేరాలకు భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. పెరుగుతున్న టెక్నాలజీని ఆహ్వానించాలని... కానీ దాని వల్ల ముప్పు కూడా ఉందన్నారు. ప్రభుత్వాలు కూడా దీనిపై ప్రత్యేక చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. లేదంటే భవిష్యత్‌లో మరిన్ని ఇబ్బందులు ఎదురుకునే అవకాశం ఉంటుందని మెగాస్టార్ చిరంజీవి పేర్కొన్నారు. మెగాస్టార్ చిరంజీవి డీప్‌ఫేక్ అంశాన్ని సీరియస్ తీసుకున్నామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. డీప్‌ఫేక్ కేసులో సైబర్ నేరస్తుల మూలాలపై ఫోకస్ పెట్టినట్లు చెప్పారు. సైబర్ నేరాల పట్ల ఆందోళనకు గురికావద్దని అన్నారు. ప్రజల్లో ఎంతో అవగాహన తీసుకువస్తున్నామని.. అయినప్పటికీ డిజిటల్ అరెస్ట్, ఇన్వెస్ట్మెంట్, ఇతర సైబర్ మోసాలకు గురవుతున్నారని తెలిపారు. పిల్లలు 5 వేలు, 10 వేల కోసం సైబర్ నేరస్తులకు మ్యూల్ అకౌంట్స్ ఇస్తున్నారని.. దీని వల్ల పెద్దలు కూడా కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని సీపీ వెల్లడించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన టాస్క్ ఫోర్స్ శ్రీకాంత్ గౌడ్‌ను సస్పెండ్ చేశామన్నారు. ప్రస్తుతం నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఉప్పలపాటి సతీష్‌పై సీఐడీ, జీఎస్టీ కేసులు ఉన్నాయన్నారు. నిందితుల కోసం ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేశామని.. త్వరలో నిందితులను పట్టుకుంటామని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. ఇదిలావుంటే రాష్ట్ర ఏక్తా దివస్ 2025లో భాగంగా నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజాలో 'ఐక్యత రన్'ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ నటుడు చిరంజీవి హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. టీ హబ్ వద్ద నిర్వహించిన 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమంలో మాదాపూర్ డీసీపీ రితిరాజ్ పాల్గొన్నారు. ఇతర ప్రాంతాల్లోనూ నిర్వహించిన కార్యక్రమాల్లో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం 1 నవంబర్ 2025 | కరీంనగర్


# రన్ ఫర్ యూనిటీ విజయవంతం

- సర్దార్ పటేల్ స్ఫూర్తితో జాతీయ ఐక్యత పెంపు
- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేశ్ బీగితే



**నేటి సాక్షి, సిరిసిల్ల:** దేశ సమైక్యత కోసం పాటుపడిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం అద్భుతంగా విజయవంతమైంది. ఈ పరుగులో విద్యార్థులు, యువత, క్రీడాకారులు, పోలీస్ అధికారులు మరియు సిబ్బంది అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ మహేశ్ బీగితే ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి బతుకమ్మ ఘాట్ వరకు నిర్వహించారు. ఎస్పీతో పాటు విద్యార్థులు, యువత, పోలీస్ సిబ్బందితో ఈ పరుగులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ దేశ ఐక్యత, సమగ్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో ఎప్పటికీ చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆలోచనలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని కొనియాడారు. రన్ ఫర్ యూనిటీ వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యతపై ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందన్నారు. యావత్ భారతావనిలోని ప్రజలంతా ఒకే కుటుంబ సభ్యులుగా భావించి, జాతి ఐక్యతకు పునరంకితమై, మాతృదేశ సేవలో తమ వంతు పాత్ర పోషించడం ద్వారానే స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, బెటాలియన్ కమాండెంట్ సురేశ్, సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్లు రాందాస్, ఎస్. సురేశ్, ఇన్స్పెక్టర్లు కృష్ణ, నాగేశ్వరరావు, ఆర్ఐలు మధుకర్, రమేశ్, యాదగిరి, ఎస్ఐలు కిరణ్ కుమార్, శ్రీకాంత్, శ్రావణ్ యాదవ్, సాయి, శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, బెటాలియన్ సిబ్బంది, విద్యార్థులు, యువత, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం జిల్లాలో జాతీయ ఐక్యత సందేశాన్ని బలంగా తీసుకెళ్లింది.

### వేములవాడలో..

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని శుక్రవారం వేములవాడ రూరల్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల పరిధిలో మర్రిపల్లి గ్రామం కస్తూర్బా విద్యాలయం నుంచి మర్రిపల్లి బస్టాండ్ వరకు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో భాగంగా 2కే రన్ నిర్వహించినట్లు వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట్రాజం మాట్లాడుతూ సర్దార్ వల్లభయ్ పటేల్ జన్మదినం సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవంలో భాగంగా ప్రజలకు పటేల్ చేసిన సేవలు తెలియజేయడంతో పాటు దేశ ఐక్యత, సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆలోచనలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యతపై ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల విద్యాధికారి కిషన్, ఏఎస్ఐ రవీందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు, కానిస్టేబుళ్లు రాజశేఖర్, సతీష్, రమేశ్, ఆరిఫ్, దేవరాజు, వినయ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత, క్రీడాకారులు ప్రజలు పాల్గొన్నారు.



# దేశ సమగ్రతలో సర్దార్ కృషి మరువలేనిది




### బీజేపీ సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపీ

**నేటి సాక్షి, సిరిసిల్ల:** దేశ ఉక్కు మనిషి, స్వతంత్ర భారత తొలి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జన్మదినాన్ని పురస్కరించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఐక్యత ర్యాలీ నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపీ ఆధ్వర్యంలో బతుకమ్మ ఘాట్ నుంచి పాత బస్టాండ్ సర్దార్ వల్లాభాయ్ పటేల్ విగ్రహం వరకు ఈ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా గోపీ మాట్లాడుతూ దేశ సమగ్రత, ఐక్యత విలువలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో సర్దార్ పటేల్ కృషి మరువలేనిదన్నారు. దేశాన్ని ఏకీకృతం చేసిన మహోన్నతమైన వ్యక్తి అని, దేశ నిర్మాణంలో పటేల్ పాత్రను ముఖ్యంగా 500కు పైగా స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో ఆయన చూపిన అద్భుతమైన చాకచక్యాన్ని గుర్తు చేసుకోవడం గర్వకారణమని గుర్తుచేశారు. అప్పటి నిజాం పాలనలో ఉన్న హైదరాబాద్ సంస్థానాన్ని భారత్‌లో అంతర్భాగం చేయడానికి ఆయన చేపట్టిన చారిత్రక చర్య ఆపరేషన్ పోలో నేటి తరాలు తెలుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఐక్యత ర్యాలీ ద్వారా పటేల్ సేవలకు నివాళులర్పించిన ఆయన చేసిన సేవలను స్మరించుకోవడం గర్వంగా ఉందన్నారు. ఐరన్ మ్యాన్‌గా పటేల్ తీసుకున్న చొరవ నేటి భారతదేశానికి ప్రతిరూపమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.





# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఆది శ్రీనివాస్

**నేటి సాక్షి, హైదరాబాద్/వేములవాడ:** హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా ఎర్రగడ్డ డివిజన్‌లోని నూర్ మసీద్ వద్ద రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ వ్యవహారాల సలహాదారు షబ్బీర్ ఆలీ, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డితో కలిసి శుక్రవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# అవమానభారంతో వివాహిత ఆత్మహత్య

### ఎస్ఐ వేధింపులే కారణమని కుటుంబీకుల ఆరోపణలు



**నేటి సాక్షి, సూర్యాపేట:** అవమానం భరిం చలేక ఉరేసుకొని వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెంపటి గ్రామంలో శుక్రవారం ఈ ఘటన జరిగింది. తుంగతుర్తి మండలం వెంపటి గ్రామానికి చెందిన సోమనర్సమ్మ (50) బావ మల్లయ్య తన ఇంట్లో బంగారం పోయిందని సోమనర్సమ్మపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పెద్దమనుషులు, మల్లయ్య పోలీసులపై ఒత్తిడి తేవడంతో గురువారం రాత్రి 8 గంటల వరకు ఆమెను పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఎస్ఐ క్రాంతికు మార్ మహిళ అని చూడకుండా వేధింపులకు గురిచేశారని, దొంగతనం చేసినట్లు ఒప్పుకోవాలని బెదిరించారని మృతురాలి కుటుంబీకులు ఆరోపించారు. ఆవేదనకు గురై సోమ నర్సమ్మ రాత్రికి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. సోమనర్సమ్మ మృతికి కారణమైన ఎస్ఐ క్రాంతి కుమార్‌పై పోలీస్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**నేటి సాక్షి, ఆదిలాబాద్:** ఇంటర్మీడియట్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజార్షిషా ఆదేశించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం జూనియర్ లెక్చరర్లు, ప్రిన్సిపల్స్, సంక్షేమ శాఖాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ లో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తెలుసుకోవాలని సూచించారు. ప్రతి కళాశాలలో వంద శాతం విద్యార్థుల హాజరు, పరీక్షల్లో ప్రగతి, విద్యా ప్రమాణాల పెంపుకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. వెనుకబడిన వారికి ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించడం, కళాశాల వారీగా పర్యవేక్షించాలని పేర్కొన్నారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులతో నేరుగా సంప్రదించి హాజరు శాతం మెరుగుపర్చాలని ఆదేశించారు.

# సీపీఎం నేత రామారావు దారుణహత్య

### గొంతుకోసి పరారైన దుండగులు
### నిందితుల కోసం పోలీసుల గాలింపు
### పాతర్లపాడులో తీవ్ర ఉద్రిక్తత



**నేటి సాక్షి, ఖమ్మం:** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలో దారుణ ఘటన జరిగింది. చింతకాని మండలం పాతర్లపాడుకు చెందిన రైతు సంఘం నాయకుడు, సీపీఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యుడు, మాజీ సర్పంచ్ సామినేని రామారావు దారుణంగా హత్యకు గురయ్యారు. శుక్రవారం తెల్లవారుజామున ఇంటి ఆవరణలో రామారావు వాకింగ్ చేస్తుండగా ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి ఆయన గొంతు కోసి హతమార్చారు. రక్తపు మడుగులో పడి ఉన్న ఆయన్ను స్థానికులు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. పరిసరాలను పరిశీలించి, సాక్ష్యాధారాలను సేకరించారు. హత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. ఈ హత్య వెనుక రాజకీయ లేదా వ్యక్తిగత కక్షలు ఏమైనా ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనతో పాతర్లపాడు గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఘటనా స్థలాన్ని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పరిశీలించారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలో దింపినట్లు తెలిపారు. హత్య నేపథ్యంలో చింతకాని మండలంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రామారావు 20 ఏండ్లుగా రాజకీయాలకు దూరంగా ఉంటూ కూతురు వద్ద బెంగళూరులో ఉంటున్నారు. రెండు నెలలకోసారి గ్రామానికి వచ్చి వెళ్లుండేవాడు. ఆయనకు కుమారుడు విజయ్ కుమార్, కూతరు లలిత సంతానం. ఇద్దరు ఉద్యోగాల రీత్యా బెంగళూరులో స్థిరపడ్డారు. కూతురు వివాహం వచ్చే నెల 14న జరగాల్సి ఉంది. ఆయనకు గ్రామంలో ఎవరితోనూ వివాదాలు లేవని స్థానికులు తెలిపారు.

### నిందితులను త్వరగా పట్టుకోవాలి : డిప్యూటీ సీఎం

సామినేని రామారావు హత్యకు గురికావడంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. నిందితులను త్వరగా పట్టుకోవాలని పోలీసుశాఖను ఆదేశించారు. మధిరలో హింస రాజకీయాలకు తావుదని ఆయన పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు కఠినంగా వ్యవహరించాలని ఖమ్మం సీపీ సునీల్ దత్, అధికారులను ఆదేశించారు. క్లూస్ టీం, స్లీపర్ డాగ్స్, సైబర్ టీం, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితులను వెంటనే గుర్తించాలని సూచించారు. రామారావు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని, సంతాపం తెలిపారు. కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.





# శాంతి భద్రతల రక్షణలో ప్రభుత్వం విఫలం

### బీఆర్ఎస్ సీనియర్ నేత నామా నాగేశ్వరరావు

**నేటి సాక్షి, ఖమ్మం:** ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో సీపీఎం సీనియర్ నేత సామినేని రామారావు హత్యను బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్షనేత, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ప్రశాంతంగా ఉన్న ఖమ్మంలో హత్య రాజకీయాలు సరికావన్నారు. ప్రజాస్వామ్యంలో విభిన్న అభిప్రాయాలు సహజమని, హింసతో ఎదుటివారి గొంతునొక్కాలనుకోవడం ప్రమాదకరమని పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన దోషులను త్వరగా పట్టుకొని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
6 కరీంనగర్ శనివారం 1 నవంబర్ 2025

- రూ. 10 వేల కోట్లు ఇవ్వాలని టాటా సన్స్, సింగపూర్ ఎయిర్‌లైన్స్ కు వినతి
- అహ్మదాబాద్ ప్రమాదంలో విధానపరమైన లోపాలు లేవు : సీఈఓ కాంప్‌బెల్ విల్సన్




# ఆర్థిక సాయం కోసం ఎయిర్ ఇండియా అభ్యర్థన

**బిజినెస్ బ్యూరో:**
అహ్మదాబాద్‌లో ఇటీవల చోటుచేసుకున్న ఎయిరిండియా డ్రీమ్‌లైనర్ విమాన ప్రమాదం కారణంగా తీవ్రంగా నష్టపోయిన ఎయిరిండియా సంస్థ, తమ కార్యకలాపాలను మెరుగుపరుచుకునేందుకు, వ్యవస్థలను పటిష్టం చేసుకునేందుకు ఆర్థిక సహాయం కోరినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ మేరకు తమ వాటాదారులు అయిన టాటా సన్స్, సింగపూర్ ఎయిర్‌లైన్స్ లను రూ. 10 వేల కోట్లు ఆర్థిక సాయం చేయాలని ఎయిరిండియా అభ్యర్థించినట్లుగా మీడియా కథనాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం ఎయిరిండియాలో టాటా గ్రూప్ 74.9 శాతం వాటా ఉండగా, మిగిలిన వాటా సింగపూర్ ఎయిర్‌లైన్స్ కలిగి ఉంది. విమాన భద్రత, ఇంజనీరింగ్, నిర్వహణ వ్యవస్థలను సరిచేయడంతో పాటు సేవలను మెరుగుపరుచుకునేందుకు ఈ భారీ నిధులు కావాలని ఎయిరిండియా కోరినట్లు సమాచారం. ఈ నిధులు వడ్డీ లేని రుణాలుగా లేదా సంస్థలో పెట్టుబడుల రూపంలో ఉండే అవకాశం ఉంది. దీనిపై చర్చలు ఇంకా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ కథనంపై ఎయిరిండియా గాని, టాటా సన్స్ గాని అధికారిక ప్రకటన చేయనప్పటికీ, సింగపూర్ ఎయిర్‌లైన్స్ మాత్రం సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. ఎయిరిండియా పునర్వ్యవస్థీకరణకు టాటా గ్రూప్‌తో కలిసి పనిచేస్తామని సింగపూర్ ఎయిర్‌లైన్స్ పేర్కొన్నట్లు సమాచారం.

### అదనపు నష్టాలకు కారణమైన అంతర్జాతీయ ఆంక్షలు

ఎయిరిండియా ఆర్థిక ఇబ్బందులకు కేవలం ప్రమాదమే కాకుండా, భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' అనంతరం పాకిస్తాన్ తన గగనతలంపై విధించిన ఆంక్షలు కూడా కారణమయ్యాయి. ఈ ఆంక్షల కారణంగా ఎయిరిండియాకు అదనంగా సుమారు రూ. 4 వేల కోట్ల నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది.

### ప్రమాదంపై ఏఏఐబీ నివేదిక, సీఈఓ వివరణ

జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లోనే కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదానికి ఇంజిన్లకు ఇంధన సరఫరా నిలిచిపోవడం ప్రధాన కారణమని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో తన ప్రాథమిక నివేదికలో పేర్కొంది. ఈ ఘటనపై ఎయిరిండియా సీఈఓ కాంప్‌బెల్ విల్సన్ స్పందిస్తూ, విమాన ప్రమాదంలో ఎయిర్‌లైన్ విధానాల్లో, విమాన నిర్వహణలో ఎలాంటి లోపాలు లేవని ఏఏఐబీ నివేదిక స్పష్టం చేసిందని తెలిపారు. సంస్థాగతంగా మెరుగుపడటం, సిబ్బంది శిక్షణను కఠినతరం చేయడం వంటి చర్యలను తాము కొనసాగిస్తామని సీఈఓ విల్సన్ ఈ సందర్భంగా తెలిపారు. మొత్తంగా, ప్రమాదం తర్వాత ఎయిరిండియా తన సేవలు, భద్రతా ప్రమాణాలను పెంచుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలకు అద్దం పడుతోంది.

# ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ బాంబు!

- దొంగనోట్ల కోసమే ఎన్‌కౌంటర్ డ్రామా!?
- 'వాస్తవ పరిశోధన కమిటీ' తేల్చి చెప్పిన సంచలనం



**ప్రజానావ, హైదరాబాద్:** చట్టాన్ని పరిరక్షించాల్సిన యూనిఫామే.. నేడు నల్లధనం దాచుకునే వస్త్రంగా మారిందా? నిజామాబాద్‌లో రౌడీషీటర్ రియాజ్ మృతిపై పోలీసులు చెప్పిన అధికారిక కథనం పచ్చి అబద్ధం అని పౌరహక్కుల నేతల 'వాస్తవ పరిశోధన కమిటీ' తేల్చి చెప్పిన సంచలనం రాష్ట్రంలో ప్రకంపనలు సృష్టిస్తోంది. కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసును ముసుగుగా వాడుకుని, ఓ రాజకీయ నాయకుడికి సంబంధించిన కోట్ల రూపాయల ఫేక్ కరెన్సీ (దొంగనోట్ల) దందాను కప్పిపుచ్చేందుకు రియాజ్‌ను పోలీస్ కస్టడీలోనే హతమార్చారనే ఆరోపణలు.. వ్యవస్థ పట్ల ప్రజలకున్న చివరి నమ్మకాన్ని కూడా బద్దలు కొడుతున్నాయి. ఈ అమానుషమైన 'హత్యాకాండ' వెనుక ఉన్న అసలు సూత్రధారులు ఎవరో తేలాల్సిందే. పోలీసులు ప్రకటించినట్టు రియాజ్ ఎన్‌కౌంటర్‌లో మరణించలేదు. అతడు ఖాకీల అదుపులోనే చంపబడ్డాడు అని వాస్తవ పరిశోధన కమిటీ నిర్మొహమాటంగా ప్రకటించింది. ఒక వ్యక్తి ప్రాణాన్ని తీసుకునే అధికారం చట్టంలో ఎవరికి ఇచ్చారు.. చట్టాన్ని కాపాడాల్సిన వారే నేరగాళ్లుగా మారితే, ప్రజలు ఎవరిని నమ్మాలి. ఎన్‌కౌంటర్ తర్వాత ఫోటోలు, వీడియోలు ఎందుకు బయటకు రాలేదు. ఒక గ్యాంగ్‌స్టర్ ఫోటోతో కమిషనర్ డాన్స్ చేసిన ఫోటోలను ప్రచారం చేసి, ఈ కేసును కేవలం మతపరమైన అంశంగా చిత్రీకరించడానికి ప్రయత్నించడం అధికార దుర్వినియోగం కాదా. ఈ ఘోరానికి ఎవరు బాధ్యత వహించాలి. మొత్తం ఉదంతం వెనుక ఉన్నది కేవలం ప్రతీకార చర్య కాదని, పెద్ద ఎత్తున జరుగుతున్న దొంగనోట్ల దందా. ఒక రాజకీయ నాయకుడికి సంబంధించిన రూ. 3 లక్షల నకిలీ నోట్లు బయటపడకుండా చూసేందుకే రియాజ్‌ను హతమార్చారని కమిటీ వేలెత్తి చూపుతోంది. ఆ నాయకుడిని కాపాడటానికి, వ్యవస్థను అడ్డుపెట్టుకుని ఒక వ్యక్తి ప్రాణాన్ని తీయడానికి ఒడిగట్టిన హీనమైన చర్యపై ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తోంది. ఫేక్ కరెన్సీ మాఫియాకు పోలీస్ యూనిఫామే రక్షణ కవచంగా నిలిచేంత దారుణంగా రాష్ట్రంలో పాలన దిగజారిందా. రియాజ్ కుటుంబంపై పోలీసులు జరిపిన దాడులు మానవత్వానికే సవాల్ విసు-రుతున్నాయి. రియాజ్ భార్య, తల్లిపై జరిగిన లైంగిక వేధింపుల ఆరోపణలు, మైనర్ పిల్లల కళ్లలో కారంపొడి చల్లడం.. ఇవన్నీ చట్టాన్ని అమలు చేసే పద్ధతులు కాదు, మానవ మృగాల అకృత్యాలు! రియాజ్ మీద ఉన్నవి రౌడీషీట్‌కు సంబంధించినవి కాదని, కేవలం సివిల్ డిస్ప్యూట్‌లేనని రుజువవుతున్నా.. ప్రతీకారం పేరుతో ఒక కుటుంబాన్ని నాశనం చేయాలని చూసిన ఈ అధికారుల అకృత్యాలపై హత్యా ప్రయత్నం కింద కేసులు నమోదు చేయకుండా ఎందుకు ఆలస్యం చేస్తున్నారు. ఈ దారుణానికి జవాబు చెప్పేదెవరు. కానిస్టేబుల్ ప్రమోద్ హత్యలో రియాజ్ పాత్రపై పక్కా ఆధారం చూపకుండానే, హడావుడిగా అవార్డులు ప్రకటించడం, అన్ని ప్రయోజనాలు కల్పించడం దర్యాప్తును ప్రభావితం చేయడమే కాదా.. ఈ కేసులోని ముఖ్య పాత్రధారి, పోలీస్ ఇన్ఫార్మర్ అయిన ఆసిఫ్ పాత్రపై అనుమానాలు ఉన్నా.. అతడిని రక్షించడానికి ప్రయత్నించడం దేనికి సంకేతం. ఈ కేసులో నిజాలు బయటకు రాకుండా, అధికారులు ఎవరికి లబ్ధి చేకూరుస్తున్నారు. పారదర్శకత అనేది కేవలం మాటల్లోనే ఉండి, చేతల్లో లేకపోవడం రాజ్యాంగ విరుద్ధం. న్యాయం పేరుతో జరుగుతున్న ఈ దాగుడుమూతలు వ్యవస్థపై ప్రజలకు ఉన్న చివరి నమ్మకాన్ని కూడా బద్దలు కొడుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఈ కేసును పోలీసులు తమ చేతుల్లో ఉంచుకోవడం తీవ్ర ప్రమాదకరం. న్యాయం జరగాలన్నా, చట్టం నిలబడాలన్నా.. ఈ కేసును తక్షణమే స్వతంత్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ లేదా సీఐడీ) కి అప్పగించాలి. హైకోర్టు సిట్టింగ్ జడ్జి పర్యవేక్షణలో విచారణ చేపట్టి, దొంగనోట్ల మాఫియా మూలాలను, వారికి సహకరించిన పోలీసు ఉన్నతాధికారుల పాత్రను, రాజకీయ నాయకుల ప్రమేయాన్ని తేల్చి, నిర్మొహమాటంగా శిక్షించాలి. లేదంటే, ఈ వ్యవస్థ పట్ల ప్రజలు తిరగబడే రోజు ఎంతో దూరం లేదు. నిజం నిప్పులా బయటకు రావాల్సిందే.

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంత్యుత్సవం



**నేటి సాక్షి, హైదరాబాద్:** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంత్యుత్సవాన్ని నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డితో కలిసి తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ ఐక్యతకు ప్రతీక అని, ఆయన చూపిన మార్గం నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. దేశ సమైక్యత, సామాజిక ఐక్యత బలపడేందుకు ఆయన త్యాగాలను స్మరించుకోవాలి అని పేర్కొన్నారు. టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి మాట్లాడుతూ సర్దార్ పటేల్ లేకపోతే దేశం ఏకతా సాధించేది కాదని, ఆయన దూరదృష్టి, నాయకత్వం దేశ చరిత్రలో బంగారు అక్షరాలతో లిఖించబడిందన్నారు. ప్రజలంతా ఆయన ఆలోచనలు, స్ఫూర్తిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. అనంతరం సర్దార్ పటేల్ విగ్రహానికి పుష్పార్చన చేసి స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించారు.

# స్టాక్ మార్కెట్ డౌన్

- అమెరికా ఫెడ్ అప్రమత్తత, విదేశీ నిధుల ఉపసంహరణ ప్రభావం
- 460 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్
- 150 పాయింట్లకు పైగా నిఫ్టీ క్షీణత
- హెల్త్ కేర్, మెటల్ రంగాల్లో భారీ నష్టాలు




**న్యూఢిల్లీ/ముంబై:**
దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, పెట్టుబడిదారులు అమెరికా ఫెడ్ రిజర్వ్ వడ్డీ రేట్లపై అప్రమత్తత పాటించడం, మరియు దేశీయ మార్కెట్ల నుంచి విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ వంటి అంశాలు ప్రధానంగా సూచీలపై ఒత్తిడి పెంచాయి. ఉదయం స్వల్ప లాభాలతో సానుకూలంగా ప్రారంభమైనప్పటికీ, తర్వాతి గంటల్లో మార్కెట్ ఒక్కసారిగా ఒత్తిడికి లోనై పడిపోయింది. సెన్సెక్స్ ఉదయం 84,379.79 పాయింట్ల (క్రితం ముగింపు 84,404.46) వద్ద ప్రారంభమైంది. ఒక దశలో 84,712.79 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సూచీ, చివరకు 465.75 పాయింట్ల భారీ నష్టంతో 83,938.71 వద్ద స్థిర పడింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ కూడా 155.75 పాయింట్లు నష్టపోయి 25,722.10 వద్ద ముగిసింది. మార్కెట్ పతనానికి ప్రధానంగా హెల్త్ కేర్, మెటల్, పవర్ రంగాలు కారణమయ్యాయి. ఈ రంగాలకు చెందిన షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ 30లో నష్టాలు చవిచూసిన ప్రధాన షేర్లలో ఎటెర్నల్, ఎన్‌టీపీసీ, కొటక్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, పవర్‌గ్రిడ్ ఉన్నాయి. అయితే, మార్కెట్ మొ-త్తం నెగెటివ్‌గా ఉన్నప్పటికీ, కొన్ని షేర్లు లాభపడ్డాయి. బీఈఎల్, ఎల్ అండ్ టీ, టీసీఎస్, ఐటీసీ, ఎస్‌బీఐఎన్ షేర్లు స్వల్పంగా పుంజుకోవడం గమనార్హం.

### రూపాయి మారకం విలువ..

ఈ ఆర్థిక ఒత్తిడి మధ్య డాలరుతో రూపాయి మారకం విలువ 88.77గా నమోదైంది. అంతర్జాతీయంగా డాలర్ బలపడటం కూడా రూపాయి విలువపై ప్రతికూల ప్రభావాన్ని చూపింది. మొత్తంగా, అమెరికా ఫెడ్ రిజర్వ్ యొక్క రాబోయే నిర్ణయాలు మరియు అంతర్జాతీయ పెట్టుబడుల ప్రవాహంలో అనిశ్చితి నెలకొనడంతో, దేశీయ స్టాక్ మార్కెట్ ఇవాళ భారీ నష్టాలను చవిచూసింది. తదుపరి ట్రేడింగ్‌లో మార్కెట్ స్థిరత్వం కోసం పెట్టుబడిదారులు అంతర్జాతీయ పరిణామాలను నిశితంగా గమనిస్తున్నారు.

# డిజిటల్ భద్రతకు 'ఆర్బీఐ' భరోసా

- బ్యాంకుల వెబ్ సైట్ల డొమైన్ మార్పు
- సైబర్ మోసాలు తగ్గించి, ప్రజల్లో విశ్వాసం పెంచడమే లక్ష్యం




**న్యూఢిల్లీ:**
దేశంలో డిజిటల్ లావాదేవీలు పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ మోసాలను సమర్థవంతంగా అరికట్టేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్బీఐ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా పలు బ్యాంకులు తమ నెట్ బ్యాంకింగ్ వెబ్‌సైట్లను .bank.in అనే ప్రత్యేక డొమైన్‌కి మార్చాయి. డిజిటల్ లావాదేవీల భద్రతను పెంపొందించేందుకు మరియు ఫిషింగ్ దాడుల నుంచి వినియోగదారులను రక్షించేందుకు ఈ మార్పును చేపట్టాలని ఆర్బీఐ ఏప్రిల్ 21న బ్యాంకులను ఆదేశించింది. దీనికి సంబంధించిన గడువు అక్టోబర్ 31తో ముగిసింది. దీంతో, ఎస్‌బీఐ, పీఎన్‌బీ, కెనరా బ్యాంక్ వంటి ప్రముఖ ప్రభుత్వరంగ బ్యాంకులతో పాటు, ప్రైవేట్ దిగ్గజాలైన ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, యాక్సిస్, కోటక్ మహీంద్రా వంటి బ్యాంకులు కూడా ఇప్పటికే తమ కీలక సేవలను కొత్త .bank.in డొమైన్‌కు మార్చాయి.

### పటిష్టమైన భద్రత.. ఆర్బీఐ లక్ష్యం

ఈ డొమైన్ మార్పుల ద్వారా ఫిషింగ్, హ్యాకింగ్ వంటి సైబర్ నేరాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆర్బీఐ గతంలో పేర్కొంది. బ్యాంకింగ్ సేవలకు ప్రత్యేకంగా కేటాయించిన ఈ డొమైన్, అనధికారిక లేదా నకిలీ వెబ్‌సైట్ల ద్వారా జరిగే మోసాలను అడ్డుకుంటుంది. సురక్షిత ఆర్థిక సేవలను అందించడం ద్వారా డిజిటల్ లావాదేవీలపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలన్నదే తమ లక్ష్యమని సెంట్రల్ బ్యాంక్ స్పష్టం చేసింది.

### వినియోగదారులకు సూచనలు

తాజా మార్పు వల్ల బ్యాంకుల ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలను ఉపయోగించే కస్టమర్‌లు, వారు ప్రయత్నించే యూఆర్‌ఎల్‌లో .%bank.in కనిపిస్తుందో లేదో సరిచూసుకోవడం అవసరం. కొన్ని బ్యాంకుల వెబ్‌సైట్‌లు ఇప్పటికీ పాత డొమైన్లతో కొనసాగుతున్నప్పటికీ, ఇంటర్నెట్ బ్యాంకింగ్ లేదా నిర్దిష్ట లావాదేవీల కేటగిరీని ఎంపిక చేసినప్పుడు అది ఆటోమేటిక్‌గా .bank.in తో కూడిన కొత్త సురక్షిత డొమైన్‌కు రీడైరెక్ట్ అవుతోంది. వినియోగదారులు అడ్రెస్ బార్‌ను నిశితంగా పరిశీలించడం ద్వారా సురక్షితమైన సైట్‌లలో ఉన్నామని నిర్ధారించుకోవచ్చు. భవిష్యత్తులో బ్యాంకేతర ఆర్థిక సంస్థలు కోసం ప్రత్యేకంగా .fin.in డొమైన్‌ను కూడా ప్రవేశపెట్టే యోచనలో ఆర్బీఐ ఉన్నట్లు సమాచారం. ఈ చర్య భారతదేశ ఆర్థిక రంగంలో డిజిటల్ భద్రతా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లనుంది.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం 1 నవంబర్ 2025 | కరీంనగర్






# కన్నీరు పెట్టుకున్న జెమీమా

**నవీ ముంబై:** ఆస్ట్రేలియాపై మహిళా వన్డే ప్రపంచకప్ 2025 సెమీఫైనల్‌లో భారత్‌కు రికార్డు విజయాన్ని అందించిన తర్వాత జేమిమా రోడ్రిగ్జ్ తన పేరును క్రికెట్ అభిమానుల హృదయాల్లో, మనస్సులలో శాశ్వతంగా నిలిచిపోయేలా చేసింది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో జేమిమా చేసిన పని భారత క్రికెట్ అభిమానులకే కాకుండా, ఆమె తండ్రికి కూడా గర్వించదగిన క్షణం. సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాపై భారత్ విజయం సాధించిన తర్వాత తండ్రీకూతుళ్లు కలిసిన ఆ క్షణం భావోద్వేగంగా మారింది. భారత్‌కు విజయం అందించిన తర్వాత జేమిమా రోడ్రిగ్జ్ ఒక వీడియో బయటపడిరది. అందులో ఆమె తన తండ్రిని కౌగిలించుకుని ఏడుస్తూ కనిపించింది. వీడియోలో కనిపించిన కన్నీళ్లు ఒక తండ్రి, అతని కుమార్తె ఆనందానికి సంబంధించినవి. అవి గర్వంతో కూడిన కన్నీళ్లు. ఇలాంటి రోజు కోసమే, ఇలాంటి అనుభూతి కోసమే జేమిమా తండ్రి తన కూతురును క్రీడాకారిణిగా మార్చారు. ఇలాంటి రోజు కోసమే జేమిమా బ్యాట్‌ను తన చేతుల్లోకి తీసుకుంది. నవీ ముంబ్కెలోని డీవై పాటిల్ స్టేడియంలో అన్ని కలలు, ఉద్దేశాలు ఒక్కసారిగా నెరవేరడంతో తండ్రి, కూతురు ఇద్దరూ తమ భావోద్వేగాలను అదుపు చేసుకోలేకపోయారు. తన తండ్రిని కౌగిలించుకుని జేమిమా రోడ్రిగ్జ్ అలా ఏడ్వడం మొత్తం కథను చెప్పింది. అయితే, జేమిమా ఈ భావోద్వేగ క్షణాలు తండ్రితోనే ఆగలేదు, కుటుంబంలోని ప్రతి సభ్యుడు ఆ భావోద్వేగంలో ఆమెను కౌగిలించుకున్నాడు. తండ్రి తర్వాత జేమిమా తన తల్లిని కౌగిలించుకుని కూడా వీడియోలో భావోద్వేగానికి లోన్కెంది. అదే విధంగా ఆమె కుటుంబంలోని మిగిలిన వారిని కూడా కౌగిలించుకుంది. మహిళా వన్డే ప్రపంచకప్ 2025 సెమీఫైనల్ గెలవడం అంత సులభం కాదు. భారత జట్టు ఈ మ్యాచ్‌లో ప్రపంచ రికార్డు లక్ష్యాన్ని ఛేదిస్తోంది. ఛేజింగ్ మొదట్లోనే 13 పరుగులకే షఫాలీ, 59 పరుగులకే స్మృతి మంధాన వికెట్లను కోల్పోయింది. ఇద్దరు కీలక ఆటగాళ్ల వికెట్లతో భారత జట్టుపై సంకట పరిస్థితులు నెలకొన్నాయి. కానీ అప్పుడే జేమిమా తన కెరీర్‌లోనే కాదు, ప్రపంచకప్‌లో కూడా మహిళా వన్డే క్రికెట్ చరిత్రలోనే అద్భుతమైన ప్రదర్శన చేసింది. నంబర్ 3లో బ్యాటింగ్ చేయడానికి వచ్చిన జేమిమా రోడ్రిగ్జ్ చివరి వరకు అజేయంగా నిలిచి, జట్టుకు ఫైనల్ టికెట్ సాధించిపెట్టింది. భారత్ గెలవడానికి 339 పరుగులు చేయాల్సి ఉండగా, 48.3 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 341 పరుగులు చేసింది. ఇందులో జేమిమా రోడ్రిగ్జ్ 134 బంతుల్లో 14 ఫోర్లతో 127 పరుగుల అజేయ ఇన్నింగ్స్ ఆడిరది. ఈ ఎప్పటికీ మర్చిపోలేని ఇన్నింగ్స్‌కు జేమిమాకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు కూడా లభించింది.

# 2వ టీ20లో భారత్ పరాజయం



- కుప్పకూలిన టీమిండియా టాపార్డర్
- హాఫ్ సెంచరీతో ఆదుకున్న అభిషేక్ శర్మ
- మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్‌కే పరిమితం
- ఖాతా కూడా తెరవని ముగ్గురు బ్యాటర్లు

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా రెండో–20 మ్యాచ్‌లో భారత్‌ను 4 వికెట్ల తేడాతో ఓడిరచింది. జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి ఆస్ట్రేలియాను ఆపడానికి చాలా ప్రయత్నించారు, కానీ ఆస్ట్రేలియాను 4 వికెట్ల విజయానికి అడ్డుకోలేకపోయారు. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ కేవలం 125 పరుగులు మాత్రమే చేసింది, చిన్న లక్ష్యాన్ని ఆస్ట్రేలియా జట్టు 40 బంతులు మిగిలి ఉండగానే సాధించింది.ఆస్ట్రేలియా ముందు 126 పరుగుల స్వల్ప లక్ష్యం ఉంది. ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్‌ల ఓపెనింగ్ జోడీ కేవలం 4 ఓవర్లలోనే ఆస్ట్రేలియా స్కోరును 50 దాటించారు. హెడ్ 15 బంతుల్లో 28 పరుగులు చేసి అవుట్ కాగా, కెప్టెన్ మిచెల్ మార్ష్ 26 బంతుల్లో 46 పరుగులు చేసి దూకుడుగా ఆడారు. ఈ సమయంలో మార్ష్ 2 ఫోర్లు, నాలుగు సిక్సర్లు బాదాడు.జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి ఆస్ట్రేలియాను తక్కువ స్కోరుకే పరిమితం చేయడానికి చాలా ప్రయత్నించారు. బుమ్రా 4 ఓవర్లలో 26 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తీయగా, మరో ఎండ్‌లో చక్రవర్తి 4 ఓవర్లలో 23 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీశాడు. ఇతర బౌలర్లు పెద్దగా ప్రభావం చూపించలేకపోయారు. కుల్దీప్ యాదవ్ 2 వికెట్లు తీసినప్పటికీ, చాలా పరుగులు సమర్పించుకున్నాడు.భారత జట్టు మొదట బ్యాటింగ్ చేయడానికి వచ్చినప్పుడు, అభిషేక్ శర్మ, హర్షిత్ రాణా మాత్రమే పెద్ద స్కోరు చేయగలిగారు. అభిషేక్ దూకుడుగా ఆడుతూ 68 పరుగులు చేయగా, హర్షిత్ రాణా ఏడో స్థానంలో బ్యాటింగ్ చేస్తూ 35 పరుగులు చేశాడు, కానీ బౌలింగ్‌లో చాలా పరుగులు ఇచ్చాడు. హర్షిత్ 2 ఓవర్లలోనే 27 పరుగులు సమర్పించాడు. ఆస్ట్రేలియా తమ సొంత మైదానంలో భారత జట్టును %౹%20 మ్యాచ్‌లో ఓడిరచడం ఐదు సంవత్సరాల తర్వాత ఇదే మొదటిసారి. ఆస్ట్రేలియా చివరిసారిగా డిసెంబర్ 2020లో సిడ్నీలో తమ సొంత మైదానంలో భారత్‌ను ఓడిరచింది. ఇది టీ20 ఇంటర్నేషనల్‌లో ఆస్ట్రేలియాకు టీమ్ ఇండియాపై 12వ విజయం. ఆస్ట్రేలియాతో రెండో టీ20లో టీమిండియా కుప్పకూలింది. పరిస్థితులను గౌరవించకుండా దూకుడుగా ఆడిన భారత బ్యాటర్లు మూల్యం చెల్లించుకున్నారు. దాంతో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 18.4 ఓవర్లలో 125 పరుగులకు కుప్పకూలింది. ఓపెనర్ అభిషేక్ శర్మ(37 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 68) ఒక్కడే హాఫ్ సెంచరీతో రాణించగా.. హర్షిత్ రాణా(33 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 35) అతనికి అండగా నిలిచాడు. మిగతా బ్యాటర్లంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. ఇందులో ముగ్గురు బ్యాటర్లు ఖాతా కూడా తెరవలేదు.ఆసీస్ బౌలర్లలో జోష్ హాజెల్ వుడ్(3/13) మూడు వికెట్లు తీయగా.. గ్జేవియర్ బార్ట్‌లెట్, నాథన్ ఎల్లిస్ రెండేసి వికెట్లు తీసారు. మార్కస్ స్టోయినీస్ ఒక వికెట్ తీసాడు. అభిషేక్ శర్మ, హర్షిత్ రాణా రాణించడంతో టీమిండియా గౌరవ ప్రథమైన స్కోర్ అందగలిగింది. లేదంటే 100 పరుగుల్లోపే ఆలౌటయ్యేది.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఇన్నింగ్స్ తొలి బంతికే శుభ్‌మన్ గిల్‌ను అంపైర్ ఔటివ్వగా రివ్యూతో బయటపడ్డాడు. కానీ మూడో ఓవర్‌లోనే శుభ్‌మన్ గిల్(5)ను హాజెల్ వుడ్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ వెంటనే సంజూ శాంసన్(2)ను నాథన్ ఎల్లీస్ ఎల్బీగా ఔట్ చేశాడు. ఆ వెంటనే సూర్యకుమార్ యాదవ్(1), తిలక్ వర్మ(0)లను ఒకే ఓవర్‌లో హాజెల్ వుడ్ పెవిలియన్ చేర్చాడు. సూర్యకు ఒక లైఫ్ లభించినా సద్వినియోగం చేసుకోలేకపోయాడు. అతను ఇచ్చిన సునాయస క్యాచ్‌ను వికెట్ కీపర్ జోష్ ఇంగ్లీస్ వదిలేసాడు. కానీ మరుసటి బంతికే సూర్య ఈజీ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. భారీ షాట్ ఆడే ప్రయత్నంలో తిలక్ వర్మ వికెట్ పారేసుకున్నాడు. అక్షర్ పటేల్ క్రీజులోకి రాగా.. టీమిండియా పవర్ ప్లేలో 4 వికెట్లకు 40 పరుగులే చేసింది.ఆచితూచి ఆడిన అక్షర్ పటేల్(7) అనవసర పరుగుకు ప్రయత్నించి రనౌట్‌గా వెనుదిరిగాడు. దాంతో భారత్ 49 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడిరది. ఈ పరిస్థితిల్లో హర్షిత్ రాణాతో కలిసి అభిషేక్ శర్మ జట్టును ఆదుకునే ప్రయత్నం చేశాడు. తనద్కెన శ్కెలిలో బౌండరీలు బాదిన అభిషేక్..23 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరో ఎండ్‌లో హర్షిత్ రాణా కూడా పరుగులు రాబట్టాడు. ఈ ఇద్దరూ 6వ వికెట్‌కు 56 పరుగులు జోడిరచిన తర్వాత హర్షిత్ రాణాను గ్జేవియర్ బార్ట్‌లెట్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాత వచ్చిన శివమ్ దూబే(4), కుల్దీప్ యాదవ్(0) తీవ్రంగా నిరాశపర్చగా.. వరుణ్ చక్రవర్తి(0) సాయంతో అభిషేక్ శర్మ దూకుడుగా ఆడే ప్రయత్నం చేశాడు. కానీ అతన్ని నాథన్ ఎల్లిస్ అద్భుతమైన యార్కర్‌తో పెవిలియన్ చేర్చాడు. క్రీజులోకి వచ్చిన జస్ప్రీత్ బుమ్రా రనౌటవ్వడంతో భారత్ 125 పరుగులకు కుప్పకూలింది.



# 37 మ్యాచ్‌ల తర్వాత తొలి ఓటమి!

**మెల్‌బోర్న్:** టీమిండియా పేస్ ఆల్‌రౌండర్ శివమ్ దూబె రేర్ రికార్డ్‌కు బ్రేక్ పడిరది. అంతర్జాతీయ టీ20ల్లో వరుసగా అత్యధిక మ్యాచ్‌లు గెలిచిన ఆటగాడి శివమ్ దూబె అరుద్కెన ఘనతను అందుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ రేర్ రికార్డ్‌కు తాజాగా బ్రేక్ పడిరది. ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టీ20లో చెత్త బ్యాటింగ్‌తో టీమిండియా 4 వికెట్ల తేడాతో ఓడిన విషయం తెలిసిందే. అయితే ఈ పరాజయంతో శివమ్ దూబె 37 మ్యాచ్‌ల తర్వాత తొలి ఓటమిని ఎదుర్కొన్నాడు. శివమ్ దూబె ఆడిన గత 37 మ్యాచ్‌ల్లో టీమిండియా విజయం సాధించింది. ఈ రికార్డ్‌తోనే అతన్ని అందరి టీమిండియా లక్కీ ఛార్మ్‌గా పరిగణిస్తారు. కానీ ఆసీస్ పేస్ జోష్ హాజెల్ వుడ్ దెబ్బకు లక్కీ ఛార్మ్‌కు కూడా ఓటమి తప్పలేదు. ఈ జైత్రయాత్రకు బ్రేక్ పడినా.. అంతర్జాతీయ టీ20ల్లో వరుసగా అత్యధిక మ్యాచ్‌లు గెలిచిన ఆటగాడిగా శివమ్ దూబె నిలిచాడు. శివమ్ దూబె తర్వాత పాస్కల్ మురుంగి 27 మ్యాచ్‌లు గెలవగా.. జస్‌ప్రీత్ బుమ్రా 24 మ్యాచ్‌లు విజయం సాధించాడు. ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే తాజా పరాజయంతోనే బుమ్రా జైత్రయాత్రకు కూడా బ్రేక్ పడిరది.019లో బంగ్లాదేశ్‌తో అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగేట్రం చేసిన శివమ్ దూబె..ఇప్పటి వరకు 43 టీ20లు ఆడాడు. ఇందులో వరుసగా 37 మ్యాచ్‌లు గెలిచాడు. 2019 డిసెంబర్‌లో త్రివేండ్రం వేదికగా వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో శివమ్ దూబె చివరిసారిగా ఓటమిని ఎదుర్కొన్నాడు. ఆ తర్వాత తాజా మ్యాచ్ వరకు తాను ఆడిన ప్రతీ మ్యాచ్ టీమిండియా గెలిచింది. గత రెండేళ్లుగా జట్టులో నిలకడగా అవకాశాలు అందుకుంటున్న శివమ్ దూబె.. భారత్ గెలిచిన టీ20 ప్రపంచకప్ 2024, ఆసియా కప్ 2025 జట్లలోనూ సభ్యుడిగా ఉన్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా 2021 టీ20 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్ చేతిలో చివరిసారిగా ఓడాడు. ఆ తర్వాత తాను ఆడిన ప్రతీ మ్యాచ్‌లోనూ భారత్ విజయం సాధించింది.

**అంతర్జాతీయ టీ20ల్లో వరుసగా అత్యధిక మ్యాచ్‌లు గెలిచిన ఆటగాళ్లు**

| | | |
|---|---|---|
| శివమ్ దూబె | 37మ్యాచ్‌లు | (2019-2025) |
| పాస్కల్ మురుంగి | 27 మ్యాచ్‌లు | (2022-2024) |
| జస్ప్రీత్ బుమ్రా | 24 మ్యాచ్‌లు | (2021-2025) |
| మనీష్ పాండే | 20మ్యాచ్‌లు | (2018-2020) |
| మహ్మద్ షెహ్జాద్ | 19మ్యాచ్‌లు | (2016-2021) |



# అభిషేక్ అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ

**మెల్‌బోర్న్:** మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టీ20లో అభిషేక్ శర్మ అద్భుతమైన హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. ఈ అర్ధశతకంతో అతను ప్రత్యేక రికార్డును నెలకొ ల్పాడు. మెల్‌బోర్న్‌లో భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగిన రెండో టీ20 ఇంటర్నేషనల్‌లో అభిషేక్ శర్మ అద్భు తంగా బ్యాటింగ్ చేశాడు. భారత బ్యాటింగ్ తడబడు తుండగా, అభిషేక్ కంగారూ బౌలర్లను తీవ్రంగా దెబ్బ తీశాడు. అభిషేక్ మాత్రం పూర్తిగా వేరే పిచ్‌పై ఆడు తున్నట్లు అనిపించింది. ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 క్రికెట్‌లో భారతదేశం తరపున అత్యంత వేగంగా అర్ధ సెంచరీలు చేసిన ఆటగాళ్ల జాబితాలో అతను చేరాడు. ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 క్రికెట్‌లో భారతదేశం తరపున అత్యంత వేగంగా అర్ధ సెంచరీ చేసిన రికార్డు రోహిత్ శర్మ పేరిట ఉంది. 2024లో గ్రాస్ ఐలెట్‌లో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ 19 బంతుల్లో అర్ధ సెంచరీ చేశాడు. 2007లో దర్బన్‌లో జరిగిన మ్యాచ్‌లో యువ రాజ్ సింగ్ 20 బంతుల్లో తన హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. అభిషేక్ 23 బంతుల్లో తన హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. ఇది ఆస్ట్రేలియాలో ఒక భారతీయ బ్యాట్స్‌మన్ చేసిన వేగవంతమైన అర్ధ సెంచరీ. గతం లో, సూర్యకుమార్ యాదవ్ 2022 టీ20 ప్రపంచ కప్‌లో జింబాబ్వేపై ఇదే ఘనతను సాధించాడు.మ్యాచ్ విషయానికొస్తే, మిచెల్ మార్ష్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్నాడు. ఆస్ట్రేలియా భారతదేశంపై గట్టి పోటీనిచ్చింది. ముఖ్యంగా జోష్ హేజిల్‌వుడ్ నాలుగు ఓవర్లలో 13 పరుగులకు మూడు వికెట్లు పడగొట్టాడు. హేజిల్‌వుడ్ శుభ్‌మాన్ గిల్‌ను ఐదు పరు గులకు అవుట్ చేశాడు. ఆ తర్వాత అతను ఒక పరుగు మాత్రమే చేసిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌ను అవుట్ చేశాడు. తిలక్ వర్మను హాజిల్‌వుడ్ అవుట్ చేశాడు. అతను ఖాతా కూడా తెరవలేకపోయా డు. భారత జట్టు 7.3 ఓవర్లలో ఐదు వికెట్లకు 49 పరుగుల వద్ద ఇబ్బందుల్లో పడిరది. ఆ తర్వాత అభిషేక్ శర్మ 33 బంతుల్లో 35 పరుగులు చేసిన హర్షిత్ రాణాతో కలిసి 56 పరుగుల భాగస్వామ్యాన్ని పంచుకున్నాడు.

# టీమ్ఇండియా మహిళా క్రికెట్ జట్టుపై ప్రశంసలు



**ముంబై:** ఏడుసార్లు ఛాంపియన్స్ ఆస్ట్రేలియాను సెమీఫైనల్ లో ఓడిరచిన భారత మహిళా క్రికెట్ జట్టు ఫైనల్ కు దూసుకెళ్లింది. 339 పరుగుల భారీ లక్ష్యాన్ని అసాధారణ పోరాటంతో ఛేదించిన భారత్, మహిళల క్రికెట్?లోనే చిరస్మరణీయ విజయం నమోదు చేసింది. ఈ అద్భుత విజయం తర్వాత టీమ్ఇండియా డగౌట్? భావోద్వేగంతో నిండిపోయింది. దాదాపు అందరు ప్లేయర్లు ఎమోషనల్కె ఆనందంతో కన్నీళ్లు పెట్టుకున్నారు. తొలుత ఆస్ట్రేలియా 49.5 ఓవర్లలో 338 పరుగులు చేసింది. అనంతరం భారత్ 48.3 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 341 పరుగులు చేసి లక్ష్యాన్ని ఛేదించింది. ఇది మహిళల వన్డే క్రికెట్ చరిత్రలో అత్యధిక విజయవంతమైన ఛేదన. చరిత్రాత్మక విజయం సాధించిన మహిళల జట్టుపై ప్రశంసలు కురుస్తున్నాయి. టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ, మాజీ క్రికెటర్లు సచిన్ తెందుల్కర్, యువరాజ్? సింగ్ తదితరులు భారత్?ను అభినందించారు. ‘గొప్ప విజయం ఇది. ముందుండి నడిపించిన జెమిమా రోడ్రిగ్స్, హర్మన్‌ప్రీత్ కౌర్‌కు అభినందనలు. శ్రీ చరణి, దీప్తి శర్మ మీరు బంతితో అద్భుతం చేసి జట్టును ఆటలో నిలిపారు. త్రివర్ణ పతాకం గర్వంగా ఎగిరేలా చేయండి’ అని సచిన్ ఎక్స్?లో పోస్టు చేశారు. ‘వెల్?డన్ టీమ్ఇండియా’ అని మ్యాచ్ ముగిసిన వెంటనే రోహిత్ తన ఇన్?స్టాగ్రామ్?లో పోస్టు షేర్ చేశారు. ‘టీమ్ఇండియా అద్భుతమైన జట్టు. ఫైనల్ మ్యాచ్??కు ఆల్ ది బెస్ట్’ అని సూర్య ఇన్?స్టాలో స్టోరీ పెట్టాడు.’ఎప్పటిలాగే ఇది మరో సెమీఫైనల్. ఇందులో గెలిచి ఈజీగా ఫైనల్?కు చేరుకుంటామని ఆస్ట్రేలియా భావించి ఉంటుంది. కానీ సంచలనం సృష్టించేందుకు ఇదే అసల్కెన అవకాశం అని మన అమ్మాయిలు అనుకున్నారు. విమర్శలన్నింటికీ చెక్ పెడుతూ, అసల్కెన ఆట చూపించారు. అమ్మాయిల జట్టు పట్ల గర్వంగా ఉంది’ అని సెహ్వాగ్ ఎక్స్?లో పోస్ట్ చేశాడు. ‘మన అమ్మాయిలు ఎందులోనూ తక్కువ కాదు. మహిళల జట్టు పట్ల గర్వంగా ఉంది. ఫైనల్?లోనూ ఇలాగే అదరగొట్టేయండి’ అని హర్భజన్ రాసుకొచ్చాడు.’స్కోర్? బోర్డులోని నెంబర్ల కంటే కొన్ని విజయాలు ప్రత్యేకంగా ఉంటాయి. అలాంటి వాటిలో ఇది ఒకటి. అంతటి ఒత్తిడిలో ప్రపంచం మొత్తం చూస్తుండగా హర్మన్‌ప్రీత్ కౌర్ నిజమైన నాయకురాలిలా ప్రశాంతత, ఆత్మవిశ్వాసంతో ఆడిరది. జెమిమా రోడ్రిగ్స్?కు తన జీవితంలోనే అత్యుత్తమ ఇన్నింగ్స్ ఇది. ఇలాంటి విజయాలు ఇంకా నమోదు చేయాలి’ అని యువీ పోస్ట్? షేర్ చేశాడు. ‘ఆస్ట్రేలియా వంటి బలమైన ప్రత్యర్థిపై మన జట్టు అద్భుత విజయం సాధించింది. భారీ టార్గెట్‌ను ఛేదించడం తేలిక్కెన విషయం కాదు. ఇలాంటి తీవ్ర ఒత్తిడి ఉన్న మ్యాచ్‌లో జెమీమా రోడ్రిగ్స్ అద్భుతంగా ఆడిరది. ఆటపై అభిరుచి, గెలవాలనే తపన, గెలుస్తామనే నమ్మకం ఇందుకు కారణం. వెల్‌డన్ టీమ్ఇండియా’ అని విరాట్ కోహ్లీ ప్రశంసలు కురిపించాడు.

# నవంబర్ 14 నుంచి ఆసియాకప్ ప్రారంభం

**దుబాయ్:** ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టోర్నమెంట్ నవంబర్ 14న ప్రారంభమవుతుంది. టోర్నమెంట్ గ్రాండ్ ఫినాలే, ఇండియా–పాకిస్తాన్ మ్యాచ్ నవంబర్ 16న జరుగుతుంది. ఏసీసీ శుక్రవారం టోర్నమెంట్ షెడ్యూల్‌ను ప్రకటించింది. ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ ఏలో ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, హాంకాంగ్, శ్రీలంక, గ్రూప్ బీలో భారతదేశం, ఒమన్, పాకిస్తాన్, యూఏఈ ఉన్నాయి. గతంలో ఏసీసీ ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్‌గా పిలిచే ఈ టోర్నమెంట్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, భారత్, పాకిస్తాన్, శ్రీలంక ‘ఏ’ జట్లు పాల్గొంటాయి. హాంకాంగ్, ఒమన్, యూఏఈ అనే మూడు అసోసియేట్ జట్లు తమ ప్రధాన జట్లను బరిలోకి దింపుతాయి. నవంబర్ 14 నుంచి నవంబర్ 19 వరకు ప్రతిరోజూ రెండు మ్యాచ్‌లు జరుగుతాయి. ఆ తర్వాత నవంబర్ 21న సెమీ–ఫైనల్స్, నవంబర్ 23న ఫైనల్ జరుగుతాయి. అన్ని మ్యాచ్‌లు ఖతార్‌లోని దోహాలో జరుగుతాయి. ఆసియా కప్ తర్వాత భారత్ –

పాకిస్తాన్ తొలిసారి తలపడనున్నాయి. 2025 ఆసియా కప్ తర్వాత భారత్, పాకిస్తాన్ తొలిసారి తలపడనున్నాయి. ఆసియా కప్ రెండు జట్ల మధ్య చాలా వివాదాలకు దారితీసిన సంగతి తెలిసిందే. ఆసియా క్రికెట్ కౌన్సిల్ చీఫ్ మొహ్సిన్ నఖ్వీ నుండి ట్రోఫీని స్వీకరించకూడదని టీం ఇండియా నిర్ణయించింది. నఖ్వీ పాకిస్తాన్ హెూంమంత్రి, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చ్కెర్మన్ కూడా. అంతకుముందు, టోర్నమెంట్ అంతటా భారత ఆటగాళ్లు పాకిస్తాన్ ఆటగాళ్లతో కరచాలనం చేయలేదు. పహల్గామ్ ఉగ్రవాద దాడికి నిరసనగా భారత జట్టు ఈ వైఖరిని తీసుకుంది. పాకిస్తాన్, శ్రీలంక రెండు ట్కెటిళ్లను గెలుచుకున్నాయి. ఎమర్జింగ్ టీమ్స్ టోర్నమెంట్ 2013 లో ప్రారంభించారు. ఇప్పటివరకు ఆరు ఎడిషన్లను చూసింది. ఇది టోర్నమెంట్ ఏడవ సీజన్ అవుతుంది. మొదట అండర్–23 టోర్నమెంట్‌గా ప్రారంభించిన తరువాత జట్ల మధ్య పోటీగా విస్తరించారు. ఈ టోర్నమెంట్‌లో పాకిస్తాన్, శ్రీలంక అత్యంత విజయవంతమైన జట్లు, చెరో రెండు ట్కెటిళ్లు గెలుచుకోగా, భారత్, ఆఫ్ఘనిస్తాన్ ఒక్కొక్కసారి గెలిచాయి. గత ఛాంపియన్లుగా ఆఫ్ఘనిస్తాన్ బరిలోకి దిగనుంది. 2024లో ఒమన్‌లో జరిగిన చివరి ఎడిషన్‌ను ఆఫ్ఘనిస్తాన్ గెలుచుకుంది. ఫైనల్‌లో శ్రీలంకను ఏడు వికెట్ల తేడాతో ఓడిరచింది.

## భారత్-సౌతాఫ్రికా మధ్య
# టైటిల్ పోరు

**ముంబై:** మొత్తం 30 రోజుల పాటు ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లు, కొన్ని షాకింగ్ ఫలితాల తర్వాత ఐసీసీ ఉమెన్స్ వరల్డ్ కప్ 2025 ఫైనలిస్ట్‌లు ఎవరనేది తేలిపోయింది. నవంబర్ 2, ఆదివారం నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో జరగనున్న ఫైనల్‌లో భారత్, సౌతాఫ్రికా మధ్య ట్కెటిల్ కోసం పోరు జరగనుంది. డిఫెండిరగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాపై టీమిండియా చారిత్రక, ప్రపంచ రికార్డు విజయం సాధించడంతో ఈ ఫైనల్ ఖరార్కెంది. దీంతో 25 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత మహిళా క్రికెట్‌కు ఒక కొత్త ఛాంపియన్ లభించడం ఖాయమైంది. వరల్డ్ కప్ సెప్టెంబర్ 30న గౌహతిలో భారత్, శ్రీలంక మ్యాచ్‌తో ప్రారంభమైంది. అక్టోబర్ 30న డీవై పాటిల్ స్టేడియంలో టోర్నమెంట్ రెండో సెమీ–ఫైనల్ జరిగింది. ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా మొదట బ్యాటింగ్ చేసి 338 పరుగుల భారీ స్కోరు సాధించింది. అయితే జెమిమా రోడ్రిగ్జ్ రికార్డు సెంచరీ, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ అద్భుత ఇన్నింగ్స్ సహాయంతో టీమిండియా 5 వికెట్ల తేడాతో ఈ మ్యాచ్ గెలిచి ఫైనల్‌లో స్థానం సంపాదించింది. ఫైనల్‌లో టీమిండియా ఆదివారం సౌతాఫ్రికాతో తలపడుతుంది. సౌతాఫ్రికా మొదటి సెమీ–ఫైనల్‌లో ఇంగ్లాండ్‌ను ఓడిరచింది. టీమిండియా వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరుకోవడం ఇది మూడోసారి. ఇంతకు ముందు 2017లో చివరిసారి ఫైనల్ ఆడిరది. అయితే మొట్టమొదట 2005లో భారత జట్టు వరల్డ్ కప్ గెలుచుకునే అవకాశం దగ్గర వరకు వచ్చింది. గత రెండు ఫైనల్స్‌లోనూ భారత జట్టు ఓటమిని ఎదుర్కొంది. 2005లో ఆస్ట్రేలియా చేతిలో, 2017లో విజయం అంచున ఇంగ్లాండ్ చేతిలో ఓడిపోయింది. కాగా, సౌతాఫ్రికా తొలిసారిగా వరల్డ్ కప్ ఫైనల్‌కు చేరుకుంది. అంతకుముందు, 2017, 2022లో రెండుసార్లు ఇంగ్లాండ్ చేతిలో ఓడిపోయింది. కానీ ఈసారి లారా వోల్వార్ట్ కెప్టెన్సీలో ఆఫ్రికా జట్టు తమ పాత లెక్కలను సరిచేసింది. ఈసారి ఫైనల్ చాలా ప్రత్యేకమైనది, ఎందుకంటే మహిళా క్రికెట్‌కు కొత్త ఛాంపియన్ లభించబోతోంది. సరిగ్గా 25 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మహిళా వరల్డ్ కప్ ఫైనల్‌లో కొత్త ఛాంపియన్‌ను నిర్ణయించనున్నారు. ఇంతకుముందు 2000లో ఇలా జరిగింది. అప్పుడు న్యూజిలాండ్ ఫైనల్‌లో ఆస్ట్రేలియాను ఓడిరచి తొలిసారిగా, ఏకైకసారి ట్కెటిల్‌ను గెలుచుకుంది. అంతకు ముందు, ఆ తర్వాత కూడా కేవలం ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మాత్రమే అన్ని ట్కెటిళ్లను గెలుచుకున్నాయి. ఈ విధంగా ప్రపంచ క్రికెట్‌కు నాల్గవ ఛాంపియన్ జట్టు లభించనుంది. సీనియర్ క్రికెట్‌లో భారత్, సౌతాఫ్రికా మధ్య ఇది రెండవ ఫైనల్ మాత్రమే. చివరి ఫైనల్ 2024లో మెన్స్ టీ20 వరల్డ్ కప్‌లో భారత్, సౌతాఫ్రికా మధ్య జరిగింది, అక్కడ భారత్ ట్కెటిల్ గెలుచుకుంది. మహిళా క్రికెట్ విషయానికొస్తే అండర్–19 టీ20 వరల్డ్ కప్‌లో ఈ ఏడాది భారత్, సౌతాఫ్రికా మధ్య జరిగిన పోరులో భారత్ ట్కెటిల్ విజయం సాధించింది. ఈ విధంగా దాదాపు ఏడాదిన్నర కాలంలో భారత్–సౌతాఫ్రికా మధ్య ఇది మూడవ వరల్డ్ కప్ ఫైనల్ కానుంది. ఈ వరల్డ్ కప్‌లో లీగ్ దశలో రెండు జట్ల మధ్య జరిగిన పోరులో సౌతాఫ్రికా ఉత్కంఠభరిత విజయాన్ని నమోదు చేసింది

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
C.I.N.E.M.A.


# వేడుకగా నారా రోహిత్ వివాహం

## హాజరైన నారా చంద్రబాబు దంపతులు

టాలీవుడ్ యంగ్ హీరో నారా రోహిత్ ఓ ఇంటి వాడయ్యడు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అతిరథ మహారాధుల సమక్షంలో ప్రేయసి శిరీష మేడలో మూడు ముళ్ళు వేసాడు నారా రోహిత్. గతేడాది అక్టోబర్ లో నారా రోహిత్%-% శిరీష్ ల నిశ్చితార్థం జరిగింది. సరిగ్గా ఏడాది తర్వాత ఇప్పుడు పెళ్లి బంధంతో ఒక్కటి అయ్యారు. శిరీషా స్వస్థలం పల్నాడు జిల్లా రెంటచింతల. ఆస్ట్రేలియాలో ఉన్నత విద్యని అభ్యసించిన శిరీష నటన పై మక్కువతో టాలీవుడ్ లో అడుగుపెట్టింది. నారా రోహిత్ ప్రధాన పాత్రలో నటించిన ప్రతినిధి%-%2 సినిమాలో రోహిత్ ప్రియురాలిగా నటించింది. అదే సమయంలో వీరిద్దరూ ప్రేమలో పడ్డారు. అదే విషయాన్ని ఇంటి సభ్యులకు చెప్పారు. వారి అంగీకారంతో ఇప్పుడు వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టారు. కాగా ఈ వేడుకకు అటు రాజకీయ, సినీ ప్రముఖులు హాజర్యయారు. రోహిత్ వివాహ వేడుకకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన సతీమణి భువనేశ్వరి దగ్గరుండి అన్ని కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే నారాలోకేష్ దంపతులు, నందమూరి బాలకృష్ణ దంపతులు నూతన జంటను ఆశీర్వదించారు. యంగ్ హీరోలు మంచు మనోజ్, బెల్లంకొండ శ్రీనివాస, శ్రీ విష్ణు ఈ వేడుకకు హాజరయి రోహిత్ దంపతులకు విషెష్ తెలిపారు. వీరితో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు ఈ వేడకలో పాల్గోని వధూవరులను దీవించారు.







# అఖండ-2 కోసం థమన్ మాస్ థీమ్



నందమూరి బాలకృష్ణ హీరోగా, బోయపాటి శ్రీను దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'అఖండ 2: తాండవం' చిత్రంపై భారీ అంచనాలు అంతకంతకు పెరుగుతూ ఉన్నాయి. ఇప్పటికే రిలీజ్ చేసిన టీజర్, గ్లింప్స్ చిత్రంపై భారీ హైప్ క్రియేట్ చేశాయి. ఇప్పటికే థమన్ 'అఖండ' సినిమా మ్యూజిక్‌తో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసి ఇప్పుడు 'అఖండ 2' కోసం మరింత పవర్‌ఫుల్, డివైన్ టోన్ సృష్టిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాటలు, సంగీతంపై దృష్టి పెట్టిన తమన్ శ్లోకాలు వల్లించడంలో ఉద్దండుల్కైన వారిని రంగంలోకి దింపుతున్నాడు. ఇప్పటికే ఉత్తరాది నుంచి మిశ్రా బ్రదర్స్ ను తీసుకు రాగా తాజాగా సర్వేపల్లి సిస్టర్స్ ను తెర విరీదకు తీసుకు వచ్చాడు. 'అఖండ 2: తాండవం' కోసం థమన్ అందిస్తున్న శక్తిమంతమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌ను మరింత అద్భుతంగా మార్చేందుకు సర్వేపల్లి సిస్టర్స్ గాత్రాన్ని పాటల కోసం వాడుతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ విరీడియాలో వైరల్ అవుతుంది. బాలయ్య ఎంట్రీ సీన్స్ కోసం ప్రత్యేకమైన శివతాండవ రాగాల కలయికతో థమన్ ఒక ఆధ్యాత్మిక మాస్ థీమ్ రూపొందిస్తున్నారు. ఫ్యాన్స్ ఇప్పటికే థమన్ సోషల్ విరీడియాలో షేర్ చేసిన చిన్న సౌండ్ స్నిప్ వల్ల ఎగ్జైట్ అవుతున్నారు. బోయపాటి, బాలయ్య కాంబినేషన్ మరోసారి రికార్డులు తిరగరాయ బోతుందన్న నమ్మకం అభిమానుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం సినిమా షూటింగ్ చెన్నై పరిసరాల్లో జరుగుతుండగా, మ్యూజిక్ మరియు బ్యాక్‌గ్రౌండ్ వర్క్ సమాంతరంగా సాగుతోంది.




# కొత్త అనుభూతిని పంచిన బాహుబలి..ది ఎపిక్

'బాహుబలి' సినిమాల్లో కథ అందరికీ తెలిసిందే. ఈసారి కథ కంటే కూడా మహిష్మతి ప్రపంచాన్ని మరోసారి పెద్ద తెరపై చూడటానికీ, రెండు భాగాలు కలిపి చూసినప్పుడు పాత్రలు పంచే ఆ అనుభూతి ఎలా ఉంటుందో అస్వాదించడానికీ వెళతారు ప్రేక్షకులు. అయితే కథ తెలిసినవాళ్లకయినా.. తెలియని వాళ్లకైనా సరే 'బాహుబలి : ది ఎపిక్' ఓ కొత్త సినిమా చూసిన అనుభూతిని పంచుతుంది. అందరినీ మరోసారి మాహిష్మతి ప్రపంచంలో లీనం చేసి, పాత్రలతో కలిసి ప్రయాణం చేయించారు దర్శకుడు రాజమౌళి. అలాగని ఇందులో కొత్త సన్నివేశాలేవిరీ జోడిరచలేదు. ఒకట్రెండు డైలాగులు తప్ప అదనంగా ఏవిరీ ఉండవు. రాజమౌళి తెరపై చూపించిన మాహిష్మతి రాజ్యాన్ని దాని పాలనకు సంబంధించిన రెండు పార్ట్‌లను కలిపి ఒక్కటిగా చూపారు. ఇప్పుడు ఆ రెండు భాగాల్ని కలిపి చూస్తున్నప్పుడు.. ఒకవైపు థ్రిల్ చేసే హీరోయిక్ హై మూమెంట్స్, మరోవైపు కథలోని భావోద్వేగాలు మనసుల్ని కట్టిపడేస్తూ ఎపిక్ అనుభవాన్ని పంచుతుంది. సినిమాని కొత్తగా ఎడిట్ చేసినా.. స్క్రీన్‌ప్లేలో మార్పులేవిరీ లేవు. తొలి భాగం సినిమాని ప్రథమార్ధంలోనూ, రెండో సినిమాని ద్వితీయార్ధంలోనూ చూపించారు. ప్రథమార్ధంలో పచ్చబొట్టేసినా పాటతోపాటు, శివుడు, అవంతిక పాత్రల మధ్య లవ్ ట్రాక్‌కి కోత పెట్టారు. ఆ ఎపిసోడ్ కథనంతా రాజమౌళి తన వాయిస్ ఓవర్‌తో చెప్పేశారు. ఆ తర్వాత కీలక సన్నివేశాల్ని చూపిస్తూ కథని వేగంగా చెప్పే ప్రయత్నం కనిపిస్తుంది. ప్రథమార్ధంలో యుద్ధం ఎపిసోడ్స్‌నీ కొంచెం కుదించి చూపించారు. దాంతో అవి మరింత పదునుగా అనిపిస్తాయి. కట్టప్ప బాహుబలిని ఎందుకు చంపాడో తెలుసుకునేందుకు ఇప్పుడు రెండేళ్లు ఎదురు చూడాల్సిన అవసరం లేదని సూచిస్తూ తొలి భాగాన్ని ముగించారు.

'బాహుబలి: ది కన్‌క్లూజన్' కథతో ద్వితీయార్ధాన్ని భావోద్వేగ భరితంగా చూపించి ప్రేక్షకులను మరోసారి కట్టిపడేశారు. ప్రతి ఎపిసోడ్ హైలెట్‌గా నిలుస్తుంది. రెండు భాగాల్లో తొంభై నిమిషాలకుపైగా సన్నివేశాలను తొలగించినా ఆ ప్రభావం సినిమాపై పెద్దగా కనిపించనివ్వకపోవడం విశేషం. ఒక సినిమాలో అమాంతం సన్నివేశాలు మారినప్పుడు సంగీతం పరంగానూ, విజువల్ కోణంలోనూ సమస్యలొస్తుంటాయి. ఆ విషయాలపై ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకుని రీవర్క్ చేసినట్టు అనిపిస్తుంది. చాలా రోజుల తర్వాత పెద్ద తెరపైన ప్రభాస్ రాయల్ లుక్‌ని చూడటం అభిమానులకైతే ఓ పండగ అనుభవమే. ప్రభాస్ ని మళ్లీ అలాంటి డైనమిక్ లుక్‌లో, అంత హుషారుగా ఎప్పుడెప్పుడు చూస్తామా అనే ఆశని, ఉత్సుకతని రేకెత్తిస్తుందీ చిత్రం. భల్లాలగా రానా దగ్గుబాటిని తప్ప మరొకరిని ఊహించుకోలేం అన్నట్టుగా ఆయన అభినయం మరోసారి మైమరిపిస్తుంది. కీరవాణి సమకూర్చిన సంగీతం కొత్త హంగుల్ని అద్దుకుని మరింత కొత్తగా వినిపించింది. నేపథ్య సంగీతం మరో స్థాయిలో ఉంది. మారిన సాంకేతికతకి అనుగుణంగా సంగీతం, విజువల్స్‌కు కొత్త హంగుల్ని సంతరించుకోవడం 'ది ఎపిక్'కి మరింతగా కలిసొచ్చింది. ఎడిటింగ్ బాగా కుదిరింది.

రెండు భాగాలను కలిపి ఒక సినిమాగా తీసుకొచ్చే ఓ కొత్త దారిని 'బాహుబలి: ది ఎపిక్' చూపించింది.



## దర్శకుడు ప్రశాంత్ వర్మతో

# డీల్ చేసుకోలే

## డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్

దర్శకుడు ప్రశాంత్ వర్మ కు తాము అడ్వాన్స్ ఇవ్వలేదని తెలుపుతూ ప్రముఖ నిర్మాణ సంస్థ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పోస్ట్ పెట్టింది. ఇటీవల వరుస సినిమాలు ప్రకటించిన ప్రశాంత్ వర్మ.. వీటి కోసం కొన్ని నిర్మాణ సంస్థల నుంచి అడ్వాన్స్‌లు తీసుకున్నట్లు సోషల్ విరీడియాలో ప్రచారం జరుగుతోంది. ఆ నిర్మాణ సంస్థల జాబితాలో డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ కూడా ఉండడంతో తాజాగా దీనిపై స్పందిస్తూ పోస్ట్ పెట్టింది.

డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ ఏ ప్రాజెక్ట్ కోసమూ అడ్వాన్స్ ఇవ్వలేదు. మాకు, దర్శకుడికి మధ్య వ్యాపారపరమైన ఒప్పందాలు జరగలేదు. ఏదైనా వార్తను ప్రచారం చేసే ముందు అందులో నిజానిజాలు తెలుసుకోవాలని కోరుతున్నాం. ఇలాంటి వార్తలను నమ్మొద్దని విజ్ఞప్తి చేస్తున్నాం అని నోట్ విడుదల చేసింది. తన సినిమాటిక్ యూనివర్స్‌కు సంబంధించి ప్రస్తుతం చాలా స్క్రిప్ట్‌లు సిద్ధమవుతున్నాయని.. తొలి ఫేజ్‌లో ఆరుగురు సూపర్ హీరోల సినిమాలు తీస్తామని గతంలో ప్రశాంత్ వర్మ తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే 'మహాకాళీ' , 'అధీర'లను ప్రకటించారు. ప్రశాంత్‌వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి ప్రతి ఏడాది ఒక సినిమా విడుదలవుతుందని ఆయన తెలిపారు.

## పెద్ది కొరియోగ్రాఫర్‌గా

# జానీ మాస్టర్

### రేప్ కేసు నిందితుడిని తీసుకోవడంపై రచ్చ

మైనర్ బాలికపై అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొని గతంలో జైలు జీవితం గడిపిన ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ రీఎంట్రీపై టాలీవుడ్‌లో పెద్ద దుమారం రేగుతోంది. ఆయన ప్రస్తుతం గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'పెద్ది'కి కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తుండగా అతడిని చిత్రబృందం నియమించడంపై నెట్టింట తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొని, పోక్సో చట్టం కింద అరెస్ట్ అయిన వ్యక్తికి మళ్లీ సినీ పరిశ్రమలో పెద్ద హీరో సినిమాలో పనిచేసే అవకాశం ఎలా ఇస్తారంటూ నెటిజన్లు, సినీ వర్గాలు తీవ్ర స్థాయిలో ప్రశ్నిస్తున్నాయి. సినిమా అనేది సమాజంపై బలంగా ప్రభావం చూపే మాధ్యమం. అటువంటి మాధ్యమంలో మహిళలపై నేరాలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొన్న వ్యక్తులను తిరిగి తీసుకోవడం ద్వారా టాలీవుడ్ ఎలాంటి సందేశం ఇవ్వదలుచుకుందని పెద్ది చిత్ర బృందంని పలువురు నిలదీస్తున్నారు. రామ్ చరణ్ వంటి అగ్ర హీరోలతో పాటు మైత్రీ మూవీ మేకర్స్ వంటి అగ్ర నిర్మాణ సంస్థలు నైతిక విలువలను మర్చిపోయి.. వివాదాస్పద వ్యక్తులకు పని కల్పించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. కేవలం ప్రతిభ ఉందనే కారణంతో తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొన్నవారిని ప్రోత్సహించడం సినీ పరిశ్రమ నైతికతను ప్రశ్నిస్తోందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. 'పెద్ది' వంటి పాన్ ఇండియా ప్రాజెక్టులో జానీ మాస్టర్‌కు అవకాశం ఇవ్వడం, టాలీవుడ్ పరిశ్రమలో 'విరీ టూ' ఉద్యమం స్ఫూర్తిని, మహిళా భద్రత పట్ల ఉన్న నిబద్ధతను నీరుగార్చిందని నెటిజన్లు సోషల్ విరీడియా వేదికగా తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.



Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
1 నవంబర్ 2025


# ఉత్తమ బోధనకు ఫ్యాకల్టీ శిక్షణ కీలకం

**ఏఐఎంఎస్ఆర్ డీన్ డా. అల్ఫ్రెడ్ జె. అగస్టిన్**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు, అక్టోబర్ 31:** వైద్య విద్యలో బోధన ప్రమాణాలను మరింత మెరుగుపర్చే దిశగా ది అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (ఏఐఎంఎస్ఆర్) మరో ముందడుగు వేసింది. ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లో భాగంగా "బ్లూ ప్రింటింగ్ ఇన్ హెల్త్ ప్రొఫెషనల్స్ ఎడ్యుకేషన్" పేరిట ప్రత్యేక వర్క్‌షాప్‌ను శుక్రవారం డాక్టర్ ప్రతాప్ సి. రెడ్డి నాలెడ్జ్ సెంటర్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐఎంఎస్ఆర్ డీన్ డాక్టర్ అల్ఫ్రెడ్ జె. అగస్టిన్ హాజరై వర్క్ షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% "ప్రతి విద్యాసంస్థ ఎదుగుదల అధ్యాపకుల నైపుణ్యాలపై ఆధారపడి ఉంటుంది. ఇలాంటి ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు బోధనలో సృజనాత్మకతను, అభ్యాసంలో నాణ్యతను పెంచుతాయి. నిరంతర శిక్షణా అనుభవం ద్వారా అధ్యాపకులు కొత్త బోధనా పద్ధతులను అవలంబించి, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించగలరు" అని పేర్కొన్నారు. రిసోర్స్ ఫ్యాకల్టీ డాక్టర్ సచిదానంద అదిగ మాట్లాడుతూ – "బ్లూ ప్రింటింగ్ అనేది బోధన, మూల్యాంకన మధ్య సమతౌల్యాన్ని నెలకొల్పే శాస్త్రీయ విధానం. ఇది బోధనలో స్పష్టతను, విద్యార్థుల అభ్యాసంలో నాణ్యతను పెంచుతుంది" అని తెలిపారు. ఈ విధానం మెడికల్ ఎడ్యుకేషన్‌లో నాణ్యతా ప్రమాణాలను మరింత పెంపొందిస్తుందని వివరించారు. ఈ వర్క్‌షాప్‌లో అసోసియేట్ డీన్స్ డాక్టర్ రమ్యా రామకృష్ణన్, డాక్టర్ ఉషా అదిగ, మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్, కరికులం కమిటీ సభ్యులు , వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా సాగిన ఐక్యత పరుగు కార్యక్రమం




- **జగిత్యాల లో జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా ఉత్సాహంగా సాగిన Run for Unity కార్యక్రమం**
- **జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్**

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు):** జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకొని Run for Unity (ఐక్యత పరుగు) కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి పోలీస్ అధికారులు, విద్యార్థులు, క్రీడాకారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మరియు యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయం వద్ద ప్రారంభమైన ఈ ఐక్యత పరుగు న్యూ బస్ స్టాండ్, ఆర్డీవో చౌరస్తా, ఓల్డ్ బస్ స్టాండ్ మీదుగా మినీ స్టేడియం వరకు కొనసాగింది. అలాగే, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా ఇదే తరహా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ం ""సర్దార్ పటేల్ గారు దేశాన్ని ఒకే తాటిపైకి తెచ్చిన ఐక్యత సూత్రధారి. ఆయన స్ఫూర్తితో మనమూ సమాజంలో ఐక్యత, సామరస్యం నెలకొల్పాలి అన్నారు. ప్రతి పౌరుడు దేశ సమగ్రతను కాపాడే బాధ్యతను తీసుకోవాలి" అన్నారు. Run for Unity కార్యక్రమం ద్వారా దేశ భక్తిని, ఐక్యతను ప్రజల్లో ,యువతలో జాతీయతా భావం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం" అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, జాతీయ స్ఫూర్తిని పెంపొందించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుంది" అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, ఎస్‌బీ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సైదులు, వేణు, సి.ఐ లు రవి, కరుణాకర్, అలాగే ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐక్యతా పరుగులో వెరిటాస్ సైనిక్ పాఠశాల విద్యార్థులు

- **రామచంద్రాపురం పోలీసుల ఆధ్వర్యంలో ఐక్యతా పరుగులో వెరిటాస్ సైనిక్ పాఠశాల విద్యార్థులు**
- **రామచంద్రాపురం లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.**



**నేటి సాక్షి :** వెరిటాస్ సైనిక స్కూల్, స్థానిక యువత, ప్రజలు 240 మంది విద్యార్థినీ విద్యార్థులతో , సిబ్బందితో ఐక్యతా పరుగును స్థానిక ఎస్సై భక్తవత్సలం పచ్చజెండా ఊపి ప్రారంభించారు పోలీస్ అమరవీరుల దినోత్సవ సందర్భంగా మండలం లో తిరుపతి ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం పోలీసుల ఆధ్వర్యంలో దేశ మాజీ ఉప ప్రధాని, దేశ మొట్టమొదటి హోం మంత్రి, ఉక్కుమనిషి, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు, ( జన్మదిన వేడుకలు) ఐక్యతా పరుగు, ప్రతిజ్ఞ, కార్యక్రమాలు నిర్వహించారు. స్వాతంత్ర్యం వచ్చాక భారతదేశానికి మొట్టమొదటి హోంమంత్రిగా సేవలందించిన సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ దేశ రక్షణ, సమగ్రత కోసం ఎంతో కృషి చేశారని ఎస్సై భక్తవత్సలం కొనియాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితమవుదామని పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మ దినాన్ని రాష్ట్రీయ ఏక్తా దివస్ గా జరుపుకుంటామని, విశాల భారతావనిని ఏకతాటిపై నడిపించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం మనకు ఆదర్శప్రాయమని, బ్రిటీషర్లు భారత్‌ను విడిచి వెళ్లాక దేశ రక్షణ, సమగ్రత కోసం ఆయన ఎంతో కృషి చేశారని, అందుకే ఆయనకు ఉక్కుమనిషి అనే గుర్తింపు వచ్చిందని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు అమోఘమని, స్ఫూర్తిదాయకమని, భిన్న జాతులు, భాషలు, భౌగోళిక పరిస్థితులు ఉన్నా భారత దేశాన్ని సమైక్యంగా ఉంచడానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. హోంమంత్రిగా శాంతిభద్రతలను పరిరక్షించి అసలైన లౌకిక దేశాన్ని పునర్నిర్మించారని ఎస్సై పేర్కొన్నారు. అనంతరం ఎస్సై భక్తవత్సలం పోలీస్ సిబ్బందిలో ఐక్యతాభావం పెంపొందేలా పోలీస్ సిబ్బంది, విద్యార్థులు మరియు ప్రజలు అందరిచే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కూడలి వద్ద మానవహారంగా నిలబడి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సి రాజశేఖర్, వెంకటేష్, మహేష్, రాజేష్, బాబు, ధనుంజయులు, సుధాకర్, స్థానిక యువత, ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐక్యతకు నిలువెత్తు సాక్ష్యం-సర్దార్ వల్లభాయ్ పటేల్



- **సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన మాజీ కౌన్సిలర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ACS రాజు.**

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ -(పూరెళ్ల బాపు) :** భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో ఈ రోజు వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత దేశానికి చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు, భారత దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన కృషిని శ్లాఘించారు. అంతే కాకుండా ఐక్యతకు నిలువెత్తు సాక్ష్యంగా నిలిచిన ఆయన వ్యక్తిత్వానికి ప్రతీకగా స్వతంత్ర భారతావని రూపశిల్పిగా, రైతుల అభ్యున్నతికి పాటుబడిన వ్యక్తిగా ఆయన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా గుర్తుండిపోతారన్నారు. 550 సంస్థానాలను విలీనం చేసి ఐక్యభారతాన్ని నిర్మించిన ఘనత పటేల్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ACS రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిన పెల్లి కాశీనాదం, చిట్ల గంగాధర్, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, నరేందుల శ్రీనివాస్, అడ్వకేట్ మ్యాదరి అశోక్, వేముల దేవరజం, బండారి మల్లికార్జున్ , కొత్తకొండ బాలన్న, చంద రవీందర్ రావు , రాజేశ్వర్ రావు, ఎడమల వెంకన్న, బొందుకూరి శ్రీనివాస్, కృష్ణ, ప్రవీణ్, గాడసు భుమన్నా, సిరిపురం గంగారాం , మ్యాదరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు పోలీసువారి ఆధ్వర్యంలో సమైక్యత ర్యాలీ




**నేటి సాక్షి, చిలుకూరు :** జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా చిలుకూరు మండల కేంద్రంలో ర్యాలీకి ముఖ్య అతిథులుగా వచ్చిన .ఎమ్మార్వో. ధ్రువ కుమార్ ర్యాలీని ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో. ఎంపీడీవో గిరిబాబు ఎస్ఐ సురేష్ రెడ్డి. సిబ్బందితోపాటు వివిధ గ్రామాల విద్యార్థులు గ్రామ పెద్దలు నాయకులు అందరూ పాల్గొని ర్యాలీని విజయవంతం చేయడం జరిగింది...

# లంచాలు ఇచ్చుకో -అదనపు అంతస్థులు వేసుకో



**నేటి సాక్షి ప్రతినిధి. (శివకుమార్ ) అక్టోబర్ 31:** రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట్ మండలం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోకి వచ్చే హరితవనం కాలనీలో అక్రమ అదనపు అంతస్థుల దర్జాగా నిర్మిస్తున్న ఓ బిల్డర్. దీనికి జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయం నుండి అనుమతులున్నాయని సదరు వ్యక్తి చెప్పడం విస్మయానికి గురిచేస్తుంది. అధికారులను మచ్చిక చేసుకుని అక్రమ అదనపు అంతస్థులను యాదేచ్ఛగా నిర్మిస్తున్నారు. లంచాల ఉభిలో చుక్కని అదనపు అంతస్థులు నిర్మించు కునేందుకు జోనల్ అధికారులు సంపూర్ణ మద్దతుగా ఇస్తున్నారని బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికి ఇప్పటికైనా ఈ అదనపు అంతస్తులపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకొవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అభినందనల వెల్లువ..!

**చంద్రగిరి నియోజక వర్గం నేతలు ఘన సత్కారం**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి రూరల్ :** రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డికి అభినందనలు వెల్లు వెత్తుతున్నాయి. చంద్రగిరి నియోజక వర్గం పరిధిలోని పార్టీ నేతలు,



యువకులు, విద్యార్థి విభాగం నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఘనంగా సత్కరిస్తున్నారు. అందులో భాగంగా తిరుపతి రూరల్ తుమ్మలగుంట గ్రామంలోని చెవిరెడ్డి నివాసం వద్దకు శుక్రవారం చేరుకున్న రామచంద్రాపురం మండలానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు వల్లేటి భాను కుమార్ రెడ్డి,నాదెండ్ల గోపి నాథ్ చౌదరి, చిరంజీవి నాయుడు, ఓబుల్ రెడ్డి,ఇరగరెడ్డి, కేశవులు రెడ్డి, రమేష్ లు తమ అభిమానాన్ని చాటుకునేందుకు వచ్చి గజ మాలలతో సత్కరించారు.

# నేడు మరికల్ లో చేప పిల్లల విడుదల



**నేటి సాక్షి,నారాయణపేట అక్టోబర్ 31 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని మరికల్ పెద్ద చెరువులో ఆధ్వర్యంలో చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నారాయణపేట జిల్లా మత్స్య కార్మికుల సంఘం నాయకులు కాని గంటి నారాయణ మరికల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. మరికల్, మండల లో ని చుట్టుపక్కల గ్రామాల మత్స్యకారులు మరికల్ పెద్ద చెరువు దగ్గరికి రావాలని ఆయన కోరారు. చేప పిల్లల విడుదల కార్యక్రమానికి నారాయణపేట జిల్లా మత్స్యకారులు, నాయకులు అధికారులు పాల్గొంటారని ఆయన వివరించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
10
శనివారం
1 నవంబర్ 2025

# ఇందిరా గాంధీ వర్ధంతి సందర్బంగా నివాళులు

- ఇందిరా గాంధీ వర్ధంతి సందర్బంగా నివాళులు అర్పించిన - ఎం ఎల్ ఏ డాక్టర్ సంజయ్ కుమార్



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** విప్లవాత్మక సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న శ్రీమతి ఇందిరా గాంధీ గారి వర్ధంతి సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వారి చిత్ర పటానికి పూలు సమర్పించి ఘన నివాళులు అర్పించి,భారతదేశాన్ని ఏకతాటిపైన నిలిపిన ధీశాలి, మాజీ ఉప ప్రధాని, ఉక్కు మనిషి, భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలు సమర్పించి ఘన నివాళులు అర్పించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో నాయకులు గిరి నాగభూషణం, కోల శ్రీనివాస్, రవీందర్ రావు,ఏనుగు మల్లారెడ్డి, నక్కల రవీందర్ రెడ్డి ,రాజిరెడ్డి ,శేఖర్ గౌడ్ ,చెట్పల్లి సుధాకర్, రామ్మోహన్ రావు, శ్రీనివాస్ రెడ్డి ,మహేశ్వర రావు, ముత్తన్న, మల్లన్న, గంగారెడ్డి, కత్రోజ్ గిరి,రంగు మహేష్, రాజేశ్వర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, బోనగిరి నారాయణ,చాంద్ పాషా, సత్తన్న, ఫిరోజ్ ,స్వామి,రాజు, క్రాంతి,తదితరులు పాల్గొన్నారు.

# మాత మాణిక్యేశ్వరి మాత పై ఆరోపణలు చేయడం సమంజసం కాదు



- శ్రీశ్రీశ్రీ మాత మాణిక్యేశ్వరి మాత పై ఆరోపణలు చేయడం సమంజసం కాదు
- ఆరోపణలు చేస్తే దశలవారీగా ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తాం.....
- మాధవరం మాణిక్యేశ్వరి మాత భక్తుడు గ్రామ మాజీ సర్పంచ్ రాజులయ్య....

**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 31 :** శ్రీశ్రీశ్రీ మాతా మాణిక్యేశ్వరి ఎవరైనా తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేదే కాదని మాతా మానికేశ్వరి మాత భక్తుడు, మాజీ సర్పంచ్ రాజులయ్య హెచ్చరించారు. నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ మాణిక్యేశ్వరి మాత దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని నల్లగొండ కు చెందిన ఇద్దరు వ్యక్తులు శ్రీ శ్రీ మాతా మాణిక్యేశ్వరి మాత పై అసత్యపు ప్రచారాలు చేయడం సమంజసం కాదన్నారు. మాతా మాణిక్యేశ్వరి మాత కు సంబంధించిన భూములు తెలంగాణ కర్ణాటక రాష్ట్రంలో భూములు ఉన్నాయన్నారు . మాతామానికేశ్వరి ట్రస్ట్ సభ్యులే కాపాడుకుంటూ వస్తున్నారని ఆయన గుర్తు చేశారు. కొందరు మాతా మాణిక్యేశ్వరి మాత పై అసత్యపు ప్రచారాలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ శుక్రవారం మరికల్ పోలీస్ స్టేషన్లో మాణిక్యేశ్వరి మాత ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు కనకప్ప, ఆంజనేయులు వెంకటన్న మొగులన్న, పుణ్యశీల, కాటప్ప, బాలమ్మ, కురువ పెద్ద కట్టప్ప, యాదయ్య, చిన్న కట్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

- మరికల్ లో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ....
- నారాయణపేట జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి......



**నేటి సాక్షి, నారాయణపేట,అక్టోబర్ 31 :** నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో శుక్రవారం ఇందిరా గాంధీ కూడలిలో ఇంద్ర గాంధీ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు, ముందుగా ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.. ఈ విషయమై జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో ఇంద్ర గాంధీ పాలనలోనే బీద బడుగు బలహీన వర్గాలకు ఇల్లు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు . నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మళ్లీ ఇందిరమ్మ ఇల్లు ప్రతి గ్రామంలో ఇవ్వడం జరిగిందని ఆయన గుర్తు చేశారు ఈ విషయమై ఇంద్ర గాంధీ గురించి మాట్లాడుతూ,భారత రాజకీయాల్లో అద్భుతమైన వ్యక్తిత్వం అని ఇందిరా గాంధీని ఇప్పటికీ ప్రశంసిస్తారని. ఇందిరాగాంధీ జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని చేధించడంలో బిజీగా ఉండేవారు అని అన్నారు. నేడు ఇందిరా. అనంతరం ఐదు నిమిషాలు మౌనం పాటించి ఆమెకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, గొల్ల కృష్ణయ్య, పట్టణ అధ్యక్షులు కంచరి హరీష్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య , కొత్తపల్లి మాజీ సర్పంచ్ రాజు, రామకృష్ణారెడ్డి, పోలమోని రామకృష్ణ, కాటే కొండ ఆంజనేయులు, జంగిడి జంగిడి రవి, జంగిడి శ్రీనివాసులు, దామోదర్ రెడ్డి, పెంట మీద రాఘవేందర్, రఘు టైసన్, గూబ చెన్నయ్య, జి. గోవర్ధన్, అల్లా బకాష్, గొల్ల ఆంజనేయులు, గొల్ల రాజు, మంగలి రఘు, తదితరులు పాల్గొన్నారు.

# లక్షలాది మందితో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ



- భాగ్యనగరంలో నవంబర్ 1 న లక్షలాది మందితో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ
- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కొరపాక అంజి మాదిగ

**నేటి సాక్షి ఉప్పల్, అక్టోబర్ 31 :** దేశ రాజధానిలో అత్యున్నత న్యాయవ్యవస్థైన సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి జరిగితే ఇప్పటికీ కేసులు నమోదు చేయకపోవడాన్ని నిరసిస్తూ నవంబర్ 1 న ఛలో హైదరాబాద్ పేరుతో లక్షలాది మందితో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తున్నామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కొరపాక అంజి మాదిగ అన్నారు.మీడియా సమావేశంలో మాట్లాడుతూ సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుందని అన్నారు. ఈ దాడి జరిగి 18 రోజుల గడుస్తున్నా ఇప్పటికీ కేసు నమోదు చేయకపోవడం దారుణమని అన్నారు. జస్టిస్ గవాయ్ స్థానంలో ఉన్నత కులాలకు చెందిన జడ్జీ ఉంటే కేసు నమోదు చేయడంలో ఇలా నిర్లక్ష్యం చేసి ఉండే వారా? అని ప్రశ్నించారు.అందుకే జస్టిస్ బిఆర్ గవాయ్ మీద జరిగిన దాడి దళితులపైన జరిగిన దాడిగా చూస్తున్నామని అన్నారు.దళితులు ఎంత ఉన్నత స్థానానికి కష్టపడి ఎదిగినా కుల రక్కసి వెంటాడుతుందని అన్నారు.అందుకే గవాయిపై దాడి ఘటనను నిరసిస్తూ జాతీయ స్థాయిలో దళితుల ఆత్మగౌరవ పోరాటం చేపడుతున్నామని అన్నారు. గవాయ్ పైన జరిగిన దాడి వల్ల దేశంలో ఉన్న దళితుల హృదయాలు తీవ్ర ఆవేదనకు గురయ్యాయని అన్నారు.కానీ 18 రోజులుగా ఎదురు చూస్తున్నా నేటికీ న్యాయం జరగలేదని, కనుకనే ఉద్యమానికి పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. తక్షణమే దాడి ఘటన మీద కేసు నమోదు చేయాలి.నిందితుడిని అరెస్టు చేసి జైలులో పెట్టాలి.అలాగే ఈ ఘటన మీద సుప్రీం కోర్టు రిటైర్డు జడ్జీ చేత విచారణ జరిపించి దీని వెనుక ఉన్న శక్తులను గుర్తించాలి.ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా సహించేది లేదని అన్నారు.చీఫ్ జస్టిస్ పై జరిగిన దాడి విషయంలో న్యాయాన్ని కోరుతూ నవంబర్ 1 న లక్షలాది మందితో ఛలో హైదరాబాద్ పేరుతో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తామని, ఈ ర్యాలీలో ఆత్మగౌరవంతో జీవించాలని కోరుకునే దళిత ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తిప్పారపు లక్ష్మణ్ మాదిగ. జిల్లా ఇన్చార్జ్ కేశపాక రామ్ చందర్ మాదిగ, ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి ఎమ్మార్పీఎస్ నాచారం నాయకులు ఏర్పుల నర్సింగరావు మాదిగ, పొన్నాల మహేందర్ మాదిగ, ఏళ్ల సంతోష్ మాదిగ ,కొరపాక యోగేష్ మాదిగ, కుమార్ మాదిగ, చింత మధు మాదిగ,సుమన్ మాదిగ ,తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ సెంటర్ ను విద్యార్థులు ఉపయోగించుకోవాలి

**ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** కర్లపాలెం మండలం లో 20 గ్రామ పంచాయతీ లలో 4 ఆధార్ సెంటర్ల యాజలి,గణపవరం, పాతనదయపాలెం, సమ్మెటవారిపాలెం గ్రామాలలో ఉండగా సచివాలయం సిబ్బంది మారడంతో 3 లాగిన్ అవ్వడం లేదని ఒక్క సమ్మెటవారిపాలెం పంచాయతీ లో మాత్రమే పనిచేస్తున్నట్లు ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు తెలిపారు. విద్యార్థులకు ఆధార్ అప్డేట్ లు ఉన్నందున మండల పరిషత్ కార్యాలయంలో ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు దీనిని ముఖ్యంగా 10 వ తరగతి విద్యార్థులు ఉపయోగించుకోవాలని కోరారు.

# పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా గణేష్



**నేటి సాక్షి ఉప్పల్ అక్టోబర్ 31:** పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలు అక్టోబర్ 28 29 30 తేదీలలో వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగినవి ఈ రాష్ట్ర మహాసభలలోపి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కందుకూరి గణేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది గణేష్ మాట్లాడుతూ శాస్త్రీయ విద్య సాధన కోసం పోరాటం చేస్తారని సమ సమాజం కోసం దోపిడి పీడన అనిచివేత లేని మహోన్నత విలువలు కలిగిన సమాజం కావాలని కులమత బేధాలు లేకుండా అందరికీ సమానమైన విద్య అందే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలని రియంబర్స్మెంట్స్ స్కాలర్షిప్లు విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు

# పి డి ఎస్ యూ తెలంగాణ రాష్ట్ర కోశాధికారి గా మందుల సైదులు



**నేటి సాక్షి ఉప్పల్ అక్టోబర్ 31:** ఈ నేల 28,29,30, తేదీ లో 3రోజుల పాటు పి డి ఎస్ యూ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించుకోడం జరిగింది మహాసభ అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది రాష్ట్ర నూతన కమిటీ ని పి డి ఎస్ యూజాతీయ నాయకులు విజయ్ కన్నా ప్రకటించరు నూతన రాష్ట్ర కమిటీ లో తెలంగాణా రాష్ట్ర కోశాధికారి మందుల సైదులు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మందుల సైదులు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలన్నారు విద్య రంగ సమస్యలపై విద్యార్థుల హక్కులకై కృషి చేస్తానని అన్నారు.

# రన్ ఫర్ యూనిటీ...

**సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి 150వ (ఏక్తాదివాస్) సందర్భంగా "రన్ ఫర్ యూనిటీ" 2 కె రన్ నిర్వహించిన చందుర్తి పోలీస్...**




**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** భారత ఐక్యతా స్ఫూర్తికి, ప్రజల్లో జాతీయ ఐక్యత సామరస్యం, దేశభక్తి భావం పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యమని సర్దార్ వల్లభభాయి పటేల్ 150వ జయంతి (ఏక్తాదివాస్) పురస్కరించుకొని శుక్రవారం రాజన్న సిరిసిల్ల ఎస్పి మహేష్ బి గీతే ఆదేశాల మేరకు చందుర్తి మండల కేంద్రంలో చందుర్తి ఎస్సై జే రమేష్ ఆధ్వర్యంలో బస్టాండ్ నుండి అమరవీరుల స్థూపం, అంబేద్కర్ చౌరస్త మీదుగా 2కె రన్ ను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు అథ్లెట్స్, యువకులు, 108 సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# నాణ్యమైన భోజనాలు అందించడం సాధ్యం కాదు

- మెనూ చార్జీలు పెంచకుండా నాణ్యమైన భోజనాలు అందించడం సాధ్యం కాదు- ఏఐటీ యుసి
- ఒకటే కూరకు డబ్బులు చెల్లించి, రెండు కూరలు తయారు చేయాలని, అధికారులు ఒత్తిడిచేయడం సమంజసం కాదు




**నేటి సాక్షి జగిత్యాల (పూరెళ్ల బాపు) :** ఈరోజు ఏఐటీయూసీ అనుబంధ, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్, రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా, జగిత్యాల జిల్లాలోని మధ్యాహ్న భోజన వంట జగిత్యాల కార్మికులు,జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముట్టడించి,ధర్నా నిర్వహించారు.ఇన్చార్జి జగిత్యాల జిల్లా విద్యాధికారి కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్. జగిత్యాల జిల్లా మధ్యాహ్న భోజనం ఇంచార్జ్ వెన్న మహేష్ ప్రధానమాట్లాడుతూ 24 సంవత్సరాలుగా మధ్యాహ్న భోజన పథకంలో వంట కార్మికులుగా పనిచేస్తూ, విద్యార్థులకు నాణ్యమైన భోజనాలు అందిస్తూ, ఆ వంట బిల్లులు,వేతనాలు 9 నెలలు పెండింగులో ఉంటే కార్మికులు ఎలా పనిచేస్తారు అన్నారు, ప్రభుత్వ ఉద్యోగులకు ఒక్క నెల వేతనం కొంచెం అలస్యం అయినా ఎన్నో ఇబ్బందులు పడే పరిస్థితులలో వంట కార్మికులు ఎలా వంటలు చేస్తారు అన్నారు.ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, మంత్రులు, ఈ విషయాన్ని చాలా ఈజీగా తీసుకోవడం ఎంతవరకు సమంజసం అన్నారు.దానితోపాటు ఒకటే కూరకు డబ్బులు చెల్లిస్తూ, రెండు కూరలు తయారు చేయాలని పాఠశాల విద్యాశాఖ అధికారులు ఒత్తిడి చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు.గత ప్రభుత్వం చివరలో ప్రవేశపెట్టిన అల్పాహారం బిల్లులు పది నెలలుగా చెల్లించకపోతే కార్మికులు ఎలా తట్టుకుంటారు అన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలోకి రాగానే రూ, 10,000 ఇస్తామని ప్రకటించి,నేటికీ అమలు చేయడం లేదు అన్నారు.మెనూ చార్జీలు ప్రభుత్వం ఇస్తున్న వాటికి, మార్కెట్లో లభిస్తున్న ధరలకు ఏమాత్రం సరిపోయే పరిస్థితులు లేనప్పుడు కార్మికులు అప్పుల పాలుకావలసి వస్తుంది అన్నారు.కార్మికులను కొంతమంది ప్రధానోపాధ్యాయులు, చోటామోటా నాయకులు మెనూప్రకారం వంటలు చేస్తేనే ఉండండి లేకుంటే ఊరుకోండి మరొకరితో వండిస్తామని బెదిరింపులు గురి చేస్తున్నారు.ఇది ఎంతవరకు సమంజసం అన్నారు,, కనుక ప్రభుత్వం మెనూ చార్జీలు ప్రతి విద్యార్థికి 25 రూపాయలైనా చెల్లించాలి, లేదంటే సరుకులు మొత్తం ప్రభుత్వమే సరఫరా చేయాలిని డిమాండ్ చేశారు.ఇన్ని ఇబ్బందులలో మరొక కొత్త పథకం రాగిజావ, రాగి జావా తయారు చేయడానికి ఒక పిల్లవాడికి రెండు రూపాయలు ఇవ్వవలసింది పోయి, కేవలం 25 పైసలు చెల్లిస్తే ఎలా తయారు చేస్తారు అన్నారు. కనుక సమస్యలన్నీ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేదంటే ఈ నెల 12వ తేదీన చలో హైదరాబాద్ కమిషరన్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు AITUC జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు కార్యదర్శి ముఖరం మాడిశెట్టి కిరణ్. హనుమంతు. గుగ్గిళ్ళ శారద. సరస్వతి. షంషేర్. అంకుష్. రాధా. పద్మ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సిఎం సహాయనిధి ఒక వరం



- 84 మంది కి లబ్బిదారులకు సీయం సహాయ నిధి నుండి - రూ. 46,01,179/- విలువ గల చెక్కులు పంపిణీ
- పంపిణీ చేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యేవేగేశన నరేంద్ర వర్మ రాజు

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల టౌన్) :** నిరుపేదలకు సిఎం సహాయానిధి ఒక వరం అని బాపట్ల శాసన సభ్యులు నరేంద్ర వర్మ అన్నారు.బాపట్ల పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గంలో అర్హులైన 84 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన చెక్కులను లబ్ధిదారులకు అందజేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజా సమస్యలు త్వరగతిన పరిష్కరిస్తూ, ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తుందని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా బాధిత కుటుంబాలకు, నిరుపేద కుటుంబాలకు సీయం సహాయ నిధి అందజేసి కూటమి ప్రభుత్వం వారికి ఆపదలో అండగానిలుస్తుందని అన్నారు. వైద్య ఖర్చులు భరించలేని కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మద్దతు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తామని,అర్హులైన మధ్యతరగతి పేద కుటుంబాలు సీయం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగలరని ఈ సందర్భంగా తెలియజేశారు. మరింత మందికి ఈ సహాయం అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మండల అధ్యక్షులు, కర్లపాలెం మండల పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# భారీస్థాయిలో బాపట్లలో భారత్ ఏక్తా ర్యాలీ అత్యద్భుతం

- రాష్ట్ర మాజీ సైనిక సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు




**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (బాపట్ల టౌన్) :** బాపట్ల పట్టణంలో శ్రీ ఛత్రపతి శివాజీ స్మారక సేవా సమితి వారి ఆధ్వర్యంలో భారీస్థాయిలో భారత్ ఏక్తా ర్యాలీ లో కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు పాల్గొన్నారు. బాపట్ల పట్టణం లో ఇంత పెద్ద ఎత్తున భారతదేశ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150 వ జయంతి సందర్భంగా భారీస్థాయిలో భారత్ ఏక్తా ర్యాలీ నిర్వహించటం సంతోషదాయకం అని రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. బాపట్ల పట్టణం లోని మున్సిపల్ హై స్కూల్ నుండి టౌన్ హాల్ వరకు జరిగిన ర్యాలీని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రారంభించగా, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సమాజసేవకులు, అనేక పాఠశాలల విద్యార్ధిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బాపట్ల పట్టణంలో భారత్ ఏక్తా ర్యాలీ సందర్భంగా తిరంగా జెండాలు చేతబూని, భారత్ మాతకు జై నినాదాలతో హోరెత్తించారు. టౌన్ హాల్ ప్రాంగణంలో జరిగిన సభలో బీజేపీ బాపట్ల జిల్లా అధ్యక్షులు బంగారు బాబు తోపాటు పలువురు వక్తలు ప్రసంగించారు. రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా విడివిడిగా ఉన్న అనేక సంస్థానాలను భారతదేశంలో కలపటం వలన భారతదేశ సమైక్యతను కాపాడటంలో ప్రముఖ పాత్ర పోషించిన స్వాతంత్ర్య సమరయోధుడు ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని భారత్ ఏక్తా దివస్ గా జరుపుకుంటారు అని తెలియ జేసి, భారతీయులు అందరికి శుభా కాంక్షలు తెలియ జేశారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బంగారు బాబు, ప్రముఖ బీజేపీ నాయకులు మోహన్ గౌడ్, తిలక్, కోట్రా శివరామకృష్ణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరాజు, శర్మ, బాపట్ల మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణారావు, జాయింట్ సెక్రెటరీ పీటా సారధి, సీనియర్ మాజీ సైనికులు డి వెంకటేశ్వర్లు, పసుపులేటి ప్రసాద్ మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

# కట్టుపల్లి బుజ్జమ్మ కు మృతదేహానికి ఘన నివాళులు


నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** కర్లపాలెం మండల పరిధిలోని యాజలి గ్రామంలో ఆకస్మికంగా మృతి చెందిన నాలుగో వార్డ్ మెంబర్ కట్టుపల్లి ఏసుమణిమ అత్త కట్టుపల్లి బుజ్జి మృతదేహానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేరాల వెంకట సురేష్ గాన నివాళు లర్పించారు. బుజ్జమ్మ మృతికి గల కారణాలను ఆమె కుమారుడు సుబ్బారావును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక మంచి కార్యకర్తను కోల్పోయింది అన్నారు. నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోన రఘుపతి బుజ్జమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసినట్లు తెలిపారు. అనంతరం మృతురాలి కుమారుడు సుబ్బారావుకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. వారి కుటుంబానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొంతు కోలు ఏ కాబు, ఏపూరి ఏసుబాబు, బంగారయ్య, మాజీ సర్పంచ్ ఏపూరి పురుషోత్తం చౌదరి గాలిమార్క్ ఇసాక్ బొలిమేర శశి మద్దాల జాన్ గాలి గాబ్రియల్ తదితరులు పాల్గొన్నారు.

# పి.ఆర్.టి.యు సోషల్ మీడియా రాష్ట్ర కమిటీ సభ్యుడిగా లక్ష్మీనారాయణ



**నేటి సాక్షి(కరీంనగర్) :** ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ సోషల్ మీడియా రాష్ట్ర కమిటీ సభ్యుడుగా కరీంనగర్ జిల్లాకు చెందిన వేముల లక్ష్మీనారాయణ నియమించినట్టు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దామోదర్ రెడ్డి బిక్షం గౌడ్ గార్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా వేముల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి సోషల్ మీడియా రాష్ట్ర కమిటీలో స్థానం కల్పించినందుకు రాష్ట్ర బాధ్యులకు, మరియు దాని నియామకానికి సహకరించిన మండల జిల్లా రాష్ట్ర బాధ్యులు మరియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అయిలేని కరుణాకర్ రెడ్డి మర్రి జైపాల్ రెడ్డి గార్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘ పటిష్టతకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, ఉపాధ్యాయుల సేవలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. PRTU TS కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంఘ భవనంలో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించనైనది. సన్మాన కార్యక్రమంలో పత్రిక సంపాదక సభ్యులు అబ్దుల్ జమీల్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, నాగేశ్వర్ రావు, మండల జిల్లా రాష్ట్ర బాధ్యులు తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన...

**మాజీ ఎమ్మెల్యే సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి**



**నేటి సాక్షి గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** బద్దిపడగ గీత రాజారెడ్డి కుమార్తె సాహితి రేవంత్ రెడ్డిల వివాహం మన పామ్ రిసార్ట్ లో అంగరంగ వైభవంగా జరిగింది వివాహానికి కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ రావు మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ తన్నీరు శరత్ రావు వధూవరులను ఆశీర్వదించారు ఈ వివాహానికి టి యు డబ్ల్యూ జే ( ఐ జే యు ) గన్నేరువరం ప్రెస్ క్లబ్ సభ్యులు బుర్ర అంజయ్య గౌడ్, బుర్ర కోటేష్ గౌడ్ బుర్ర రాజ్ కోటి గౌడ్ మరియు బుర్ర రమణాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మైక్రో బయాలజీ విభాగంలో వెంకటాపూర్ వాసికి డాక్టరేట్



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన అనుమల్ల మహేష్ కు ఉస్మానియా యూనివర్సిటీ, మైక్రో బయాలజీ డిపార్ట్మెంట్ నుండి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. అనుమల్ల మహేష్ హైదారాబాద్ లోని సిఎస్ఐఆర్, సిసిఎంబి లో సీనియర్ టెక్నికల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన సూక్ష్మ జీవ విజ్ఞాన శాస్త్రం నుండి డాక్టరేట్ అందుకున్నట్లు తన తండ్రి విద్యుత్ శాఖ రిటైర్డ్ లైన్ ఇన్స్పెక్టర్ అనుమల్ల నాగయ్య గురువారం తెలిపారు. "ఐచిప్ సపోర్టెడ్ ఐసోలేషన్ ఐడెంటిఫికేషన్ ఆఫ్ నావెల్ తెరాపిటిక్ మైక్రోబ్స్ టు ట్రీట్ హైపర్ యూరిసెమియా" అను అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించినందుకు ఈ అవార్డు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అనుమల్ల మహేష్ ను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తోటి ఉద్యోగులు వెంకటాపూర్ గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

# రాష్ట్ర స్థాయికి పోటీలకు ఎంపికైన విద్యార్థిని జి .పూజ.



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి అక్టోబర్ 31 :** చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని ఆరు మండలలో ఉపన్యాసం. వ్యాసరచన క్విజ్ పోటీలలో ఎంపికైన విద్యార్థులకు నియోజకవర్గ స్థాయి పోటీలను ఇన్చార్జి ఎంఈఓ నటరాజ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు . నియోజకవర్గస్థాయి పోటీలలో చౌడేపల్లి మండలం మర్రిమాకులపల్లి గ్రామంజిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న జీ. పూజ, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఇంచార్జ్ ఎంఈఓ నటరాజ్ శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు ఓ ప్రకటనలో తెలిపారు రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థిని జి పూజ,ను ఉపాధ్యాయులు అభినందించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


## మరికల్ లో సర్వే " 1"లో భూ సర్వే

మరికల్ మండలం సర్వే అధికారి కృష్ణయ్య.....



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 31 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని సర్వే నంబర్ ఒకటిలో ఉన్న భూముల సర్వేలను మరికల్ మండల సర్వే అధికారి కృష్ణయ్య ఆధ్వర్యం లో శుక్రవారం భూ సర్వే చేశారు. సర్వేనెంబర్1 లో ఉన్న దుకాణాలు, డబ్బాలు, తదితర పూర్తి వివరాలను నారాయణపేట జిల్లా కలెక్టర్కు పూర్తి నివేదికను అందజేయడం జరుగుతుందని మండల సర్వే అధికారి కృష్ణయ్య వివరించారు. ఈ సర్వే కార్యక్రమంలో అసిస్టెంట్ సర్వేర్లు ఆంజనేయులు, అబ్బాస్, రమేష్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేరం చేస్తే శిక్ష తప్పదు-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్




**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :**గడిచిన పది నెలల్లో 103 కేసుల్లో నిందితులుగా ఉన్న 124 మందికి జైలు శిక్షలు విధించడం జరిగింది.నిందితులకు శిక్ష పడే విధంగా కృషి చేసిన పి పి లను అభినందించి ప్రశంసా పత్రాలు అందజేసిన ఎస్పీ అశోక్ కుమార్.కోర్టు కేసుల్లో నేరస్తులకు శిక్ష పడేలా చేయడం, శిక్షల శాతాన్ని పెంచడం ద్వారా,సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చని సూచించారు. ఈరోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కోర్టు కేసులకు సంబంధించిన కేసుల్లో నిందితులకు శిక్షల పడేలా కృషి చేసిన, పీపీ లను అభినదించి శాలువలతో సన్మాచ్చి ప్రశంస పత్రాలను అందజేశారు.

## పెద్దపులి నాగారం గ్రామంలో రోడ్డు ప్రమాదం

విచారణ చేపట్టిన మహేశ్వరం ఎస్సై ప్రసాద్



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 31:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం దీనిపై మహేశ్వరం ఎస్సై మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. ఉదయం.. ఏడు గంటల నుండి 8 గంటల మధ్యలో.. ఆటో కారు ఢీకొనడం జరిగింది.. దీనిపై మహేశ్వరం ఎస్సై ప్రసాద్ విచారణ చేపట్టాడు పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు బూర్గుల రాజు మాట్లాడుతూ.. అతివేగమే ప్రమాదానికి గురిచేసిందని.. గ్రామంలో స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడంతో.. వాహనదారులు స్పీడ్ గా వెళ్లి ప్రమాదాలకు గురవుతున్నారని తెలియజేయడం జరిగింది అదేవిధంగా. గ్రామంలో బస్ స్టాప్ దగ్గర.. మహేశ్వరం సైడ్ వెళ్లే.. దారిలో ఆటోలు పార్కు చేయడం జరుగుతుంది అదేవిధంగా శంషాబాద్ వెళ్లే రూటు మార్గాన.. ఆటోలు నిలబెట్టడంతో.. ప్రజలు బస్సు ఎక్కాలంటే.. వాటిని దాటుకొని ముందుకు రావాల్సిన పరిస్థితి వస్తుందని తెలియజేశారు.. అదే క్రమంలో.. వాహనదారులు స్పీడు వెళ్లేటప్పుడు. స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడం వలన కొంతమంది బైక్ నుండి కింద పడిపోవడం.. ఇలాంటి యాక్సిడెంట్లు గ్రామంలో ఎక్కువగా అవుతున్నాయని మాజీ వార్డు సభ్యులు బూర్గుల రాజు తెలియజేయడం జరిగింది

## సెల్ ఫోన్ లు అప్పగింత.



**నేటి సాక్షి - లక్షెట్టిపేట(రేగుంట ప్రసాద్)అక్టోబర్ 31:** పట్టణానికి చెందిన లక్ష్మీ, అజయ్ లు కొంతకాలం క్రితం తమ ఫోన్ లు పోయాయని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారని ఎస్సై సురేష్ శుక్రవారం సాయంత్రం తెలిపారు. బజార్ ఏరియాలో మిస్ అయినా ఫోన్లను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ట్రేస్ చేసి, మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసినట్లు పేర్కొన్నారు. తమ ఫోన్ లు దొరకడంలో సహాయపడిన పోలీసులకు బాధితులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సురేష్, సిబ్బంది ఉన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర ఐక్యతా దినోత్సవం



**నేటి సాక్షి తిరుపతి బాదూరు బాల) వెదురుకుప్పం :** డాక్టర్ వైయస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర ఐక్యత దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, అధికారులు పాల్గొని దేశంలో ఐక్యత, సౌభ్రాంతి, ప్రగతి విలువలను ప్రసారం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.అన్నపూర్ణ శారద పాల్గొని, దేశ భక్తి, బంధుత్వ భావాలు, ప్రేమను పెంపొందించుకునేలా మహత్తరమైన సందేశాలు ఇచ్చారు. విద్యార్థులచే పలు పాటలు, స్వచ్ఛంద నృత్యాలు, గీతాలు ప్రదర్శించబడ్డాయి, వీటితో పాటు దేశ విభజన గురించి, మన సంస్కృతిని పరిరక్షించాల్సిన అవసరం గురించి చర్చలూ జరిగాయి ప్రసంగాలు, విద్యార్థి కవితలు, స్ఫూర్తిదాయక కార్యక్రమాలతో ఈ వేడుక సమర్థవంతంగా ముగిసింది, ప్రజలు దేశభక్తిని పరిమళపరచి సౌభ్రాంతిని అభివృద్ధి చేసేందుకు ఇది ఉంది సందేశాన్నిచ్చింది. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి.వెంకటేష్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ సి.మంగళ గౌరీ మాట్లాడుతూ ఈ ఏడాది, ఈ ప్రత్యేక దినోత్సవం ద్వారా గ్రామీణ, శిఫారసు ప్రాంతాల నుండి విద్యార్థుల్లో దేశభక్తి, ఏకబైట, సౌభ్రాంతి భావాలు గాఢంగా పెరిగాయి, అందరూ సత్సంగాన్ని, సాంస్కృతిక విలువలను ప్రతిబింబిస్తూ, దేశాభిమానాన్ని పునరుద్ధరించేలా సందర్భంగా ఈ కార్యక్రమం ఘనసంజీవనంగా ముగిసింది... చివరగా కళాశాల నుండి ర్యాలీగా భారతం మిట్ట సర్కిల్ వరకు వెళ్లి రాష్ట్ర ఐక్యత దినోత్సవం గురించి మానవహారం నిర్వహించారు

# పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి

- వరి కంకులు నీటిలో తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- వ్యవసాయ అధికారి రుషేంద్ర మణి



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** తుపాన్ ప్రభావంతో అకాల వర్షాలతో నెలకొరిగిన, నష్టపోయిన పంటపొలాలను దామరచర్ల మండల వ్యవసాయ అధికారి రుషేంద్ర మణి కొండ్రపోల్ గ్రామంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇటీవల కురిసిన వర్షాలకు వరి పంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పొలంలోనీ మడులలో నీరు నిల్వ ఉంచకుండా, వచ్చిన వరద వచ్చినట్లు కాలువ ద్వారా బయటికి పంపే విధంగా మురుగు కాలువలు తీయాలని, మరియు ఇదురుగాలులకు వర్షం ప్రభావంతో నెల వాలిన వరి కంకులు నీటిలో తడవకుండా జాగ్రత్తగా తీసుకోవాలని సూచించారు. వర్షం తగ్గాక కింద పడిన వరిని కట్టలుగా కట్టుకోవాలని, దీంతో నీటిలో తడిసిన గింజ రంగు మారకుండా ఉంటుందని, కోతకు సమయంలో ఉన్న పంట తెగుళ్లు కట్టడికి కార్బన్డిసం లేదా ప్రో ఫీకోనజోల్ 1.5 లిటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని,నీటిలో తడిసిన వరి కంకులు మొలకెత్తకుండా లీటర్ నీటికీ 5శాతం ఉప్పు ద్రావణాన్ని చల్లాలని అన్నారు. వరి పైరులో కొంతవరకు నష్టాల్ని తగ్గించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు పి.రాంబాబు, అక్కురాం, రైతులు అశోక్ యాదవ్, శ్రీనివాస్, సైదులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ఆర్. పార్వతి, ఏ.సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి

- తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి
- ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం అందించాలి
- సిపిఐ మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ఇటీవల వచ్చిన తుఫాను ప్రభావంతో అకాల వర్షాలు పడి రైతుల చేతికి వచ్చిన పంటలు మొత్తం కిందపడి నీట మునిగి రైతులు ఆర్థికంగా నష్టపోయి దిక్కు తోచని స్థితిలో ఉన్నారని, ప్రభుత్వం వెంటనే క్షేత్ర స్థాయిలో అధికారులతో సర్వే చేయించి, నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని దామరచర్ల మండల సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శుక్రవారం దామరచర్ల మండలంలోని కొండ్రపోలు క్యాంపు ప్రాంతంలో, రైతులతో కలిసి అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, అప్పులు చేసి, పంటలు పండిస్తే అకాల వర్షానికి పంట చేతికి రావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొండ్రపోలు గ్రామ రైతులు నరసయ్య, శ్రీనివాస్ మారెమ్మ, గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు



- 2 క్ రన్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్,జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి.

**నేటి సాక్షి వికారాబాద్:** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆద్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి చౌరస్తా నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు నిర్వహించిన "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ ప్రతిక్ జైన్ ముఖ్య అతిధిగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ జండా ఊపి 2కె రన్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్,మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రతకు సర్ధార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆలోచనలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. "రన్ ఫర్ యూనిటీ" వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. యావత్ భారతావనిలోని ప్రజల ందరూ ఒకే కుటుంబ సభ్యులుగా భావించి,జాతి ఐక్యతకు పునరంకితమై,మాతృదేశ సేవలో తమ వంతు పాత్ర పోషించడం ద్వారానే స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారత దేశపు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని 'జాతీయ ఐక్యతా దినోత్సవం'గా జరుపుకోవడం మనందరి అదృష్టం. ఈ 'రన్ ఫర్ యూనిటీ' వంటి కార్యక్రమాలు దేశ ఐక్యత, సమగ్రత సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్తాయి. స్వాతంత్ర్యం తరువాత, సర్దార్ పటేల్ ఎంతో దార్శనికత, సంకల్పంతో సుమారు 565 స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి, భారతదేశాన్ని ఏకీకృతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన కృషి వల్లే నేడు మనం సమైక్య భారతాన్ని చూడగలుగుతున్నాం. యువతరం ఆయన ఆశయాలను, దేశ సమగ్రత కోసం ఆయన పడిన తపనను స్ఫూర్తిగా తీసుకోవాలి. దేశాభివృద్ధిలో పాలుపంచుకుంటూ, అన్ని ప్రాంతాల ప్రజలతో సమైక్యత, సోదరభావాన్ని పెంపొందించాలి అని తెలిపినారు. ఈ కార్యక్రమం లో జిల్లా ట్రైనీ కలెక్టర్ శ్రీ హర్ష్ చౌదరి, జిల్లా అదనపు ఎస్పీ శ్రీ బి.రాములు నాయక్,డిటిసి డిఎస్పి శ్రీనివాసులు,ఏఆర్ డిఎస్పి వీరేష్ ,వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్ , ఆర్ఐ డేవిడ్ , ఎస్ఐ లు, ఆర్ఎస్ఐ లు , సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, యువతి యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
1 నవంబర్ 2025


# అన్నదాతని ఆగం చేసిన మోంథా తుఫాన్



**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** తుఫాన్ ప్రభావంతో నేల కొరిగిన పంట పొలాలను పరిశీలించిన రామగుండం బిజేపి ఇంచార్జీ కందుల సంధ్యారాణి.ప్రభుత్వం తరుపున రైతులను ఆదుకోవాలని కలెక్టర్ వినతి పత్రం అందజేత

మోంథా తుఫాన్ ప్రభావంతో రామగుండం నియోజకవర్గ ప్రాంతంలోని పలు గ్రామాలలో నేలకొరిగిన పంటలను ఈరోజు స్థానిక బీజేపీ నాయకులతో కలిసి రామగుండం బీజేపీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి పరిశీలించి రైతులను పరామర్శించడం జరిగింది.సందర్భంగా మాట్లాడుతూ... పంట చేతికి వచ్చిన సమయంలో అకాల వర్షంతో నష్టపోయిన పంటలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి నష్టపోయిన రైతులకు ఎకరానికి వచ్చే పంట దిగుబడిలో మొత్తానికి కనీస మద్దతు ధర రైతుకు చెల్లించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేసే ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన రాష్ట్రంలో అమలు చేయకపోవడం వలన పంట నష్టం జరిగినప్పుడు రైతులకు భీమా అందడం లేదని తెలిపారు.ఇప్పటికైనా రాష్ట్రంలో ఫసల్ భీమా యోజన అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రామగుండం బిజేపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ వినతి పత్రాన్ని అందజేశారు.కార్యక్రమంలో బిజెపి అంతర్గాం మండల అధ్యక్షులు బోడకుంటి సుభాష్ వేల్పుకొండ సంపత్, గొల్లూరి పురుషోత్తం,ఆలకుంట మల్లేష్, తీగుట్ల నవీన్,ఉప్పుల నీలయ్య,తోట మహేష్, మల్లెత్తుల శంకర్, సంతపురి మహేష్,జెట్పట్ తిరుపతి,పోరండ్ల నాగరాజు,శశి,మంత్రి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓఆర్ఆర్ ఎగ్జిట్15 సమస్యపై స్పందించిన హైడ్రా కమిషనర్

- పెద్ద గోల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్15 సమస్యపై స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్
- మహేశ్వరం మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్ చోరువతో దిగివచ్చిన ప్రభుత్వం



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 31:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్ మాట్లాడుతూ... మహేశ్వరం నియోజకవర్గం నుండి పెద్దపులి నాగారం మీదుగా శంషాబాద్ వెళ్లే రహదారి పెద్ద గోల్కొండ వద్ద ఓ ఆర్ ఆర్ ఎగ్జిట్ 15 నీరు నిలిచిపోవడంతో.. చిన్న గోల్కొండ చెరువు నరసింహ కుంట అడుగు ఎత్తు తగ్గించాలని మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్, హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది వెంటనే స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. శుక్రవారం పెద్ద గోల్కొండ వద్ద ఉన్న సమస్య పట్ల చుట్టూ ఉన్న గ్రామ ప్రజలందరితో.. మాట్లాడి ప్రతి ఒక్కరి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం చిన్న గోల్కొండ . నరసింహ కుంట చెరువును సందర్శించి అక్కడ ఉన్న సమస్యలు తెలుసుకోవడం స్థానికంగా ఉన్న నాయకులతో మాట్లాడటం జరిగింది. మహేశ్వరం మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్ మాట్లాడుతూ.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి సమస్యపై వెంటనే స్పందించినందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో.. చిన్న గోల్కొండ బాదురు గూడా, పెద్ద గోల్కొండ, పెద్దపులి నాగారం, పడమటి తండా, నందు పల్లి, గ్రామస్తులు.. ఈ యొక్క సమస్యపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి తెలియజేయడం జరిగింది వీలైనంత తొందరలో.. సమస్య పరిష్కారం చేస్తానని రంగనాథ్ తెలియజేయడం జరిగింది మాజీ ఎంపీపీ కొం మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్ ప్రత్యేకగా చుట్టుపక్కల ప్రజల సమస్య తీరాలంటూ.. చాలా రోజుల నుండి.. ఎన్నో నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.. అనంతరం హైడ్రా కమిషనర్ రంగనాథ్ కి వినతిపత్రం అందజేసి.. మహేశ్వరం నియోజకవర్గం ప్రజలందరికీ విముక్తి.. కల్పించే ప్రయత్నం చేసినందుకు.. నాయకులు అభిమానులు కార్యకర్తలు కుండే వెంకటేష్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు

# ప్రతిభా పురస్కారాలు..పరిశోధనపై ఆసక్తిని పెంపొందిస్తాయి




**నేటిసాక్షి, మిర్యాలగూడ :**విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు ఇవ్వడం ద్వారా వారికి పరిశోధన పట్ల ఆసక్తిని కలిగించి, వారు నూతన ఆవిష్కరణలు చేయడానికి దోహదపడుతుందని, వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తుందని కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు మల్గిరెడ్డి భీమార్జున రెడ్డి అన్నారు. కమీషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ప్రతీ సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే రాష్ట్ర స్థాయి జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్ట్ పోటీలలో కళాశాలకు గణిత శాస్త్ర విభాగంలో పురస్కారం లభించిందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన గురువారం విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్రంలోని 150 కళాశాలలో అన్ని విభాగాలలో ఈ పోటీలలో పాల్గొంటాయని, మొదట జిల్లా స్థాయిలో ఎంపిక చేసి, వాటిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తారని, అందులో తెలుగు విభాగం, గణిత శాస్త్ర విభాగం రాష్ట్ర స్థాయికి ఎంపిక కాగా, గణిత శాస్త్ర విభాగంలో రాష్ట్ర స్థాయి పురస్కారం లభించిందని తెలియజేసారు. ఈ పురస్కారం ఈనెల 29, 30 వ తేదీలలో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, హైదరాబాద్ లో కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమీషనర్ దేవసేన అధ్యక్షతన జరిగిన కళాశాలల ప్రధానాచార్యుల సమావేశంలో ఈ పురస్కారాలను ప్రదానం చేశారు. బహుమతి పొందిన విద్యార్థులను, వారికి మార్గదర్శకులుగా నిలిచిన అధ్యాపకురాలు నాగరేఖా రాణి ని కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం-ఎస్పీ వినీత్

**పోలీస్ అమరవీరుల త్యాగాలకు నివాళిగా మెగా రక్తదాన శిబిరం....**




**నేటి సాక్షి, నారాయణపేట అక్టోబర్ 31 :**పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ గారు హాజరై, మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, వారికి ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... రక్తదానం అనేది ప్రాణదానంతో సమానం. ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి ప్రాణాలను రక్షించడంలో రక్తదానం కీలక పాత్ర పోషిస్తుంది. పోలీస్ అమరవీరుల స్మరణోత్సవాల సందర్భంగా పోలీసులు, యువత, ప్రజలు, విద్యార్థులు పోలీసు సిబ్బంది ఇలా 92 యూనిట్లు రక్తదానం చేయడం జరిగిందని, వారు స్వచ్ఛందంగా రక్తదానంలో పాల్గొనడం అభినందనీయమని ఎస్పీ గారు అన్నారు.అలాగే, విధి నిర్వర్తనలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను సమాజం ఎప్పటికీ మరవదని, వారి స్మృతికి గుర్తుగా ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. పోలీసులు కేవలం శాంతి భద్రతల పరిరక్షకులే కాకుండా, సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటారని తెలిపారు. రక్తదానంపై ఉన్న అపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం వలన ప్రమాదాలు, అత్యవసర పరిస్థితులు లేదా తలసేమియా వంటి వ్యాధులతో బాధపడుతున్నవారికి ప్రాణ రక్షణ లభిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎండీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐలు శివశంకర్, రాజేందర్ రెడ్డి, రామ్ లాల్ SI లు వెంకటేశ్వర్లు, రాముడు, రాజు, నరేష్, రాము, రాజా శేఖర్, ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ డాక్టర్లు, తులసిన్య బ్లడ్ బ్యాంక్, స్టాఫ్, ప్రజలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సెవెన్ హిల్స్ కళాశాలలో ఘనంగా జాతీయ ఏక్తా దివస్



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) రామచంద్రాపురం :** సువిశాలమైన భారతావనిలో ఏకతాటిపై నడిపించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం ఆదర్శ ప్రాయమని సెవెన్ హిల్స్ ఫార్మసి కళాశాల పరిపాలనా డైరెక్టర్ లక్ష్మయ్య అన్నారు మండలంలోని వెంకట్రామాపురం సమీపంలో ఉన్న సెవెన్ హిల్స్ కళాశాలలో శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా లక్ష్మయ్య వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ జయంతి రోజున అక్టోబర్ 31 వ తేదీన జాతీయ ఐఖ్యాతా దినోత్సవం లేదా రాష్ట్రీయ ఏక్తా దీవస్ కార్యక్రమం జరుపుకుంటామని తెలిపారు ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకుంది ఈ కార్యక్రమంలో కళాశాల బోధన సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# పోలీసుల ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ




**నేటి సాక్షి - లక్షెట్టిపేట(రేగుంట ప్రసాద్)అక్టోబర్ 31:** భారత తొలి ఉప ప్రధాని, ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ఉదయం పోలీసుల ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీని నిర్వహించారు. స్థానిక పాత బస్ స్టాండ్ నుంచి ఉత్కూర్ చౌరస్తా వరకు రెండు కిలోమీటర్ల రన్ నిర్వహించారు. అనంతరం సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. పటేల్ జీవితం అందరికీ ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రమణ మూర్తి, ఎస్సై సురేష్, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పంట నష్ట పరిహారం ఇవ్వకపోతే ఉద్యమం తప్పదు

**మాజీ నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నేటి సాక్షి, నల్లబెల్లి ప్రతినిధి అక్టోబర్ 31:** రాష్ట్ర రైతులు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నా, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు.వర్షాల కారణంగా పంటలు పూర్తిగా దెబ్బతిన్నా, ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో పర్యటిస్తూ క్షేత్రస్థాయి పరిస్థితులు తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదని ఆయన ఆక్షేపించారు.రైతులు ఆరు నెలల కష్టం వృథా అయిందని వరి, మొక్కజొన్న, పత్తి తడిసిపోవడంతో మార్కెట్లలో నాశనం అవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం తేమ శాతం పరిగణనలోకి తీసుకుని, తడిసిన పంటలను వెంటనే సరైన ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.గాలి మాటలు కాకుండా రైతులకు తక్షణ పంట నష్ట పరిహారం అందించి, తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలి, అని సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు. రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం కొనసాగితే, ఉద్యమం తప్పదని ఆయన స్పష్టం చేశారు.

# తుమ్మలగుంటలో ఘనంగా యజ్ఞవల్క్య జయంతి



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంకు అనుబంధంగా నడిచే వేద పాఠశాలలో యజ్ఞవల్క్య మహర్షి జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఆలయ వ్యవస్థాపకులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ, కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు ఆ వేడకల్లో పాల్గొని వేద పండితుల ఆశీస్సులు తీసుకున్నారు. వేద పండితులంతా ఏకమై నిర్వహించే ఆ కార్యక్రమాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో పూర్తి చేశారు. వేద పాఠశాల ప్రిన్సిపల్ బ్రహ్మాజీ శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఆ కార్యక్రమంలో యజ్ఞవల్క్య మహర్షి భావచిత్రాన్ని పల్లకీలో పెట్టి పూజాదికాలతో పాటు యజ్ఞహోమాలను నిర్వహించారు. అనంతరం వేద పాఠశాలలోని వేద విద్యార్థులు అందరికీ యజ్ఞవల్క్య మహర్షి గురించి అర్థమయ్యేలా వివరించారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
14
శనివారం
1 నవంబర్ 2025

# మెంతా తూఫాన్ బాధితులకు బియ్యం, సరుకులు పంపిణీ

**పంపిణి చేసిన గ్రామ సర్పంచ్ చీరాల వెంకట లక్ష్మీ**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** కర్లపాలెం మండలం ఎట్రావారిపాలెం గ్రామంలో మెంతా తుపాను బాధితులకు గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా వెంకటలక్ష్మి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముందు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ఆస్తి,ప్రాణ నష్టాలు జరగలేదన్నారు. తుపాను బాధితులను ప్రభుత్వం ఆదుకొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యూనిట్ ఇంచార్జి చీరాల శ్రీనివాసరెడ్డి, వార్డు మెంబర్ నాగ బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# మానవత్వం చాటుకుంటున్న జబ్బార్ గూడా స్కూల్ టీచర్స్

**బీహార్ పిల్లలను బడిలో చేర్పించిన స్కూల్ యజమాన్యం**




**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 31:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో కందుకూరు మండలంలోని జబ్బర్ గూడ గ్రామంలో.. ప్రైమరీ స్కూల్ యజమాన్యం మాట్లాడుతూ.. బీహార్ రాష్ట్రానికి చెందిన పిల్లలు.. కోళ్ల ఫారంలో పనిచేయడం చూసి వెంటనే స్పందించి అక్కడికి వెళ్లి స్కూలుకు పంపించాలని కోరడం జరిగింది. వాళ్లు పంపించకపోవడంతో అధికారుల దృష్టికి తీసుకెళ్లిన యజమాన్యం. వెంటనే స్పందించి అధికారులు పిల్లలని స్కూల్లో జాయిన్ చేయించి.. వారికి ప్రత్యేకంగా ఒక ఆటోని ఏర్పాటు చేసి రోజు వచ్చి పోయే విధంగా ఏర్పాటు చేసినందుకు.. స్కూల్ యజమాన్యం పై అధికారులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు విషయం తెలుసుకున్న జబ్బర్ గూడ గ్రామస్తులు స్కూల్ యజమాని అని అభినందించడం జరిగింది

# పటేల్ జయంతి సందర్భంగా బొల్లారంలో రన్ ఫర్ యూనిటీ



**నేటి సాక్షి జిన్నారం (బొల్లారం మున్సిపాలిటీ) :** భారత ఉక్కుమనిషి, దేశం మొదటి ఉపప్రధాని శ్రీ సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏకతా దివస్ లో భాగంగా శుక్రవారం ఉదయం 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమం బొల్లారం పోలీస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బొల్లారం సీ ఐ రవీందర్ రెడ్డి, నేతృత్వంలో ఖాజిపల్లి ఓ ఆర్ ఆర్ సర్వీస్ రోడ్ నుండి 2 కిలోమీటర్ల మేర రన్ నిర్వహించారు. సామాజిక ఐక్యత, జాతీయ ఏకతా ప్రతీకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు, విద్యార్థులు, మీడియా ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పటేల్ ఆధునిక భారత నిర్మాణ శిల్పి- వీసీ డా.హెచ్ వినోద్ భట్

- **అపోలో యూనిర్శిటీలో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు, అక్టోబర్ 31:** "భారత దేశాన్ని ఒక్కటిగా నిలబెట్టిన మహానేత సర్దార్ వల్లభభాయ్ పటేల్ స్ఫూర్తి నేటికీ మనందరికీ ప్రేరణ. ఆయన చూపిన ఐక్యతా మార్గం ప్రతి భారత యువకుడు అనుసరించాలి" అని ది అపోలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్ అన్నారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా యూనివర్సిటీలో జాతీయ ఐక్యతా దినోత్సవంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, సోషల్ రెస్పాన్సిబిలిటీ క్లబ్ సభ్యులు సంయుక్తంగా నిర్వహించాయి. కార్యక్రమానికి వైస్ చాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు ముఖ్య అతిథులుగా హాజరై సర్దార్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ డా. హెచ్. వినోద్ భట్ మాట్లాడుతూ "భారత దేశ ఐక్యతకు పునాది వేసిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ ధైర్యం, దూరదృష్టి, సంకల్పం అపూర్వం. స్వాతంత్ర్యం తర్వాత చిన్న చిన్న రాజ్యాలను ఏకం చేసి భారతదేశాన్ని ఒకటిగా నిలబెట్టారు. అందుకే ఆయనను 'ఆధునిక భారత నిర్మాణ శిల్పి'గా గౌరవిస్తారు. ఆయన జీవితం దేశభక్తి, ఐక్యత, సేవాస్ఫూర్తికి నిదర్శనం. పటేల్ చూపిన మార్గం ప్రతి యువకుడికి ప్రేరణగా నిలవాలి" అని అన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు 'నేషనల్ యూనిటీ క్విజ్'లో చురుకుగా పాల్గొన్నారు. చివరగా అందరూ కలిసి 'జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ' చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ డా. జగదీశన్, ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డా. హేమాద్రి రెడ్డి, ఎన్.ఎస్.ఎస్. అధికారులు షేక్ జకీర్, గాయత్రీ, సోషల్ రెస్పాన్సిబిలిటీ క్లబ్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డా. దివ్య, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, సోషల్ రెస్పాన్సిబిలిటీ క్లబ్ సభ్యులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉపాధ్యాయులను విద్యా బోధనకు దూరం చేయొద్దు



- **తనిఖీ కమిటీల పేరుతో ఉపాధ్యాయులను విద్యా బోధనకు దూరం చేయొద్దు**
- **పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ**

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** జిల్లాలోని ప్రభుత్వ, జిల్లాపరిషత్ పాఠశాలలో పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయుల కమిటీలు వేసి దాదాపు జిల్లా వ్యాప్తంగా 54 మంది ఉపాధ్యాయులను తనిఖీ కమిటీలు సభ్యులుగా వేసి విద్యా బోధనకు దూరం చేయడం సబబు కాదని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు,యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు. ఈరోజు ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొత్తవాడ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రంగు ప్రభాకర్ పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ జిల్లాలో 10 తనిఖీ కమిటీలు దాదాపు 54 మంది ఉపాధ్యాయులు విద్యా సంవత్సరం చివరి వరకు జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేసి వారు పనిచేసిన పాఠశాలకు దూరం కావడం వల్ల విద్యా బోధన కుంటుపడుతుంది అందుకే జిల్లాలో ఖాళీగా ఉన్న పర్యవేక్షణ అధికారి పోస్టులను భర్తీ చేసి తనిఖీలు చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా ప్రభాకర్ గారి సేవలను కొనియాడారు. అనంతరం ప్రభాకర్ గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాజ కిషన్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్ రావు,తిరుపతి,ఉపాధ్యాయులు శోభన్,అనిత, వేణు, గోపాల్, మహేందర్, రమేష్, ఆలీం, వాసు, తిరుపతి,అక్బర్,దివ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వమే చట్టబద్ధంగా చిన్నారులను దత్తత ఇస్తుంది

- **అంగన్వాడీ టీచర్స్ తమ పరిధిలోని లబ్ధిదారుల గృహాలను సందర్శించాలి**
- **అర్బన్ సిడిపిఓ మమత**



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** చిన్నపిల్లల దత్తత అనేది ప్రభుత్వ పరంగా చాలా సులభమని, ప్రభుత్వమే చట్టబద్ధంగా దత్తత ఇస్తుందని అర్బన్ సిడిపిఓ మమత అన్నారు. మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని, సీతారాంపురం సెక్టార్ పరిధిలోని, నందిపహాడ్ అంగన్వాడీ కేంద్రంలో గురువారం సెక్టార్ సమావేశాన్ని అర్బన్ సిడిపిఓ మమత నిర్వహించారు. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ, చిన్నారుల దత్తత అనేది చట్టప్రకారం చేయాలి కానీ అక్రమంగా చేస్తే చట్ట ప్రకారం శిక్ష తప్పదని అన్నారు. అంగన్వాడీ టీచర్స్ తమ పరిధిలోని లబ్ధిదారులను ఎప్పటికప్పుడు గృహ సందర్శనలు నిర్వహించి, మొదటి సారి పాప ఉండి రెండవసారి, మూడవ సారి గర్భిణీ లుగా ఉన్న వారి యొక్క పిల్లల పైన నిరంతర పర్యవేక్షణలో ఉండి, వారి యొక్క పిల్లల పైన అవగాహన కలిగి ఉండాలని, ప్రస్తుత అంగన్వాడీ కేంద్రం నుండి వేరే చోటుకి వెళ్లే గర్భిణీ లను, వేరే దగ్గర రిజిస్ట్రేషన్ అయ్యే టీచర్ ద్వారా లబ్ధిదారుల యొక్క పర్యవేక్షణ కలిగి ఉండాలని వివరించారు అక్రమ దత్తత, శిశు విక్రయాలు, లింగ నిర్ధారణ తదితర చర్యలు జరగకుండా అంగన్వాడీ టీచర్స్, వారి యొక్క పరిధిలోని ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఆడపిల్లలకు ప్రభుత్వం చేపట్టిన ఎన్నో ప్రభుత్వ సంక్షేమ పథకాలను గురించి వివరించారు. అనంతరం డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ నుండి వెంకన్న మాట్లాడుతూ, ప్రభుత్వం నుండి దత్తత అనేది ఎలా తీసుకోవాలి, అనే వివరాలు టీచర్స్ కి వివరించి, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సెక్టార్ సూపర్వైజర్ పద్మ, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ మెంబర్ రమణి, బ్లాక్ కో-ఆర్డినేటర్ కవిత, సెక్టార్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి



- **మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి**
- **ఎకరానికి 50వేల చొప్పున పంట నష్టపరిహారం చెల్లించాలి**
- **బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బానోతు సారంగపాణి డిమాండ్**

**నేటి సాక్షి,నల్లబెల్లి అక్టోబర్ 31:** మొంథా తుఫాన్ వల్ల పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలంటూ నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం నల్లబెల్లి మండలంలో మొంథా తుఫాన్ కారణంగా రైతుల పంట నష్టాలను బీఆర్ఎస్ మండల బృందం పరిశీలించింది. మండలంలోని ధర్మరావుపల్లి, రంగాపూర్, మామిండ్ల వీరయ్యపల్లి, బోల్లోనిపల్లి, నాగరాజుపల్లి, రేలుకుంట, ముచింపులతండ గ్రామాల్లో వరి, పత్తి, మిర్చి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డా. బానోతు సారంగపాణి మాట్లాడుతూ,అకాల వర్షాలు రైతులను తీవ్రంగా దెబ్బతీశాయని, వారి పెట్టుబడి మొత్తం నష్టమైందని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే వ్యవసాయ, రెవిన్యూ అధికారులను క్షేత్ర స్థాయిలో పంపించి పంట నష్టం అంచనా వేయాలని, ప్రతి రైతుకు ఎకరానికి 50,000 రూపాయల పంట నష్ట పరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కృషితో ఎకరానికి 10 వేల రూపాయల పంట నష్టం పరిహారం రైతులకు అందించినట్లు ఆయన గుర్తుచేశారు. ఈ పంటల పరిశీలన కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, క్లస్టర్ భాద్యులు గందే శ్రీనివాస్ గుప్తా, మామిండ్ల మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు తోటకూరి లచ్చమ్మ, ఊరటి అమరేందర్, పోలు దాసరి రమేష్, గాదె కుమార్ స్వామి, మాజీ ఎంపీటీసీలు పాలెపు రవీందర్ రావు, గుగులోతు సారయ్య, ఎలబోయిన రాంబాబు, గోనె శ్రీదేవి, గ్రామ పార్టీ అధ్యక్షులు గోట్టుకుల బుచ్చిరెడ్డి, ముత్యాల సాంబయ్య, తోటకూరి మనోహర్, నాయకులు అనంతరెడ్డి, కిశోర్, మధు, రైతులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
1 నవంబర్ 2025


# ప్రపంచ పొదుపు దినోత్సవ కార్యక్రమం



- జగిత్యాల నలంద డిగ్రీ కళాశాలలో ప్రపంచ పొదుపు దినోత్సవ కార్యక్రమం

**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెల్ల బాపు) :**ప్రపంచ పొదుపు దినోత్సవం సందర్భంగా నలంద డిగ్రీ కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు పొదుపు గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కరూర్ వైశ్యా బ్యాంక్ మేనేజర్ మహేష్,క్యాషియర్ సాత్విక్ హాజరై వివిధ రకాల పొదుపు పథకాల గురించి భీమా పథకాల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ప్రస్తుతం సంపాదించలేకున్న తమ తల్లిదండ్రులు ఇచ్చే పాకెట్ మనీని పొదుపుగా ఖర్చు చేస్తూ కొంత మొత్తాన్ని నెలనెలా పొదుపు చేస్తే భవిష్యత్తులో రకరకాల అవసరాలకు అందుబాటులో ఉంటుందని, ఇప్పటినుండే పొదుపు సూత్రాలను నేర్చుకొని తాము అవలంబిస్తూ తమ తల్లిదండ్రులకు కూడా ఇంట్లో దుబారా ఖర్చుల గురించి అవగాహన కల్పిస్తూ డబ్బులు పొదుపు చేయాలని, వివిధ రకాల భీ మాలు తీసుకోవడం వల్ల అనుకోని సంఘటన జరిగినప్పుడు కుటుంబ సభ్యులకు ఆసరాగా ఉంటుందని సూచించారు.

### కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్ మాట్లాడుతూ

పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ ఆర్థిక స్తోమతకు మించి ఇతరులతో పోల్చుకొని దుబారా ఖర్చులు చేస్తున్నారని, అనవసరమైన ఆన్లైన్ షాపింగ్ ల రూపంలో కంపెనీలు ప్రకటించే ఆఫర్లకు ఆకర్షితులై అవసరం లేని వస్తువులను కూడా కొనుగోలు చేస్తున్నారని, దీనివల్ల తల్లిదండ్రుల డబ్బు వృధా అవుతుందని అలాంటి వాటిని నియంత్రించగలిగితే చాలా సొమ్ము విద్యార్థి దశలోని పొదుపుచేసి పై చదువుల కోసం ఉపయోగించుకోవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి. సురేష్ అకాడమిక్ కోఆర్డినేటర్ నరేందర్ రెడ్డి కామర్స్ ఆచార్యులు దేవరాజ్యం,రవీందర్,మనోహర్లు తెలుగు ఆచార్యులు లక్ష్మణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి



### ఏఐటియుసి నాయకులు ప్రకాష్

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) పాకాల :** ఏఐటియుసి 106 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శుక్రవారం పాకాల ఆర్టీసీ బస్టాండు సమీపంలో గల అమ్మ ఆటో యూనియన్ స్టాండ్ వద్ద ఎఐటియుసి జిల్లా నాయకులు ప్రకాష్ పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31వ తేదీ బొంబాయిలో అఖిల భారత కార్మిక సంఘముగా ఏఐటియుసి ఆవిర్భవించిందని 105 సంవత్సరాలు నేటికి పూర్తి చేసుకుందని 106 వ సంవత్సరంలోకి అడుగు పెట్టిందని, స్వాతంత్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించిందని ఎన్నో పోరాటాలు చేసి కార్మిక చట్టాలను సాధించింది. అయితే ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని విమర్శించారు. నాలుగు లేబర్ కోట్లు రద్దుచేసి 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని,కనీస వేతనం 26000 గా నిర్ణయించి అమలు చేయాలని,కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని,ఆటో వర్కర్స్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు , ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని,ఎనిమిది గంటల పనిగంటలను పునరుద్ధరించాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆటో సంఘం నాయకులు రహీము, ముషీర్, ఖాదర్ శ్రీను పురుషోత్తం, ఆంటోని ,షారుక్ శోభన్ బాబు, గణేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# విపత్తు సమయంలో జగన్ వ్యాఖ్యలు అర్ధరహితం

- రాజకీయ లబ్ధికోసం అడ్డగోలు ఆరోపణలేనని ఎమ్మెల్యే ఏలూరి
- యుద్ధప్రాతిపదికన దెబ్బతిన్న రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశం
- ద్రోణాదులలో రైతులతో మాటామంతి
- మార్టూరులో పునరావాస బాధితులకు సరుకులు పంపిణీ
- పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ఎమ్మెల్యే ఏలూరి



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (పర్చూరు) :** మొంథా తుఫాను నేపథ్యంలో వరదలు, గాలివానలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్న సమయంలో రాజకీయ ప్రయోజనాల కోసం వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ చేస్తున్న విమర్శలు పూర్తిగా అర్ధరహితమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తీవ్రంగా స్పందించారు. ప్రజలు బాధపడుతున్న వేళ విమర్శల పేరుతో అడ్డగోలుగా వ్యాఖ్యలు చేయడం బాధ్యతా రాహిత్యమని ఆయన మండిపడ్డారు. సీఎంగా ఉన్నప్పుడు జగన్ ఒక్కసారైనా పొలంలోకి అడుగుపెట్టలేదు. ప్రజల దుస్థితి తెలియని వారు ఇప్పుడు ప్యాలెస్‌లో కూర్చొని సానుభూతి ప్రసంగాలు చేస్తే ఎవ్వరూ నమ్మరు" అని ఏలూరి ఎద్దేవా చేశారు.

### పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం

తుఫాను ప్రభావంతో వరదలతో నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని ఏలూరి భరోసా ఇచ్చారు. అధికార యంత్రాంగం ద్వారా నష్టాల అంచనాలను వేగంగా పూర్తి చేసి, సహాయ చర్యలు ప్రారంభించేలా ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామని చెప్పారు.

### రోడ్ల పునర్నిర్మాణంపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు

వరదలు, భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్ల పునర్నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని సంబంధిత శాఖల అధికారులకు ఎమ్మెల్యే ఏలూరి ఆదేశాలు జారీ చేశారు. పల్లెల మధ్య రవాణాకు ఇబ్బంది లేకుండా వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లు భవనాలు శాఖ పంచాయతీరాజ్ శాఖలు సమన్వయంతో దెబ్బతిన్న రోడ్లు బ్రిడ్జిలను గుర్తించి తక్షణమే ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.

### ద్రోణాదులలో రైతులతో మాటామంతి

ద్రోణాదుల గ్రామంలో రచ్చబండ వద్ద ఉన్న రైతులతో ఎమ్మెల్యే ఏలూరి ముచ్చటించారు. తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంటల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. పంటలు నష్టం చెందిన ప్రతి కుటుంబాన్ని అందుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు.

మార్టూరులో పునరావాస బాధితులకు సరుకుల పంపిణీ

మార్టూరులో వరదల నేపథ్యంలో పునరావాస కేంద్రంలో బాధితులకు అత్యవసర సరుకులను ఎమ్మెల్యే ఏలూరి పంపిణీ చేశారు. ప్రజలు కష్టాల్లో ఉన్న ప్రజలకు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ప్రజలకు ఏ ఇబ్బందులు రాకూడదనే ఉద్దేశంతో ముందస్తుగా ముంపు కాలనీలను గుర్తించి వారిని పునరావాస కేంద్రాన్ని తరలించినట్లు వెల్లడించారు.

### బస్సు ప్రమాద బాధితురాలికి పరామర్శ

ఇటీవల కర్నూలు జరిగిన బస్సు ప్రమాదంలో పూసపాడు చెందిన గన్నమనేని ధాత్రి మృతి చెందడంతో ఆమె కుటుంబాన్ని ఎమ్మెల్యే ఏలూరి పరామర్శించారు. తొలుత ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.

### ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీ

అత్యవసర వైద్య సహాయం కోసం ఎమ్మెల్యే ఏలూరి సిఫారసు మేరకు మంజూరైన ఎల్ ఓ సి(లెటర్ ఆఫ్ క్రెడిట్) చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి అందజేశారు. ఇంకొల్లు గ్రామానికి చెందిన షేక్ షబానా కు అత్యంత అవసర చికిత్స కొరకు లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా రూ: 50,000 చెక్కును,అలాగే పూనూరు గ్రామానికి చెందిన తెలగతోటి శృతి కు అత్యంత అవసర చికిత్స కొరకు లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా రూ: 80,000 చెక్కును అందజేశారు. అలాగే పూనూరు కు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త చింతల వాసు మృతి చెందగా ఆ కుటుంబానికి ఎమ్మెల్యే ఏలూరి ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టిడిపి నేతలు,ప్రజలు తదితరులు ఉన్నారు..

# డీజీపీ శశిధర్ రెడ్డి, కమిషనర్ సజ్జనార్ చేతుల మీదుగా నచ్చరాజు నిహారిక సన్మానం



**నేటి సాక్షి, బెజ్జంకి:** బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ల గ్రామానికి చెందిన నచ్చరాజు శాంతి–సుధాకిరణ్ దంపతుల కుమార్తె నచ్చరాజు నిహారికను రాష్ట్ర డీజీపీ శశిధర్ రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ ఘనంగా సన్మానించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల ముగింపు సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "మహా స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమం" రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించి, 4000 యూనిట్లకు పైగా రక్తం సేకరించబడింది. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరం పోలీస్ అమరవీరుల త్యాగస్ఫూర్తిని స్మరించుకోవడమే కాకుండా, సమాజహితానికి తోడ్పడే ఒక మహత్తర లక్ష్యం అని పేర్కొన్నారు. రక్తదాన శిబిర నిర్వహణలో విశేష కృషి చేసినందుకు, "పీవీ నరసింహారావు స్మారక చారిటబుల్ ట్రస్ట్" ప్రధాన ఆర్థిక అధికారి నచ్చరాజు నిహారికను శాలువాతో సత్కరించారు. నిహారిక సేవలను గ్రామస్థులు ప్రశంసిస్తూ, గుగ్గిళ్ల గ్రామానికి గౌరవం తీసుకువచ్చిందని హర్షం వ్యక్తం చేశారు.

# తుఫాన్ నష్టాలపై సీఎం పర్యటన

### పంట నష్టం పై ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నివేదిక



**నేటి సాక్షి,నల్లబెల్లి అక్టోబర్ 31:** ఇటీవల ఉమ్మడి వరంగల్ జిల్లాలో తుఫాన్ కారణంగా నర్సంపేటతో పాటు పలు నియోజకవర్గాల్లో పంటలు ఆస్తులకు భారీ నష్టం సంభవించడంతో, నష్టాన్ని ప్రత్యక్షంగా అంచనా వేయడానికి శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లాకు విచ్చేశారు. సీఎంను జిల్లా కేంద్రానికి చేరుకున్న సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్వాగతం పలికారు. అనంతరం సీఎం తో కలిసి వరంగల్, హన్మకొండ ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే మాధవరెడ్డి, నర్సంపేట నియోజకవర్గంలో తుఫాన్ వల్ల జరిగిన పంట నష్టాన్ని సీఎం దృష్టికి తీసుకువచ్చారు. అలాగే పలు గ్రామీణ రహదారులు దెబ్బతిన్నాయని, వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, అవసరమైన అన్ని సహాయ చర్యలు తక్షణమే ప్రారంభిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

# పల్లె గడ్డ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం



**నేటి సాక్షి నారాయణపేట, అక్టోబర్ 31 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల్ పల్లె గడ్డ గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభించిన మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి గారు మార్కెట్ చైర్మన్ శివ రెడ్డి గారు మరియు సూర్య మోహన్ రెడ్డి గారు మరియు గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# రన్ ఫర్ యూనిటీ గొల్లపల్లిలో 2కే రన్




**నేటి సాక్షి, జగిత్యాల ప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకొని రన్ ఫర్ యూనిటీ ఐక్యత పరుగు కార్యక్రమం ఎస్సై ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. పోలీస్ సిబ్బంది, పాత్రికేయ మిత్రులు ,ప్రజా ప్రతినిధులు విద్యార్థులు, క్రీడాకారులు, మరియు యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. మండల కేంద్రంలోని గొల్లపల్లి పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమైన ఈ ఐక్యత పరుగు గోవిందపల్లి అంబేద్కర్ విగ్రహం వరకు వరకు కొనసాగింది. సర్దార్ పటేల్ దేశాన్ని ఒకే తాటిపైకి తెచ్చిన ఐక్యత సూత్రధారి. ఆయన స్ఫూర్తితో మనమూ సమాజంలో ఐక్యత, సామరస్యం నెలకొల్పాలి. ప్రతి పౌరుడు దేశ సమగ్రతను కాపాడే బాధ్యతను తీసుకోవాలి. రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం ద్వారా దేశ భక్తిని, ఐక్యతను ప్రజల్లో, యువతలో జాతీయతా భావం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, జాతీయ స్ఫూర్తిని పెంపొందించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుంది. ఈ యూనిటీ ఫర్ రన్ 2 కిలోమీటర్లు లో మొదటి స్థానం అభి చిల్వకోడూరు రెండవ స్థానం పడాలసుదర్శన్, మూడవ స్థానం జెడల రాము విజేతలుగా నిలిచారు.

# పోలీసుల ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ



**నేటి సాక్షి, (అక్టోబర్ 31) ధర్మారం :** భారత స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా, రాష్ట్రీయ ఏక్తా దివాస్ లో భాగంగా ధర్మారం మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యువకుల కోసం 2 కిలోమీటర్ల పరుగుపందెం పోటీలు నిర్వహించారు. ఎస్ ఐ ఎం. ప్రవీణ్ కుమార్ సాయి మణికంఠ స్కూల్ ముందు జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. యువకులు ఉత్సాహంగా నంది మేడారం కోర్టు వరకు పరుగెత్తారు. ఈ పోటీల్లో ప్రతిభ చూపిన యువకులను ఎస్ ఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, యువకులు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రన్ ఫర్ యూనిటీ ఐక్యత పరుగు కార్యక్రమం

బుగ్గారం ఎస్సై సతీష్




**నేటి సాక్షి, జగిత్యాల ఎస్సైప్రతినిధి: ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలో శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకొని రన్ ఫర్ యూనిటీ ఐక్యత పరుగు కార్యక్రమం ఎస్సై సతీష్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. పోలీస్ సిబ్బంది, విద్యార్థులు క్రీడాకారులు ప్రజా ప్రతినిధులు మరియు యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ఎడ్ల నాగలి కూడలి వద్ద ప్రారంభమైన ఈ ఐక్యత పరుగు తెలంగాణ గ్రామీణ బ్యాంకు, బుగ్గారం మండల కేంద్రం నుండి బస్ స్టాండ్ మీదుగా వూరి చివర ఉన్న మర్రి వరకు కొనసాగింది. సర్దార్ పటేల్ దేశాన్ని ఒకే తాటిపైకి తెచ్చిన ఐక్యత సూత్రధారి. ఆయన స్ఫూర్తితో మనమూ సమాజంలో ఐక్యత సామరస్యం నెలకొల్పాలి. ప్రతి పౌరుడు దేశ సమగ్రతను కాపాడే బాధ్యతను తీసుకోవాలి. రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం ద్వారా దేశ భక్తిని, ఐక్యతను ప్రజల్లో యువతలో జాతీయతా భావం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, జాతీయ స్ఫూర్తిని పెంపొందించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుంది. ఎస్ ఐ సతీష్ తెలిపారు

# మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ కృషి: లక్ష్మారెడ్డి



- ముస్లింలకు 200 కుట్టు మిషన్ల పంపిణీ
- కాంగ్రెస్ ప్రభుత్వం,కెఎల్ఆర్ కి ధన్యవాదాలు: మైనార్టీ నేతలు

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 31:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో..ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలే కాకుండా అదనంగా అనేక సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్నామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా 200 మంది ముస్లిం మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. రంగారెడ్డి జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారుల ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, మార్కెట్ కమిటీ ఇందిరమ్మ కమిటీలు,,ముస్లిం సోదరీమణులకు అందజేశారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి లక్ష్మారెడ్డి కృషితో అన్ని వర్గాలకు మేలు, అభివృద్ధి జరుగుతుందని మైనార్టీ నేతలు అన్నారు. కుట్టు మిషన్లతో స్వయం ఉపాధి దొరికిందని మైనార్టీలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ నేతలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, , టెంపుల్ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది

# సీఎం ముందు చూపుతో యంత్రాంగం అప్రమత్తం

- 98 శాతానికి పైగా విద్యుత్ పునరుద్ధరణ పనులు పూర్తి
- తుఫాను పునరావాస కేంద్రాల్లో వైద్య శిబిరాల నిర్వహణ
- ప్రభుత్వంపై నిందలు మోపాలనే జగన్ ఆలోచనలు
- ప్రజల సానుభూతి కోసమే అసత్య ప్రచారాలు
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (అద్దంకి) :** మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పటికే 98 శాతానికి పైగా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తుఫాను వచ్చే అవకాశం ఉందన్న ముందస్తు హెచ్చరికలు వెలువడినే వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజా ప్రతినిధులు, ప్రజలతో పాటు అధికార యంత్రాంగం మొత్తాన్నీ అప్రమత్తం చేశారని మంత్రి వెల్లడించారు. మూడు డిస్కంల పరిధిలోని సుమారు 1500 మంది సిబ్బందిని తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక విధులు కేటాయించామని తెలిపారు. విశాఖపట్నం, మచిలీపట్నం, బాపట్ల వంటి అత్యధిక తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక అధికారులను నియమించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా చేశామన్నారు. తుఫాను పునరావాస కేంద్రాల్లో ఎప్పుడూ లేని విధంగా వైద్య శిబిరాలను నిర్వహించి బాధితులను కాపాడామని మంత్రి గొట్టిపాటి చెప్పారు.

### 12, 500 పైగా కొత్త విద్యుత్ స్తంభాలు

సముద్ర తీర ప్రాంతాలకు దగ్గరగా ఉన్న గ్రామాలు, పట్టణాలలో 80 కిలోమీటర్లకు పైగా వేగంతో గాలులు వీచి చాలా స్తంభాలు విరిగి పోయాయని, కండక్టర్లు డ్యామేజ్ అయ్యాయని, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయాయని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ముందుస్తు జాగ్రత్త చర్యలో భాగంగా విద్యుత్ స్తంభాలను, ట్రాన్స్ ఫార్మర్లను కూడా అందుబాటులో ఉంచుకున్నామని చెప్పిన ఆయన, ధ్వంసం అయిన ప్రాంతాల్లో మొత్తం 12,500 కరెంట్ పోల్స్ ను కొత్తవి మార్చామని చెప్పారు. అదే విధంగా 2,900 కిలోమీటర్ల మేర కండక్టర్లను, సుమారు మూడు వేల వరకు ట్రాన్స్ ఫార్మర్లను మార్పిడి చేశామని మంత్రి పేర్కొన్నారు. భారీ స్థాయిలో గాలులతో చెట్లు కూలి, స్తంభాలు విరిగిపోవడంతో నష్టం జరిగిందని తెలిపారు. సీఎం చంద్రబాబు ముందస్తు అప్రమత్తతో రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా., 24 గంటల్లోనే తుఫాను ప్రభావం నుంచి బయట పడి సాధారణ స్థితికి వచ్చామని మంత్రి చెప్పారు. అత్యధిక వర్షపాతం నమోదు అయిన నెల్లూరు, కావలితో పాటు మచిలీపట్నం వంటి కొన్ని ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్తగా పవర్ షట్ డౌన్ చేశామన్నారు. పరిస్థితి అనుకూలించిన తరువాత రీస్టోర్ చేశామని తెలిపారు. బాపట్ల, పర్చూరుతో పాటు మచిలీపట్నం వంటి కొన్ని ప్రాంతాల్లో సముద్రాన్ని తలపించే విధంగా నీరు నిలిచిపోయిందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. అయినా సీఎం చంద్రబాబు దిశా నిర్దేశంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా బయట పడ్డామన్నారు. పునరావాస కేంద్రాల్లో మంచి ఆహారంతో పాటు వేడి నీళ్లు కూడా బాధితులకు అందించి వారికి అన్ని విధాలా బాసటగా నిలిచామని తెలిపారు. అదే విధంగా పంటలు నష్టపోయిన రైతులకు సత్వరమే పరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని వారికి ధైర్యం చెప్పామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్లకు పూర్తి స్థాయిలో విద్యుత్ సరఫరా పునరుద్ధరించామని, ఆక్వా, అగ్రి కనెక్షన్లు వంటి మిగిలిన అందరికీ 48 గంటల్లో విద్యుత్ సరఫరా అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. విద్యుత్ స్తంభాలు నేలకొరిగిన కొన్ని ప్రాంతాల్లో స్థానికులతో పాటు కూటమి కార్యకర్తల సహాయ సహకారాలు తీసుకుని యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ సరఫరా పునరుద్ధరించామని మంత్రి గుర్తు చేశారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా ఉండాలన్న ఉద్దేశంతో సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా చేసిన పని ఎంతో సంతృప్తి నిచ్చిందన్నారు.

మట్టి అంటకుండా జగన్ రెడ్ కార్పెట్ పరామర్శలు

ఐదేళ్లు అధికారం ఇచ్చిన ప్రజలను నిండా ముంచి సర్వనాశనం చేసిన జగన్మోహన్ రెడ్డికి.. రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత లేదని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. గతంలో తుఫాను పరామర్శలకు కాళ్లకు మట్టి అంటకుండా కార్పెట్ వేయించుకుని నడవటం ప్రజలు మరచిపోలేదని ఎద్దేవా చేశారు. హుద్ హుద్ తుఫాను, బెజవాడ బుడమేరు వరదల సమయంలో సీఎం చంద్రబాబు ఎంత కష్టపడి పని చేశారో ప్రజలు స్వయంగా చూశారన్నారు. ప్రజలను దోచేసిన జగన్ కు., పేదలకు సేవ చేసే చంద్రబాబుకు తేడాను అప్పుడే గమనించారన్నారు. ప్రజల సానుభూమి ఏవిధంగా పొందాలన్న ఆలోచనతో కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి కూడా జగన్ కు కనబడటం లేదన్నారు. ప్రజల మన్ననలు పొందుతూ పని చేస్తున్న చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వంపై నిందలు వేయాలనే ఆలోచనతో జగన్ రెడ్డి అసత్య ప్రచారాలు చేస్తున్నాడని మంత్రి గొట్టిపాటి మండిపడ్డారు.

### ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించిన విద్యుత్ సిబ్బంది...

మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ శాఖకు చెందిన వేలాది మంది ఉద్యోగులు రాత్రనకా, పగలనకా ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వారిని అభినందించారు. చాలా ప్రాంతాల్లో 24 గంటల్లోనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారని ఆయన గుర్తు చేశారు. జోరు వానలో సైతం 48 గంటలు నిద్రాహారాలు మాని కర్తవ్య దీక్షలో మునిగిన అందరికీ హేట్స్ ఆఫ్ అంటూ మంత్రి ధన్యవాదాలు తెలిపారు. విపత్కర సమయంలోనూ విధులు నిర్వహించడం విధుల పట్ల వారికి ఉన్న అంకిత భావానికి నిదర్శమని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.

# ఎన్నో పోరాటాల ఫలితం మెడికల్ కళశాల స్థాపన

- పాత ప్రిన్సిపల్ నియంతృత్వ ధోరణి వల్లే హెూద మార్పు ప్రజాపోరాటాలు చులకనే చేస్తే ఎంతటి వారికైన కాలం సమాధానం చెప్తుంది.
- ప్రభుత్వ జనరల్ అస్పత్రికి నూతన సూపరిడెంట్ ను నియమించాలి




**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** గోదావరిఖని లోని సిమ్స్ సింగరేణి మెడికల్ కాళశాల నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్ నరేందర్ మర్యాదపూర్వకంగా తన ఛాంబర్ లో కలిసి శాలువా కప్పి పూల గుచ్చం అందించి న ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ గౌస్, అభ్యుదయ రచయితల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై.లెనిన్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం రోజున ప్రభుత్వ మెడికల్ కాలేజీ కి నాయకులు వెళ్లి ప్రిన్సిపాల్ నరేందర్ ను కలిసిన అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ... మెడికల్ కాలేజీ లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని, మంచి నాణ్యతమైన వైద్య విద్య అందించేందుకు కృషి చేయాలని, రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అనేక పోరాటాలు చేసి ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీ లో వివిధ ప్రాంతాల్లో నుంచి వచ్చిన వైద్య విద్యార్థులకు మంచి వైద్యశాస్త్రంలో భోదన అందించి మెరుగైన, నైపుణ్యం కల్గిన వైద్యులను సమాజానికి అందించి మంచి పేరు వచ్చే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ కు సూచించడం జరిగిందని పేర్కొన్నారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో అనేక పోరాటాలు చేసి మెడికల్ కాళశాల స్థాపన చేసుకొంటే పాత ప్రిన్సిపల్ నియంత్రత్వ ధోరణితో మెడికల్ కాళశాల ప్రభుత్వ అస్పత్రి కేవలం తమ సొంత ప్రయివేట్ అస్పత్రిలా వ్యవహరిస్తు తమ క్రింద సిబ్బందిని, వర్కర్స్ని నాన రకాలుగా ఇబ్బందులు పెట్టడం వాళ్ళ ఎన్నో పోరాటాలు చేసి డీఎంఈ, ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ గార్ల దృష్టికి తీసుకెళ్ళాడంత ప్రిన్సిపల్ బాధ్యతల నుండి తొలగించారని పేర్కొన్నారు. అస్పత్రి సూపరిండెంట్ కూడా త్వరగ మర్చి నూతన సూపరిండెంట్ నియామిస్తే ప్రభుత్వ జనరల్ అస్పత్రి మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. మెడికల్ కాళశాల నిర్వహణ మరియు వైద్య విద్యార్థులకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని ప్రిన్సిపల్ నరేందర్ కొరామని దినేష్ తెలిపారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
శనివారం
1 నవంబర్ 2025


# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు

- **గుమ్మడవెల్లి గ్రామంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 31:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని గుమ్మడవెల్లి గ్రామంలో.. గ్రామ శాఖ అధ్యక్షుడు ఏకుల మల్లేష్, మాట్లాడుతూ...దేశభక్తి అనేది మాటల్లో కాదు పనిలో కనిపించాలి.సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితమే దానికి నిదర్శనం.ఆయన ఒక సాధారణ న్యాయవాది నుండి దేశాన్ని ఏకం చేసిన "ఐరన్ మాన్ ఆఫ్ ఇండియా"గా నిలిచారు.భారత స్వాతంత్ర్యానంతరం, అనేక 562 సంస్థానాలను ఒక్క తాటిపైకి తెచ్చి "ఏక భారత్ %-% శ్రేష్ఠ భారత్" అనే ఆలోచనకు రూపం ఇచ్చిన మహానాయకుడు.పటేల్ దృఢ సంకల్పం, ధైర్యం, నాయకత్వం ఈరోజు కూడా ప్రతి యువకునికి ఆదర్శం.ఆయన మనకు నేర్పినది .మనలో ఐక్యత ఉంటే ఎవరూ మనల్ని విభజించలేరు.స్వార్థం, కులం, మతం అనే గోడలు మనల్ని విడగొడతాయి.కానీ దేశం పట్ల ఉన్న ప్రేమ, కర్తవ్యభావం మనల్ని మళ్లీ కలుపుతాయి. పటేల్ చెప్పినట్టే దేశం ముందుండాలి, మనం తరువాత. అదే నిజమైన దేశభక్తి.ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించి, సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడానికి ఒక అడుగు వేస్తే, అదే సర్దార్ పటేల్‌కు నిజమైన ఘన నివాళి.మన హృదయంలో "ఐక్యత" అనే విత్తనం నాటుదాం%ొ%మన ఆచరణలో "ధైర్యం" అనే వృక్షం పెంచుదాం%ొ%మన దేశం ఎప్పటికీ వికసిస్తూనే ఉంటుంది అని తెలియజేయడం జరిగింది యొక్క కార్యక్రమంలో.. బూత్ అధ్యక్షులు తళ్ల విష్ణు గౌడ్, యాదగిరి పూలముని కుమార్ కామటి నరసింహ యాదగిరి పాల్గొనడం జరిగింది

# దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించిన న్యూడెమోక్రసీ నాయకులు



- **వర్షాలకు దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించిన న్యూడెమోక్రసీ నాయకులు**

**నేటి సాక్షి పాలేరు, అక్టోబర్ 31 :** గత మూడు రోజులుగా మొంథా తుఫాన్ తో భారీగా కురిసిన వర్షాలకు తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా వరి ,పత్తి , మిర్చి రైతుల పంటలను శుక్రవారం న్యూడెమోక్రసీ ,అఖిల భారత రైతు -కూలీ సంఘం నాయకులు పరిశీలించారు.. భారీ వర్షాలతో రైతులతో పాటు సాధారణ, పేద ప్రజలకు ఇండ్లు, ఆస్తి నష్టం జరిగిందని అన్నారు.. ప్రభుత్వం వెంటనే నష్టపోయిన పంట నష్టాన్ని గుర్తించి నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అఖిల భారత రైతు -కూలీ సంఘం (ఏ.ఐ.కె.ఎం.ఎస్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి పోలెపొంగు నాగయ్య లు మాట్లాడుతూ.. పత్తి, వరి పంటలు మార్కెట్ కు వస్తున్న తరుణంలోనే తుఫాన్ చాలా నష్టం కలిగించి ప్రకృతి వైపరీత్యంతో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు తీవ్రంగా నష్టపోయారు. ఐకేపీ సెంటర్స్ ల్లో పోసిన ధాన్యం తడిసి మొలకలేత్తాయని అన్నారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి మద్దతు ధర చెల్లించాలని అన్నారు. మొంథా తుఫాన్ గాలి వానతో చేతికోచ్చిన పంటలు నేల మట్టం అయ్యాయని పేర్కొన్నారు. నిరుపేదల ఇండ్లు ధ్వంసం అయ్యాయని, లోతట్టు గ్రామాలు నీట మునిగాయని తెలిపారు. అధికారులు నిర్వాసితులను గుర్తించి ఆదుకోవాలని పత్తికి ఎకరానికి 40,000 , వరికి ఎకరానికి 50వేల రూపాయలు , మిర్చికి ఎకరానికి లక్ష రూపాయలు చొప్పున నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా నాయకులు పాముల మోహన్ రావు , ఎస్.కె సుబహాన్ డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి, మాగి విజయ్, ఎస్.కె షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు..

# ఉపాధ్యాయులు ప్రతి రోజు తరగతులకు హాజరు కావాలి

- **విద్యార్థులు చదువు ద్వారానే సమాజంలో ఉన్నత స్థానాలను పొందవొచ్చు**
- **జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**నేటిసాక్షి, నల్లగొండ :** విద్యార్థులు కష్టపడి, ఇష్టంతో చదువుకున్నప్పుడే ఉన్నత లక్ష్యాన్ని అధిరోహించవచ్చని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం నాగార్జున సాగర్ పరిధిలోని తిరుమలగిరి సాగర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల హాజరు రిజిస్టర్ ను, అదేవిధంగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. ఫేస్ రికగ్నిషన్ ఆప్ (ఎఫ్ ఆర్ ఎస్) ద్వారా ఆన్లైన్లో అటెండెన్స్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఉపాధ్యాయులు ప్రతిరోజు తప్పకుండా పాఠశాలకు హాజరవుతూ, సబ్జెక్టు విషయాల పట్ల ఎప్పటికప్పుడు ముందుండాలని అన్నారు. పాఠశాల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పారిశుద్ధ్యం, విద్యార్థినిల ఆరోగ్యం, భోజనం, తదితర అంశాల పట్ల ఏలాంటి సమస్యలు రాకుండా చూడాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ 9వ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థినిలతో, బయో సైన్స్ తోపాటు, వివిధ సబ్జెక్టులు, జనరల్ నాలెడ్జ్ పై ప్రశ్నలు అడిగి, అంతేకాక పలు అంశాలపై అవగాహన కల్పించారు. బాగా చదువుకోవడం ద్వారా మంచి స్థానంలో ఉండొచ్చని, అంతేకాక విద్యార్థినిలు ఆర్థికంగా వారి కాళ్ళపై వారు నిలబడవచ్చని, అప్పుడే ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. అనారోగ్యానికి గురి కాకుండా మంచి ఆహారం తీసుకోవాలని, పరిశుభ్రత పాటించాలని చెప్పారు. వారి వెంట జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, కేజీబీవీ ప్రిన్సిపల్ కవిత, తదితరులు పాల్గొన్నారు.

# లింగాల లో అంగన్ వాడి కేంద్రం చుట్టూ వర్షపు నీరు



వర్షం నీటిలో ఇబ్బంది పడుతున్న చిన్నారులు

**నేటి సాక్షి: పాములపాడు అక్టోబర్ 31 :** నంద్యాల జిల్లా నందికొట్కూరు తాలూకా పాములపాడు మండలం పాములపాడు మండలం లోని లింగాల గ్రామంలో బీసీ కాలనీలో ఉన్న అంగన్వాడీ సెంటర్ 2 చుట్టూ.. ఈరెండు రోజుల వర్షానికి ముంత తుఫాన్ కారణంగా వర్షపు నీరు అంగన్వాడీ కేంద్రంలోకి నీరు చేరింది. దీనితో చిన్నారులు సెంటర్లోనికి వెళ్లడానికి మరియు ఆడుకోవడానికి చాలా ఇబ్బందులకు గురవుతున్నారని స్థానికులు తెలిపారు. మరియు తల్లీ తండ్రులు చిన్నారులను వదిలి వెళ్ళటానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఈ సమస్య గురించి,సిపిఎం మండల నాయకులు టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వర్షం నీరు అంగన్వాడి కేంద్రం చుట్టూ చేరడంతో ఆకులు కుళ్ళి వాసనతో దుర్గంధం వస్తుందని అలాగే విషపురుగులు సంచరిస్తున్నాయన్నారు. మరియు విష పాములు వస్తుంటాయి.దీంతో చిన్నారుల తల్లిదండ్రులు అంగన్వాడి సెంటర్ కు పిల్లలను పంపడానికి నిరాకరిస్తున్నారు. ఇదే విషయంపై పలుమార్లు అధికారులకు నీరు చేరిన సమస్యను విన్నపించడం జరిగిందని. కానీ ఇప్పటివరకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఇలాగే ఉంటే పిల్లలకు ఏ హాని అయినా జరగవచ్చు.కాబట్టి ఇక్కడ సమస్య ఇప్పటికైనా అధికారులు స్పందించి చిన్నపిల్లలకు ఏ హాని జరగకూడదు.అని నా అభిప్రాయం అని వెంకటేశ్వర రావు తెలియపరిచారు.అంతేకాకుండా ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని భవిష్యత్తులో అంగన్వాడి కేంద్రం చుట్టూ నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఇలాగే ఉంటే లింగాల గ్రామ ప్రజలు మరియు అంగన్వాడీ సెంటర్ కు సంబంధించి న చిన్నారుల తల్లీ తండ్రుల అందరూ కలిసి నందికొట్కూరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరిస్తున్నను. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ఈ సమస్య వెంటనే తిరుస్తారని కోరుకుంటున్నాను..

# గల్లంతైన వ్యక్తి,జల్లే.నాగేశ్వరరావు మృతదేహం లభ్యం

:-కె.సురేష్ బాబు( ఎస్సై,పాములపాడు).





**నేటి సాక్షి: పాములపాడు అక్టోబర్ 31 :** పాములపాడు మండలంలోని, 28వ తేదీ సాయంత్రం చెలిమిల్ల గ్రామం దగ్గర భవనాసి వాగులో గల్లంతైన నాగంపల్లె గ్రామానికి జల్లె నాగేశ్వరరావు మృతదేహం ఈరోజు లభ్యమైనట్టు ఎస్సై- కే.సురేష్ బాబు తెలిపారు. మొంథా తుఫాను వల్ల కురిసిన భారీ వర్షానికి చెలిమిల్ల గ్రామం దగ్గర భవనాసి వాగు ఉధృతికి కొత్తపల్లి మండలంలోని, నాగంపల్లె గ్రామానికి చెందిన జల్లె.నాగేశ్వరరావు బుధవారం ప్రమాదవశాత్తు బైక్ పై వస్తూ గల్లంతు కావడం జరిగింది. ఈ సమాచారం అందిన వెంటనే నంద్యాల జిల్లా ఎస్పీ-సునీల్ షేరాన్, ఆత్మకూరు డిఎస్పి- ఆర్.రామాంజీ నాయిక్, రూలర్ సిఐ- ఏం.సురేష్ కుమార్ రెడ్డి ల ఆదేశాల మేరకు ఎస్సై- కే.సురేష్ బాబు ఆధ్వర్యంలో కర్నూలు నుంచి (ఎన్ డి ఆర్ ఎఫ్) రెస్క్యూ టీం ను రప్పించి, ఘటన స్థలంలో గాలించారు. ఎస్సై- కే.సురేష్ బాబు ఆధ్వర్యంలో ఎన్ టి ఆర్ ఎఫ్ బృందాలు, పోలీసులు, రెవెన్యూ సిబ్బంది తో కలిసి భవనాసి వాగులో బెలూన్ బోట్ల ద్వారా, చాపల తెప్పల ద్వారా రాత్రింబవళ్లు జల్లే నాగేశ్వరరావు మృతదేహం కొరకు గాలింపు చర్యలు చేపట్టారు. నిన్న నీటిలో అతని టూ వీలర్ బైక్, అడ్డ పంచె లభించగా, ఈరోజు శుక్రవారం లింగాల గ్రామం దగ్గర కల్లు ఈదుల వాగులో గడ్డి పొదల మధ్యలో మృతదేహం లభ్యం కావడం జరిగింది.ఆత్మకూరు రూరల్ సిఐ - ఎం.సురేష్ కుమార్ రెడ్డి, ఎస్సై- కె.సురేష్ బాబు, తహాసిల్దార్- జి.సుభద్రమ్మ మరియు వారి సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని పర్యవేక్షించి వివరాలు సేకరించడం జరిగింది.అనంతరం ఎస్సై- కే.సురేష్ బాబు కేసు నమోదు చేసుకొని, జల్లే నాగేశ్వరరావు మృతదేహానికి పోస్టుమార్టం చేయించి, కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లు - షేక్షావలి, రామేశ్వరయ్య, ఎం.వి.రమణ, కానిస్టేబుల్ లు -ఎం.టావేశ్వరుడు, ఎం.కృష్ణారెడ్డి, తదితర సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# హారిక కంటి. హాస్పిటల్ ను ప్రారంభించిన...

సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు



**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధి అక్టోబర్ 31 :**కాగజ్ నగర్. పట్టణంలోని పెట్రోల్ పంపులో హారిక కంటి.నూతన హాస్పిటల్.రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.అనంతరం ఎమ్మెల్యే .డా.హారిక హర్షవర్ధన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డీఎంఎచ్ఓ సీతారామ్, మెడికల్ సూపరిటెండెంట్ డా.అవినాష్, ఐఎంఏ అధ్యక్షులు డా.కొత్తపల్లి శ్రీనివాస్ డా.అనిత, డా.నాచగిరి, డా.శ్రీధర్, డా.సుధీర్, డా.సత్యనారాయణ, డా.జోగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత షుగర్ పరీక్షలు




**నేటి సాక్షి, (అక్టోబర్ 31) ధర్మారం :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శుక్రవారం ఉచిత షుగర్ పరీక్షలు నిర్వహించారు. సుమారు 60 మందికి ఉచిత షుగర్ పరీక్షలు చేశారు. ఈ పరీక్షలలో దాదాపు 10 మంది కి షుగర్ ఉన్నట్లు తెలిసింది. వారికి తగిన జాగ్రత్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ ఐ ఎం. ప్రవీణ్ కుమార్ మరియు అధ్యక్షులు లయన్ ఇప్ప మల్లేష్, రీజియన్ సెక్రెటరీ లయన్ తల్మాకి రవీందర్ శెట్టి, ఉపాధ్యక్షులు లయన్ నాడెం శ్రీనివాస్, లయన్ కదారి కుమార్ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్మిక వర్గానికి శుభాకాంక్షలు

- ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బీ. దత్తు నాయక్



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 31:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం మంకల్ పారిశ్రామిక ప్రాంతంలో ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి కార్మిక వర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్మగల రాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బీ. దత్తు నాయక్ మాట్లాడుతూ:-1920 అక్టోబర్ 31న బాంబే నగరంలో లాలా లజపతిరాయ్, బిపిన్ చంద్రపాల్, నారాయణ మల్హర్, జోషి, దివాన్ చవాన్ లాల్, జోసఫ్, బాప్టిస్ట్ తదితరుల నాయకత్వంలో ఏఐటీయూసీ స్థాపించబడిందని చెప్పారు. అప్పటి నుండి ఇప్పటివరకు దేశ స్వాతంత్ర్య సమరాల్లోనూ, కార్మిక హక్కుల సాధనలోనూ ఏఐటీయూసీ ముఖ్య పాత్ర పోషించిందని పేర్కొన్నారు. కార్మిక వర్గ హక్కుల సాధన కోసం 106 సంవత్సరాలుగా నిరంతర పోరాటాలు సాగిస్తూ, శ్రామికుల న్యాయ హక్కుల కోసం అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. రోజుకు 20 గంటల పని సమయాన్ని 8 గంటలకు తగ్గించడం, వారానికి ఒక రోజు సెలవు ప్రకటించడం వంటి హక్కులు ఏఐటీయూసీ ఉద్యమాల ఫలితమని గుర్తుచేశారు. అమెరికా చికాగో నగరంలో కార్మికులు చిందించిన ఎర్ర రక్తమే ఈ ఎర్ర జెండాకు ప్రతీక అని, ప్రపంచ కార్మికులారా ఏకంకండి" అనే పిలుపు మనకు మార్గదర్శకమని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ దిశగా మళ్లిస్తున్న పాలకులు కార్మిక హక్కులను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని, ఈ పరిస్థితుల్లో ప్రతి కార్మికుడు హక్కుల పరిరక్షణకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్మికుల భద్రత, సామాజిక న్యాయం, అసంఘటిత రంగ కార్మికుల రక్షణ కోసం కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా ఏకతాటిపై ఉద్యమ బాటలో సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షులు పి. దేవేందర్ గౌడ్, వైట్ క్లిప్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎన్. యాదగిరి, బ్రహ్మచారి, శివ నరసింహ, సాయి కిషోర్, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి




**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి అక్టోబర్ 31 :** మండల కేంద్రమైన చౌడేపల్లి లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ఏకతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు పోలీసు శాఖ ఎస్సై నాగేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 3k రన్ ను నిర్వహించారు ఉదయాన్నే కళాశాలలో మాజీ ఉప ప్రధాని అయిన సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం ఆయన భారత దేశానికి చేసిన సేవలను వివరించారు సమైక్యతవాదం ఆయన నినాదమని ఐకమత్యంతో ఏదైనా సాధించవచ్చునని సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క మాటలను ఆదర్శంగా తీసుకుని ఆ విధంగా యువతీ యువకులు నేర్చుకోవాలని పలువురు వక్తలు కోరారు అనంతరం త్రీ కే రన్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో పి ఎస్ ఐ మణికంఠేశ్వర్ రెడ్డి ప్రిన్సిపాల్ జయప్రకాష్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బాలాజీ కళాశాల అధ్యాపకులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# రక్తదాన శిబిరం విజయవంతం..

ప్రాణదాతల రక్త దానం మానవత్వానికి ప్రతిక..

రక్త దానానికి కదిలి వచ్చిన యువకులు..

రక్త దాన శిబిరాన్ని ప్రారంభించిన సీపీ సునీల్ దత్..





**నేటి సాక్షి పాలేరు , అక్టోబర్ 31 :** పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం నేలకొండపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో రూరల్ సబ్ డివిజన్ స్థాయిలో పోలీస్ డిపార్మెట్ తలసేమియా బాధితుల కోసం ఏర్పాటు చేసిన మెగా ఉచిత రక్తదాన శిబిరం విజయవంతం అయింది.. అయిదు మండలాల నుండి పెద్ద ఎత్తున రక్త దాన శిబిరానికి యువకులు తరలివచ్చి రక్త దానం చేశారు.. రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయడం కోసం సిఐలు , ఎస్ఐలు గత నాలుగు రోజులుగా సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేశారు.. దాదాపు 1300 మంది తరలి వచ్చి తలసేమియా బాధితుల కోసం రక్తదానం చేశారు.. వివిధ గ్రామాల నుంచి పదుల సంఖ్యలో తరలి వచ్చి మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేశారు.. రక్త దాన శిబిరాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన సీఐలను ఎస్సైలను సీపీ సునీల్ దత్ శాలువాలతో సత్కరించారు.. కరోనా లాంటి పరిస్థితుల తర్వాత తలసేమియా బాధితుల కోసం పోలీస్ డిపార్ట్మెంట్ ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంపై ప్రజల నుండి పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేస్తున్నారు.. ఈ మెగా ఉచిత రక్తదాన శిబిరం కార్యక్రమంలో భాగస్వాములైన యువకులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.. రక్తదానం చేసిన వారికి మెమెంటో అందించారు.. ఈ కార్యక్రమంలో సీపీ సునీల్ దత్ , అడిషనల్ డిసిపి రామానుజన్ , మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు తంబూరి దయాకర్ రెడ్డి ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతి రెడ్డి , ఖమ్మం టౌన్ ఏసిపి రమణమూర్తి , కూసుమంచి సీఐ సంజయ్ , ఖమ్మం రూరల్ సీఐ రాజు ,ముదిగొండ సిఐ మురళి ,కారేపల్లి సీఐ సాగర్ ,నేలకొండపల్లి ఎస్ఐ సంతోష్ ,కూసుమంచి ఎస్ఐ నాగరాజు , తిరుమలాయపాలెం ఎస్ఐ జగదీష్ , ఎస్ఐ దివ్యశ్రీ తదితర ఎస్ఐలు పాల్గొన్నారు..

# 'రన్ ఫర్ యూనిటీ'- రుద్రంగిలో 2కే రన్




- సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను స్మరించుకుందాం..
- రుద్రంగి ఎస్సై బి. శ్రీనివాస్..

**నేటి సాక్షి ప్రతినిధి, రుద్రంగి : ( కోక్కుల వంశీ ) :** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలంలో శుక్రవారం 2కే రన్ నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో భాగంగా రుద్రంగి పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్‌ను ఎస్సై బి శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. ఇందులో చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా స్థానికులు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందిరా చౌక్ లో ప్రారంభమైన గంగమ్మ కామన్ వరకు సాగింది. ఈ సందర్భంగా రుద్రంగి ఎస్సై బి శ్రీనివాస్ మాట్లాడుతూ... సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ సమగ్రతకు నిలువెత్తు రూపమన్నారు. స్వతంత్ర భారతదేశ నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. వందలాది స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసి, దేశాన్ని ఒకే తాటిపైకి తీసుకురావడంలో ఆయన అచంచలమైన కృషి, అకుంఠిత దీక్ష ఎప్పటికీ మరువలేనివన్నారు. పటేల్ దార్శనికత, రాజనీతిజ్ఞత కారణంగానే నేడు మనం చూస్తున్న సమగ్ర భారతదేశం సాధ్యమైందని వెల్లడించారు. ఆయన కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, దేశభక్తికి, త్యాగం, అంకితభావానికి నిలువెత్తు నిదర్శనమని, ప్రజలందరినీ ఐక్యంగా ఉంచాలనే ఆయన ఆశయం నేటికీ మనందరికీ స్ఫూర్తినిస్తుందని చెప్పారు. 'రన్ ఫర్ యూనిటీ' ద్వారా సర్దార్ పటేల్ ఆశయాలను స్మరించుకుంటూ, మన దేశ సమగ్రతను, ఐక్యతను పెంపొందించాల్సిన అవసరాన్ని గుర్తుచేసుకుందామని తెలిపారు. ఈ రన్‌లో పాల్గొని విజయవంతం చేసిన యువతి, యువకులను ఎస్సై శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ప్రభాకర్, వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ సంతోష్,రామకృష్ణ,మధు, విక్రమ్, హోంగార్డు రాము పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవాలని బీజేపీ డిమాండ్

- మోంతా తుఫాన్ ప్రభావం -రైతులను ఆదుకోవాలని బీజేపీ డిమాండ్



**నేటి సాక్షి, బెజ్జంకి :** మోంతా తుఫాన్ కారణంగా అకాల వర్షాలు కురవడంతో బెజ్జంకి మండలంలోని రైతులు భారీగా నష్టపోయారని, ప్రభుత్వం తక్షణమే సహాయం అందించాలని బీజేపీ బెజ్జంకి మండల అధ్యక్షులు కొలిపాక రాజు విజ్ఞప్తి చేశారు. గుగ్గిల గ్రామంలో సుమారు 500 క్వింటాళ్ల ధాన్యం వరద నీటిలో కొట్టుకుపోయిందని, రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పొలాల్లో కోతకు సిద్ధంగా ఉన్న వరి వడ్ల కుప్పలు పూర్తిగా తడిచిపోయాయని, గ్రామంలో వడ్లు ఎండబెట్టడానికి ఖాళీ స్థలాలు కూడా లేవని అన్నారు. గ్రామంలోని దేవదాయ శాఖకు చెందిన 3 ఎకరాల భూమిని తాత్కాలికంగా రైతులకు వడ్లు ఎండబెట్టుకునేలా అధికారులు అనుమతించాలని కోరారు. కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని తేమ శాతం కారణంగా తిరస్కరించకుండా, రైతులకు నష్టం రాకుండా కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే వరి, పత్తి, మక్కజొన్న పంటలు నష్టపోయిన రైతులకు తక్షణ ఆర్థిక సాయం అందించాలి అని అన్నారు. తడిసిన నల్ల వడ్ల ధాన్యాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ బుర్ర మల్లేశం గౌడ్, మండల నాయకులు బోయినిపల్లి అనిల్ రావు, సంఘ రవి, బుర్ర కిషన్ గౌడ్, కుంభం సంపత్, జగన్, తుమ్మ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గ హక్కుల సాధనలో ఏఐటియుసి ది ఎనలేని కృషి



- దేశంలో కార్మిక వర్గ హక్కుల సాధనలో ఏఐటియుసి ది ఎనలేని కృషి

**నేటి సాక్షి గోదావరిఖని (రమేష్) :** దేశంలో కార్మిక వర్గ హక్కుల సాధనలో ఏఐటియుసి ది ఎనలేని కృషి ఉందని , కార్మికుల ఎజెండానే ఏఐటియుసి జండా అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్ లు పేర్కొన్నారు. శుక్రవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఏఐటియుసి 106 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ జెండా ఆవిష్కరణ చేసిన మాట్లాడుతూ... బొంబాయి నగరంలో 1920 అక్టోబర్ 31 న ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు లజపతిరాయ్ అధ్యక్షతన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఏర్పడిందని, నాటి నుంచి నేటి వరకు కార్మికవర్గ హక్కుల కోసమే గాక దేశ స్వాతంత్ర్యం కోసం అనేక పోరాటాలు చేసిందన్నారు. ఆ తర్వాత ఆధునిక భారతదేశ నిర్మాణం కోసం అద్వితీయమైన కృషి చేసి, అసాధారణ త్యాగాలు, బలిదానాలు, పోలీసు దాష్టీకాలు, పెట్టుబడుదార్ల గూండాల దాడులు, యావత్ జీవిత శిక్షలు, మరణ దండనలతో ఏఐటియుసి చరిత్ర యావత్తు ఎరుపెక్కిందన్నారు. కోట్లాది మంది కార్మికవర్గ గొంతుకగా గుండెల్లో స్థానం సంపాదించుకుందని, ఏఐటియుసి ఒకానొక చారిత్రక నేపథ్యంలో ఏర్పడిందని కొనియాడారు. గత 105 సంవత్సరాలుగా కార్మిక వర్గం అనేక పోరాటాలు, త్యాగాలు చేసి అనేక హక్కులను సాధించుకోవడం జరిగిందని పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత, 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, 4 'కార్మిక కోడ్స్'ను అమల్లోకి తీసుకు వస్తున్నారని వాటిని ఎదుర్కోవాలంటే పోరాటం వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. నేడు సింగరేణి లో కార్మిక వర్గం అనుభవిస్తున్న ప్రతి హక్కు ఎఐటియుసి చేసిన పోరాటాలేనని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని, ప్రభుత్వ రంగ సంస్థల ను కాపాడుకోవాలని, పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడం కోసం మరిన్ని పోరాటాలు ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, సిపిఐ నగర సహాయ కార్యదర్శి తాళ్ళపెల్లి మల్లయ్య, నాయకులు నాయిని శంకర్, లెనిన్, నవీన్, పొన్నం రంజిత్, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్, ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ బేరర్స్, పిట్ కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.